# మిత్రుల మిషనరీ సమాచారం

Volume 15 Issue 3 మార్చి 2023

నేను నా తండ్రి ఆజ్ఞలు గైకొని ఆయన ప్రేమయందు నిలిచియున్న ప్రకారము
మీరును నా ఆజ్ఞలు గైకొనినయెడల నా ప్రేమయందు నిలిచి యుందురు. యోహాను 15:10

# విధేయత

## దేవునికి మరింత విధేయత చూపడం



వీటికంటె ఎక్కువగా
యోహాను 21:15

# ప్రథమ పంక్తి

## విశ్వసనీయత విధేయత



తూర్పు మధ్య ఎడారి దేశాలలో, అరేబియా గుర్రాలకు ఎంతో కఠిన శిక్షణ ఇవ్వబడుతుంది. శిక్షణలో భాగంగా అనేక రోజులు పాటు వాటికి నీళ్లు అందకుండా చేసి, వాటిని నీటి బావులు వద్దకు తీసుకువెళ్లి వాటి విధేయతను పరీక్షకు గురిచేస్తారు. అది ఎలాగంటే, గుర్రాలు ఆ నీటి బావుల దగ్గరకు వెళ్లగానే, వాటి శిక్షకుడు వాటిని ఉద్దేశించి ఒక ఈల వేస్తాడు. ఏ గుర్రాలైతే నిజమైన విధేయతని నేర్చుకుంటాయో, అవి నీటిని విడచి శిక్షకుడి దగ్గరకు పరుగున తిరిగి వస్తాయి. అప్పుడు శిక్షకుడు వాటికి నీరు అందిస్తాడు. శిక్షకుడికి వాటి అవసరాలు ఏమిటో తెలుసు కాబట్టి, తనకు విధేయత చూపే గుర్రాలను దప్పికతో చనిపోనివ్వడు. ఎంతో విశాలమైన, దారీ తెన్ను లేని అరేబియా ఎడారుల్లో ఒక గుర్రం యొక్క విధేయత, వాటికి జీవన్మరణ సమస్యగా ఉంటుంది. ఈ తరహా విధేయత ఎంతో తీవ్రమైనప్పటికీ , అచంచల విశ్వసనీయతను చూపినపుడు మాత్రమే, శిక్షకుడు ఆ రేసు గుర్రంపై తన సంపూర్ణ విశ్వసనీయతను మోపగలడు.

అదేవిధంగా ఎఫ్ఎంపిబి వారి 9 మౌళిక, ప్రాథమిక సూత్రాలలో యోహాను 15:10 ఆధారిత "విధేయత"కు ప్రాధాన్యత ఉంది. లేఖనాల్లో నోవహు, అబ్రహాము వంటి గొప్ప శిష్యుల ద్వారా దేవుడు మనకు విధేయత గురించి తెలియజేశారు. లేఖనాలలోని ఆయన ఆజ్ఞలకు, ఆయన నియమించిన పై అధికారులకు, దేశ చట్టాలకు విధేయత చూపడం ఎంతో అవసరమని దేవుడు ఎంతో గట్టిగా నొక్కి వక్కాణిస్తూ ఉంటారు. ద్వితీ 28వ అధ్యాయంలో చెప్పినట్లు, అవిధేయతకు తీవ్రమైన పరిణామాలు ఉంటాయి. బైబిల్ లో విధేయత యొక్క గొప్పతనాన్ని తెలియజేసే భాగాన్ని మనం పేతురు ద్వారా చూడగలం. పేతురు రాత్రంతా చేపలు పట్టడానికి ప్రయత్నించి అలసిపోయి ఉన్నప్పటికీ యేసు చెప్పిన మాట ప్రకారం తన వలను వేయడం జరిగింది. అక్కడ, పేతురు ఎంతో అలసిపోయి, సందేహంతో ఉన్నప్పటికీ యేసు మాటకు విధేయత చూపడం వలన విస్తారమైన చేపలని పొందే అద్భుత కార్యం జరిగింది (లూకా 5:5). అత్యంత కష్టమైన, అగోచరకరమైన పరిస్థితుల్లో సైతం తనకు విధేయత చూపమని దేవుడు కోరుచున్నారు, దాన్ని మనం హోషేయ వివాహ సంబంధిత లేఖన భాగంలో కూడా చూడగలం (హోషేయ 1:2,3 ). సమయాతీత లేక అర్ధ హృదయ విధేయత, నిజమైన విధేయత కాదు.

విధేయత చూపటం మన విధి ( ప్రసంగి 12:13, లూకా 17: 7-10), దేవుని పట్ల మన ప్రేమను వ్యక్తపరిచే క్రియ, విధేయత ( యోహాను 14:15), అణకువకు చిహ్నం, విధేయత (సామెత 22:4), విధేయత ద్వారానే దేవుడు మహిమ పరచబడతాడు (లేవీ 9:22-23), విధేయత ద్వారా శాంతి సమాధానాలు పొందుతాం (2 దిన 14:1-6), అద్భుత కార్యాలు సాధ్యపడతాయి (1 రాజులు 14:13-16) , జీవితాలు వర్ధిల్లుతాయి (యెహోషువ 1:6-9), విధేయత ద్వారా మన జీవితమంతా ఆశీర్వాదకర అనుభవాలతో నిండుతాయి (నిర్గమ 15:26). ఏ విధంగానైతే అరేబియా గుర్రాలు, నాలుక పిడచగట్టుకునే దప్పిక ఉన్న పరిస్థితుల్లో సైతం తమ శిక్షకునికి విధేయత చూపుతాయో, మనకు కూడా అత్యంత క్లిష్టమైన - తర్క విరుద్ధమైన పరిస్థితుల్లో కూడా పూర్ణ మనస్సుతో తక్షణమే లోబడాలనే విధేయతా లక్ష్య పరీక్షకు గురవుతాం. . అవిధేయతకు తీవ్రమైన పరిణామాలు ఉంటాయి. ఆదాము హవ్వ ల గెంటివేత, సంసోను పశ్చాతాపం, యోనా కోల్పోయిన దైవదర్శనం, దావీదు పొందిన వేదన, గందరగోళాల మధ్య పడిపోయిన ఇశ్రాయేలు సామ్రాజ్యం, ఇశ్రాయేలీయుల బానిసత్వం వంటివి.

విధేయత చూపడానికి మనం నిర్ణయించుకున్నప్పుడు, మనం మూర్ఖులుగా కనపడవచ్చు లేక పరిహసించబడవచ్చు. అయితే బలి అర్పించుట కంటే విధేయత చూపటం ఎంతో మిన్న అని మనం ఎప్పుడూ జ్ఞాపకముంచుకోవాలి. ఎప్పుడైతే మనం విధేయత చూపిస్తామో అప్పుడు దేవుడు మనల్ని చక్కగా నడిపిస్తూ ఆశీర్వదిస్తారని మనం ఖచ్చితంగా నమ్మవచ్చు.

దేవుని చిత్తానికి అచంచల విధేయత చూపుటకూ, పరిచర్యలో ఆయన నడిపింపుని పొందుటకు ఆయన కృపకై ప్రార్థిద్దాం.

**- మెర్సీ సెల్విన్, సమాచార విభాగం**

దేవుని గొప్ప క్రియలు, విధేయత అనే
చిరు క్రియల్ని అనుసరిస్తాయి.
– స్టీఫెన్ ఫుర్టిక్

అందుకు పేతురును అపొస్తలులును–
మనుష్యులకు కాదు దేవునికే మేము
లోబడవలెను గదా. అ.కా. 5:29

దేవుని పట్ల మనం కలిగియున్న
మనంపూర్వక, పరమ ప్రేమకు అమోఘ
నిదర్శనం, మన విధేయతయే.
– నతానియేల్ ఎమ్మన్స్

తాను సెలవిచ్చిన ఆజ్ఞను ఒకడు
గైకొనుటవలన యెహోవా
సంతోషించునట్లు, ఒకడు దహనబలుల
ను బలులను అర్పించుటవలన ఆయన
సంతోషించునా? ఆలోచించుము,
బలులు అర్పించుటకంటె ఆజ్ఞను
గైకొనుటయు, పొట్టేళ్ల క్రొవ్వు
అర్పించుటకంటె మాట వినుటయు
శ్రేష్ఠము. 1 సమూ 15:22

దేవుడు మిమ్మల్ని ఆశీర్వదించడానికి
మీ విధేయతయే కారణమని ఎన్నడూ
తలంచవద్దు; దేవునితో మీరు కలిగి
యున్న మంచి సంబంధానికి ప్రతిఫలమే
విధేయత. – ఆస్వాల్డ్ చాంబర్స్

## FRIENDS FOCUS

### Our Vision:

స్నేహితుల సార్వత్రిక ప్రార్థనా దళం ఒక స్వదేశీ సంస్థ. భారతదేశంలో సువార్త అందని ప్రజలకు ప్రభువైన యేసు సువార్తను ప్రకటించే ఒక మిషనరీ ఉద్యమం.

### Our Mission:

దేశమంతటా క్రైస్తవ సంఘం పక్షంగా సంఘ స్థాపనకై ఎఫ్.ఎమ్.పి.బి. కృషిచేస్తుంది. ఎఫ్.ఎమ్.పి.బి. వివిధ ప్రజా జాతులకు సంపూర్ణంగా సువార్త ప్రకటన చేస్తుంది. ఈ బృహత్తర లక్ష్యాన్ని సాధించడానికై సంఘాల, సంస్థల, కుటుంబాల, వ్యక్తుల ప్రార్థనా, ఆర్థిక సహకారాన్ని ఎఫ్.ఎమ్.పి.బి. ఆపేక్షిస్తుంది.

For remarks, recommendations and requests
feedbackfmpb@fmpb.org

FRIENDS FOCUS

*A monthly blossom of FMPB*

*Publisher & Editor*
**S. John Berlin**

| SUBSCRIPTION | INDIA | FOREIGN |
|---|---|---|
| Annual | Rs.100 | Rs.600 |
| Life | Rs.1500 | Rs.5,000 |

H.Q: 29, High School Road, Ambattur,
Chennai - 600 053
Tel: +91-44-2657 0404 Fax: 2657 3353
Cell: 9444394342
E-mail: info@fmpb.org
Web site: www.fmpb.co.in

**Layout and Preparation:**
Communication Dept., fmpb

# ప్రధాన కార్యదర్శి కలం నుండి...



భారతదేశంలో సువార్త చేరని ప్రాంతాలకు సువార్త అందించే మిషను లో ప్రియ భాగస్వాములైన మీ అందరికీ శుభములు తెలియజేస్తున్నాను.

ఎఫ్ఎంపిబి ప్రధాన కార్యదర్శిగా ఇది నా చిట్టచివరి సంపాదకీయం. 2021 ఏప్రిల్ 1వ తారీఖు నుండి నేటి వరకూ ఈ గొప్ప సంస్థకు ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించి, కొనసాగించుటకు దేవుడు నాకు ఎంతో సహాయం చేశారు. ఈ బాధ్యతలు చేపట్టిన మొట్టమొదటి రోజు నుండి నాకు తెలిసింది ఒక్కటే, అది దేవునికి విధేయత చూపుతూ ఆయన అడుగుజాడల్లో అడుగులు వేస్తూ, ఆయన నడిపింపులో నడుస్తూ ఉంటే సరి అని. ఆ పనిని నేను నా శక్తిసామర్థ్యాలు, బుద్ధి జ్ఞానాల మేర, నాకు సాధ్యమైనంత వరకూ చేయడానికి ప్రయత్నించాను. 2025 మార్చి 31 నాటికి ఎఫ్ఎంపిబి ప్రధాన కార్యదర్శిగా నా పదవీ కాలం పూర్తి అవుతుంది. యేసు చెప్పినట్లు, తనలో మనం నిలిచి ఉండకపోతే మనం ఏమి చేయలేము. స్తుతి ప్రశంసలు, ఘనత మహిమకు పాత్రుడైన ఆ ప్రభువుకే సమస్త మహిమను ఆపాదిస్తున్నాను. 2 సమూయేలు 7: 18లో దావీదు ప్రార్థించినట్లు, నేను కూడా – "నా ప్రభువా యెహోవా, ఇంతగా నీవు నన్ను హెచ్చించుటకు నేనెంతటివాడను? నా కుటుంబము ఏ పాటిది?" దేవుని ప్రార్థిస్తున్నాను.

కరోనా అనే మహమ్మారి, తీవ్రమైన హింసాత్మక శ్రమలు వంటి కఠిన పరిస్థితులు ఎదురైన గత నాలుగు సంవత్సరాలలో మీ నిరంతర ప్రార్థనలు, శక్తికి మించిన సహాయ సహకారాలు అందించిన మీ అందరికీ ధన్యవాదాలు తెలియజేయడం నా బాధ్యత. మన ప్రభువైన యేసుక్రీస్తు వారి అపారమైన, గ్రహింపశక్యము కాని కృపామహాదైశ్వర్యాల వలన ఎంతో సంతృప్తితో ఈ ప్రధాన కార్యదర్శి పదవి నుండి విరమణ తీసుకుంటున్నాను. ఎంతోమంది మిషనరీలు, ప్రార్థనా బృంద నాయకులు, సభ్యులు కలిగిన ఈ ప్రభు పరిచర్యలో భాగస్వామ్యమయ్యే అవకాశాన్ని బట్టి దేవుని స్తుతిస్తున్నాను. దైవరాజ్య విస్తరణ కొరకు మిషను మరియు సంఘ నాయకులతో కలిసి పరిచర్య చేయడాన్ని కూడా గొప్ప ఆధిక్యతగా భావిస్తున్నాను. ఈ నాలుగు సంవత్సరాల పరిచర్య, ఎంతో పచ్చగా నా స్మృతి పథంలో ఎంతో కాలం నిలిచి ఉంటుంది.

### కార్యనిర్వాహక కమిటీ వారి ప్రార్థనా కూడిక

ఈసారి నిర్వహించబోయే కార్యనిర్వాహక కమిటీ వారి భేటీ, ఆ కమిటీ ఛైర్మన్‌గా నాకు చిట్టచివరిది. ఈ కూడికలో ఎన్నో ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోగా, వాటిని దేవుడు ఆశీర్వదించారు.

### క్రొత్త క్షేత్రస్థాయి కార్యదర్శులకు దిశా నిర్దేశం

నాగపూర్ లో క్రొత్తగా నియమించబడిన క్షేత్రస్థాయి కార్యదర్శులకు దిశా నిర్దేశ ప్రార్థనా సదస్సు ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమానికి 9 కుటుంబాలు వారు హాజరుకాగా, దేవుడు వారికి మంచి శిక్షణ ఇచ్చి వారి సమయాన్ని ఆశీర్వదించారు.

### వళ్ళం ఆరైకువల్ ప్రార్థనా సదస్సు

25, 26 తారీఖులలో వళ్ళం మొబిలైజేషన్ గౌరవ కార్యదర్శి గారి ఆధ్వర్యంలో ప్రార్థనా సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కొంతమంది పాస్టర్లు కూడా హాజరై ఆహుతులందరినీ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం, వచ్చిన వారందరికీ ఎంతో అత్యద్భుతంగా ఆశీర్వాదకరమైంది. ఈ కార్యక్రమ రెండవ రోజున, నలుగురు మిషనరీలను దైవ మహిమార్థం ప్రతిష్టించడం జరిగింది.

### మిరకల్ షకీనా అసెంబ్లీ చర్చి, చంగల్పట్టు

చంగల్పట్టు లోని మిరకల్ షకీనా అసెంబ్లీ చర్చి నందు, 26వ తారీఖున జరిగిన రెండు ఆరాధనలలోనూ వర్తమానాలు అందించడానికి దేవుడు నాకు కృప చూపారు. ఈ రెండు ఆరాధనల తర్వాత, ఎఫ్ఎంపిబి పరిచర్య గురించి అక్కడి వారందరికీ తెలియజేయడానికి సహాయం చేసిన అక్కడి పాస్టర్ గారికి మా ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఆ సంఘ సభ్యులందరికీ ప్రేరణ కలిగిస్తూ పరిచర్యా విశేషాలు తెలియజేయడానికి కొంతమంది మిషనరీలు, పంజాబ్ విశ్వాసులు విచ్చేశారు.

### సితార ప్రాంత ప్రార్థనా సదస్సు

కొత్తగా నిర్మించిన చర్చిలు, సంఘాలలో నెలకొన్న సాంస్కృతిక సున్నితత్వాల గురించి సితార ప్రాంత మిషనరీలు, సువార్తికులు, సంఘ పెద్దలతో మాట్లాడి, వారిని ఉద్దేశించి ప్రసంగించడం జరిగింది.

### ఖాందేశ్ ప్రాంత ఫీల్డు ల సందర్శన

ఫిబ్రవరి 1, 2 తారీఖులలో నేను, కొంతమంది ఫీల్డు నాయకులతో కలిసి ఖాందేశ్ ప్రాంతంలో పరిచర్య చేస్తున్న మిషనరీలను వారి వారి ఇళ్ల వద్ద కలవడం జరిగింది. వీరు, ఎంతో కఠినమైన పరిస్థితుల్లో సైతం ఎంతో నిబద్ధత మరియు ప్రార్థనాపూర్వకంగా దేవుని పరిచర్య చేస్తున్నారు. ఈ మిషనరీలంరందరికీ మీ ప్రార్థనల అవసరత ఎంతో ఉంది.

### జాతీయ ప్రణాళికా సదస్సు లో ప్రార్థనా దినం

2025 జాతీయ ప్రార్థన ప్రణాళిక సదస్సు 7వ తారీఖు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6:00 వరకు నిర్వహించిన ఉపవాస ప్రార్థనతో ప్రారంభమైంది. క్షేత్ర మరియు మొబిలైజేషన్ కార్యదర్శులు తమ పరిచర్యకు సంబంధించిన అనేక విషయాలు అందరితో పంచుకుని, సభ్యులందరితో కలిసి ఎడతెగక దేవుని ప్రార్థించారు.

### జాతీయ ప్రణాళిక సదస్సు

ఫిబ్రవరి 8, 9 తారీఖులలో జాతీయ ప్రణాళిక సదస్సు-2025 నిర్వహించబడింది. ఈ రెండు రోజులలో ఆయా విభాగాలకు చెందిన కార్యదర్శులు తమ నివేదికలను సమర్పించి, అనేక విషయాల గురించి చర్చలను నిర్వహించారు. రెండో రోజు, రాబోయే సంవత్సరంలో పరిచర్యలో నిర్వహించబోయే అనేక కార్యక్రమాలకు సంబంధించిన కీలక అంశాలపై దృష్టి సారించడం జరిగింది. ఈ సదస్సు నుండి తమ తమ క్షేత్రాలకు తిరిగి వెళ్లే సభ్యులు, మన దేశం కోసం భారవంతమైన ప్రార్థన, విశాల దర్శనం, నిబద్ధతలతో పరిచర్య చేసేందుకు తరలి వెళ్లారు.

### కార్యనిర్వాహక కమిటీ వారి భేటీ

223 వ కార్యనిర్వాహక కమిటీ వారి భేటీ, ఫిబ్రవరి 7, 9, 10 తారీఖుల్లో నిర్వహించబడింది.

### ఉత్తర భారత దేశ మొబిలైజేషన్ కార్యదర్శుల శిక్షణ

ఫిబ్రవరి 10, 11 తారీఖులలో ఉత్తర భారత దేశ మొబిలైజేషన్ బృందంలో పరిచర్య చేసే మిషనరీల కోసం మొబిలైజేషన్ విధివిధానాల గూర్చిన రెండు రోజుల శిక్షణా శిబిరం నిర్వహించడం జరిగింది.

### పూండి భవన ప్రతిష్టాపన

ఫిబ్రవరి 12 తారీఖున, చెన్నై సమీపంలోని పూండి ప్రాంగణంలో అదనంగా నిర్మించబడిన డోర్మెటరీ భవనాన్ని దైవ మహిమార్థం ప్రతిష్టించడం జరిగింది. తిరువళ్ళూరు జిల్లా మొబిలైజేషన్ నాయకులు ఈ నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు ఎంతో కృషి చేశారు.

### ప్రాంతీయ, ప్రాదేశిక కార్యదర్శుల ప్రార్థనా సదస్సు

ఫిబ్రవరి 13 ,14 తారీఖులలో చెన్నై మహానగరంలో ప్రాదేశిక, ప్రాంతీయ కార్యదర్శుల ప్రార్థనా సదస్సు నిర్వహించబడింది. మన పరిచర్యను స్వదేశీయంగా బలపరుస్తూ, విస్తరింప చేయడానికి అవసరమైన ప్రణాళికల గురించి ఈ సదస్సులో చర్చించడం జరిగింది.

### కార్యదర్శుల నాయకత్వ శిక్షణా శిబిరం

ఫిబ్రవరి 15 నుండి 18 తారీఖుల మధ్య క్షేత్రస్థాయి కార్యదర్శుల కోసం నాయకత్వ శిక్షణా శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. హగ్గయి ఇండియా నుండి వచ్చిన పలువురు నాయకులు, నేను వివిధ నాయకత్వ అంశాల గురించి వారికి శిక్షణ ను అందించాం.

### మార్చి నెలలో నేను చేయబోయే పరిచర్య కొరకు ప్రార్థించగలరు

మార్చి 1,2 తారీఖులలో ఝాన్సీ నందు నిర్వహించబోతున్న క్షేత్రస్థాయి జోనల్ కార్యదర్శుల ప్రార్థనా సదస్సు కొరకు

మార్చి 3,4 తారీఖులలో ఝాన్సీ లోని ఎన్ఐఎం ప్రాంగణంలో అవివాహిత మిషనరీల కొరకు ప్రార్థనా సదస్సు ఏర్పాటు చేయబడింది.

### మార్చి 8వ తారీఖున ఎన్ఎస్ఎం బోర్డు వారితో భేటీ ఉండబోతోంది

వాయువ్య భారత జోను ఆధ్యాత్మిక సదస్సు,మార్చి 10 నుండి 13వ తారీఖుల మధ్య డెహ్రాడూన్ లో ఉండబోతుంది.

ప్రభువు చిత్తమైతే ఈరోడ్ నందు ఉన్న భవాని లో మార్చి 15, 16 తారీఖులలో నిర్వహించబోతున్న వివిధ మొబిలైజేషన్ సభ్యుల ప్రార్థనా కూడికలో వర్తమానాలు ఇవ్వనున్నాను.

మార్చి 18 నుండి 20 తారీఖుల మధ్య బెంగుళూరులో డివిజన్ల స్థాయి కార్యదర్శుల ప్రార్థన, ప్రణాళికా సదస్సు ఉండబోతోంది.

### మార్చి 22వ తారీఖున దేన్కాణికొట్టయ్ ప్రాంత చర్చి కౌన్సిల్ వారి సర్వసభ్య సమావేశం ఉండబోతోంది.

మార్చి 24 నుండి 27 తారీఖుల మధ్య బెంగుళూరు నందు యునైటెడ్ క్రిస్టియన్ ప్రేయర్ ఫర్ ఇండియా వారి

సలహా విభాగ ప్రార్థనా కూడిక మరియు సమాలోచన ఉండబోతుంది.

మార్చి 28వ తారీఖున సేలంలోని డానిష్ పేట, బేతేలు ప్రాంగణంలో బేతేలు అగ్రికల్చరల్ ఫెలోషిప్ వారి బోర్డు మీటింగు నిర్వహించబడబోతోంది.

### నూతన ప్రధాన కార్యదర్శి గారి ఎంపిక

2025 మార్చ్ 31 తో ఎఫ్ఎంపిబి ప్రధాన కార్యదర్శిగా నా పదవీకాలం ముగియనుండడంతో, ప్రస్తుతం దక్షిణ భారత దేశ మొబిలైజేషన్ కార్యదర్శిగా పరిచర్య చేస్తున్న రెవ విజయ్ ప్రసన్న ఐజాక్ గారిని మన తదుపరి ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగింది. ఈ మాస పత్రికలోనే వీరి జీవితం, పరిచర్య కు సంబంధించిన అనేక విశేషాలతో కూడిన కథనాన్ని ప్రచురించడం జరిగింది. మన ఈ నూతన ప్రధాన కార్యదర్శి గారిని ఎఫ్ఎంపిబి కుటుంబంలోనికి హార్దికంగా ఆహ్వానిస్తున్నాను మరియు ఎఫ్ఎంపిబి పరిచర్యలో దేవుడు తన ప్రణాళికలకు అనుగుణంగా వీరిని వినియోగించులాగున రెవ. విజయ్ ప్రసన్న గారి కొరకు మీ అనుదిన ప్రార్థనలో జ్ఞాపకం చేసుకుంటూ ఉండగలరని కోరుకుంటున్నాను.

ఎఫ్ఎంపిబి పరిచర్యలో నాకు ఎన్నో రకాలుగా దృఢమైన సహాయ సహకారాలు అందించిన మీ అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ నా ఈ చివరి సంపాదకీయాన్ని ముగిస్తున్నాను. యేసుక్రీస్తు వారి సువార్తతో ఈ విశాల భారతావనిని చేరుకునే పనిలో మనమందరం కలిసి మన ప్రయాణాన్ని కొనసాగిద్దాం.

ప్రభువు పరిచర్యలో మీ సహ ప్రయాణికుడు,



రెవ జాన్ బెర్లిన్ యస్

**ముదిమి వచ్చువరకు నిన్ను ఎత్తికొనువాడను నేనే.**
**తలవెండ్రుకలు నెరయువరకు నిన్ను ఎత్తికొనువాడను నేనే,**
**నేనే చేసియున్నాను చంకపెట్టుకొనువాడను నేనే నిన్ను**
**ఎత్తికొనుచు రక్షించువాడను నేనే."**
**యెషయా 46:4**

## సంతోషకర ప్రకటన

ఎఫ్ఎంపిబి నాయకులకు, మిషనరీలకు ప్రార్థన భాగస్వాములకు తెలియజేయడమేమనగా: స్నేహితుల సార్వత్రిక ప్రార్థన బృంద కార్యనిర్వాహక కమిటీ వారి ఏకగ్రీవ నిర్ణయం ద్వారా దేవుడు, రెవ. విజయ్ పి. ఐజక్ గారిని మనకు నూతన ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేశారు. అందుకై వారికి వందనాలు తెలియజేస్తున్నాం. ప్రస్తుతం ప్రధాన కార్యదర్శిగా పరిచర్య చేస్తున్న దైవ సేవకులు రెవ. జాన్ బెర్లిన్ గారి పదవీకాలం ముగిసిన అనంతరం, అనగా 2025 ఏప్రిల్ 1వ తారీకు నుండి రెవ. విజయ్ పి ఐజక్ గారు ఎఫ్ఎంపిబి ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించబోతున్నారు.

భారతదేశంలో ఉన్న ప్రతి ఒక్కరినీ దైవ ప్రేమతో స్పృశించడానికై దైవ ఉద్దేశ్యంతో స్థాపించబడిన దైవ ఉద్యమమే ఎఫ్ఎంపిబి. ఆ దిశగా ముందుకు కొనసాగడానికి దేవుడు మనకు అందిస్తున్న నడిపింపును బట్టి ఎంతగానో స్తుతిస్తున్నాం. మీ నిరంతర ప్రార్థన, ఇతోధిక సహాయ సహకారాలు కొనసాగించగలరు. దేవుడు మిమ్మల్ని ఆశీర్వదించును గాక! దేవుడు ఎఫ్ఎంబిని ఆశీర్వదించును గాక !

శ్రీ జాన్ సామ్యూల్ గారు, ఎఫ్ఎంపిబి అధ్యక్షులు



# త్యాగం కంటే విధేయత మంచిది

విధేయత అనే పదానికి మెర్రియం వెబ్ స్టర్ డిక్షనరీ, "తక్షణమే లోబడే క్రియ" అనే అర్థాన్ని ఇస్తుంది.

సభ్య సమాజం అంతటిలో ఉండే పౌర విధులు, చట్టాలను మనస్సులో ఉంచుకుని వాటికి గౌరవం చూపుతూ జీవించే విధానమే, విధేయత.

ఇంటి వద్ద, సమాజంలో, సంఘంలో, పనిచేసే చోట్ల విధేయత అనే సద్గుణాన్ని ఆచరణ రీతిలో చూపించడం మనం దానిని మన రోజువారీ జీవితంలో ఆచరణీయ భాగంగా సాధన చేయనంతవరకు సాధ్యం కాదు. సైనికులు, పోలీసులు, అధికారులు వంటి వారు వారి వారి వ్యవస్థలలో పాటించే విధేయతా గుణాన్ని మనం మన కుటుంబ, సంఘాలలో కలిగి ఉండేందుకు కృషి చేసినప్పుడు మాత్రమే మన కుటుంబాలు ఆదర్శప్రాయంగాను, సుఖసంతోషాలతో వర్ధిల్ల గలవు. ఒక తండ్రి, తన భార్య, పిల్లలు తనకు విధేయత చూపాలించాలని ఆశిస్తాడు. అలాగే ఒక నాయకుడు తన అనుచర బృంద మంతా తనకు విధేయత చూపించాలని కోరుకుంటాడు. వాక్యపరంగా చూసినట్లయితే, దేవుడు తన సృష్టి, మరి ముఖ్యంగా మానవజాతి అంతా తనకు విధేయత చూపించాలనే నిశ్చయ ఆశ కలిగి, అందరూ తన ఆజ్ఞలకు విధేయత చూపించాలని కోరుకుంటున్నాడు. రెండో ప్రపంచ యుద్ధ యోధుడు, మిషనరీయైన ఆర్థర్ వాలిస్ గారు- "సైనికుడికి ఉండవలసిన మొట్టమొదటి లక్షణం విధేయత, రెండవ లక్షణం విధేయత, మూడవది కూడా విధేయతయే" అని తెలియజేశారు.

ఎఫ్ఎంపిబి వారి సైద్ధాంతిక విలువలలో విధేయతకు ఎంతో ప్రాధాన్యత ఉంది. ఈ ఉద్యమంలో పాల్గొంటున్న ప్రతీ సభ్యుడు, సంపూర్ణకాల ప్రచారకులు, వాలంటీర్లు మన ప్రభువు, యజమానియైన క్రీస్తు వారి ఆజ్ఞలకు తప్పక విధేయత చూపించాలని ఉద్దేశిస్తున్నాం. యేసుక్రీస్తు వారే విధేయతకు అతి ఉత్తమ ఉదాహరణ. అది ఎవ్వరూ విస్మరించలేని సత్యం.

**చిన్నతనంలో:** యేసు తన జీవితాంతం విధేయతను ప్రదర్శించాడు. యేసు తన చిన్ననాట యెరూషలేము దేవాలయానికి వెళ్ళినప్పుడు అక్కడ తన తల్లిదండ్రులకు దూరంగా సమాజ మందిర పెద్దలతో చర్చిస్తూ ఉన్నాడు. యోసేపు, మరియలు అతడ్ని వెతుకుతూ వచ్చి, ఆయన్ని ప్రశ్నించినప్పుడు ఆయన విధేయుడై వారితో కలిసి నజరేతుకి వెళ్లి ,అక్కడ వారికి లోబడి జీవించాడు (లూకా 2:51).

**జీవనోపాధిలో:** వడ్రంగి వాని కుమారునిగా పరలోక తండ్రి కుమారునిగానూ యేసు, రెండు జీవిత విధానాల్లోనూ విధే-యత కలిగి జీవించాడు. స్వ-అంగీకారయోగ్య లోబడుట అనే క్రియ, మన రక్షకుడైన యేసుక్రీస్తు వారి మెప్పును పొందుతుంది, అలాగే మనకు కూడా సంతృప్తికర జీవితాన్ని అందిస్తుంది. "దేవుని ప్రేమించు వారికి మేలు కలుగుటకై.. సమస్తమును సమకూడి జరుగుచున్నవి" అనే రోమా 8: 28 వచనాన్ని ఎల్లప్పుడూ జ్ఞాపకం చేసుకుంటూ ఉందాం.

**వ్యక్తిగత జీవితంలో:** ఎప్పుడైతే యేసు తనకు అడ్డుగా లేక అపాయకరంగా పరిణమిస్తున్నాడని భావించిన అనేకులు, తన పట్ల నిర్హేతుక, నిర్లక్ష్యపూరిత వ్యాఖ్యలను చేసినప్పుడు సైతం ఆయన అందరికీ మంచి చేయడాన్నే మనం చూడగలం. ఆయన కళ్ళు ఎప్పుడూ పరలోకమందున్న తండ్రి పైనే కేంద్రీకరించబడి ఉండేవి మరియు ఆయన ఆ తండ్రి ఆజ్ఞలనే పాటిస్తూ ఉండేవాడు. తండ్రి ఏది చేయుట కుమారుడు చూచునో, అదే కానీ తనంతట తాను ఏదియు చేయ నేరడు. ఆయన వేటిని చేయునో, వాటినే కుమారుడును అలాగే చేయను" (యోహాను 5: 19).

**వృత్తి జీవితంలో:** యేసు ఎప్పుడూ పేరు ప్రఖ్యాతల కోసం ప్రాకులాడలేదు. ఆయన ఎంతో విధేయత చూపుతూ, తన శిష్యుల వద్ద నుండి ఏదీ దాచుకోక, సమస్తాన్నీ వారికి నేర్పించాడు. ఆయన వద్ద దాయబడిన ఎజెండాయో లేక

మరో ఇతర ప్రణాళికయో ఏమీ లేదు. ఆయన జీవితమంతా సుస్పష్టతతో నిండి ఉంది. ఆయన వారి ప్రశ్నలన్నింటికీ సమాధానం చెప్తూ-ఒకడు నన్ను ప్రేమించిన యెడల వాడు నా మాట గైకొనును. అప్పుడు నా తండ్రి వానిని ప్రేమించును. మేము వాని యొద్దకు వచ్చి వాని యొద్ద నివాసము చేతుము" అని యోహాను 14: 23 లో అన్నారు.

**భావోద్వేగాలలో:** యేసు, గెత్సమనే తోటలో చేసిన ప్రార్థన మనకు అనుసరణీయం, దాని నుండి నేను ఎంతో నేర్చుకున్నాను అని కేథరిన్ మార్షల్ గారు అన్నారు. క్రీస్తు, తనకు ఇష్టమైతే సిలువ యాగం నుండి తప్పించుకునే వారే. అలా తప్పించుకోదలిస్తే ఆయన చివరిసారి యెరుషలేము ప్రయాణాన్ని మానుకునేవారు, ఆయన శాస్త్రులు, సద్దూక-య్యులతో బేరం కుదుర్చుకునేవారు. అలాగే యూదా ఇస్కరి యోతును శాంతపరచి భూలోక రాజ్యాన్ని ప్రారంభించేవారు. పిలాతైతే యేసుని విడుదల చేయతలచాడు, అందుకు తగ్గట్లుగా సరైన పదాలు వాడమని ప్రాధేయపడ్డాడు. అయితే యేసు అలా చేయలేదు. గెత్సమనే తోటలో అయితే, పారి పోవడానికి యేసు వద్ద తగిన సమయం కూడా ఉంది. కానీ యేసు పై విధానాలలో వేటినీ అనుసరించక, తన స్వచిత్తం, విధేయతలతో తండ్రికే సమస్త నిర్ణయాధికారాన్ని అప్పగించాడు.

కష్ట సమయాల్లో సైతం- పరలోకం నుండి శక్తిని పొందుకుంటూ, పరలోక తండ్రి చిత్తానికి లోబడి జీవించడమే కదా నిజమైన విధేయత అంటే!

**శ్రమలలో- (చేజేతులా శ్రమ అనుభవిస్తూ):** యేసు తాన ఎదుర్కొంటున్న ఏ పరిస్థితినీ ప్రతిఘటించలేదు, ఆయన మౌనంగా ఉన్నాడు. తనను శిక్షిస్తున్న వారి (తాను సృష్టించిన వారి) చేతుల్లో అవమానాన్ని మౌనంగా భరిస్తూ హింసను పొందాడు. వారి పాపాలన్నిటిని క్షమించగల అత్యధిక ఉదారత, సజ్జనశీలత ఆయన కలిగి ఉన్నాడు. నేటి నా-యకులు కొన్నిసార్లు ప్రవర్తించే విధంగా ఆయన తన తండ్రి అధికారాన్ని ఎన్నడూ వినియోగించుకోలేదు. నాయకులు, అధికారులు, రాజులు యెదుట నిలబడినప్పుడు ఆయన తన శక్తిని చూపించలేదు. శక్తివంతమైన నేపథ్యం కలిగిన కొంతమంది వలె ఆయన ఎన్నడూ, ఎవరినీ బెదిరించలేదు. అనేకులు ఆయన్ని ఆయన రోజువారీ జీవితంలో దూషిస్తున్నప్పటికీ ఆయన మౌనం వహించాడు. ఎందుకంటే, ఆయన తండ్రితో అనుదినం- ఉదయకాల సమయంలో ప్రార్థనలో అత్యంత సన్నిహిత సంబంధాన్ని కలిగి ఉండి అందులో సంతోషించాడు కాబట్టి.

ఏలయనగా ఒక మనిషిని అవిధేయత వలన అనేకులు పాపులుగా ఎలా చేయబడిరో అలాగే ఒకని విధేయత వలన అనేకులు నీతిమంతులుగా చేయబడుదురు (రోమా 5:19). ఫలభరితమైన మిషన్ ఫీల్డ్ నుండి ఎండిన మిషను ఫీల్డ్ కు చేసే బదిలీ అన్యాయకరమైందని ఒక సంపూర్ణకాల పరిచారకుడు అనుకోవచ్చు. అయితే సృష్టికర్తయైన దేవుని వైపు చూసినప్పుడు, ఆయన మనపై నున్న అధికారానికి లోబడుటకు మనకు సహాయం చేస్తాడు. అనేకసార్లు మీ సహోద్యోగి ఆయా పరిస్థితుల్లో, ఆయా నేపధ్య ప్రజా సమూహాల పరిచర్యను బట్టి లేక పక్షపాత ధోరణి వలన పదోన్నతి పొంది ఉండవచ్చు. మనమైతే ప్రతీ పరిస్థితిలో పరలోక తండ్రికి విధేయత చూపుతూ, ఆయన గొప్ప ఆజ్ఞకు లోబడుతూ మనకు అందే సౌలభ్యాలు, సౌకర్యాలు, చిన్న చిన్న వెసులుబాటులను దృష్టిలో పెట్టుకోకుండా సువార్త అందించే ప్రదేశాలను సవాళ్లుగా తీసుకుంటూ, మనపై ఉంచిన నమ్మకాన్ని దృష్టిలో ఉంచుకొని సువార్త పరిచర్యను చేస్తూ ఉండాలి.

ఈ క్రీస్తు శ్రమల కాల పరిచర్యా తరుణంలో కుమారుడైన దేవుని వైపు చూస్తూ, కలువరి సిలువ పై ఆయన చేసిన బలియాగం, పొందిన గాయాలు, దెబ్బలను ధ్యానిస్తూ మన రోజువారీ జీవితంలో ఆయన్ని అనుసరిద్దాం. దేవునికే మ-హిమ, ఘనత ప్రభావాలు నిరంతరం కలుగును గాక!

మన ప్రభువు ఆజ్ఞకు విధేయత చూపుటకు
ప్రేమయే మూలాధారమైన ప్రవాహం
యోహాను సువార్తలో వివరించాడు క్రీస్తు
విధేయతయే ప్రామాణిక చిహ్నమని,
అదియే ఆయనకవశ్యమని
మారుపలుకని విధేయతయే గణింపబడుతుంది
విలంబిత విధేయత కాదు
దేవుని దృష్టికోణంలో ఎల్లప్పుడూ
తక్షణ విధేయతకే చోటు ఉంటుంది
ఇద్దరు కుమారులు ఉపమానంలో
చిన్న కుమారుడ్ని ప్రస్తుతించాడు యేసు
అసమ్మతితో ఉన్న పెద్ద కుమారుడ్ని కాదు.
కడపటివాడు ప్రభు చిత్తాన్ని క్రియలలో చూపించాడు

– **శ్రీమతి మేకలై సెల్వి ప్రభాకర్**, మొబలైజేషన్

# హృదయపూర్వక స్వాగత సుమాంజలి

## నూతన ప్రధాన కార్యదర్శి



రెవ విజయ్ ప్రసన్న ఐజాక్ గారు, శ్రీ డి విక్టర్ ఐజాక్ -శ్రీమతి తంగం ఐజాక్ దంపతులకు కర్ణాటక రాష్ట్ర బెంగళూరులో జన్మించారు. చిన్న వయస్సులోనే తండ్రిని పోగొట్టుకున్న ప్రసన్న గారిని వారి తల్లి, క్రీస్తు చెంతకు నడిపించడంతో ఆయన క్రీస్తుని తన సొంత రక్షకునిగా అంగీకరించి బెంగుళూరులో స్టాన్లీ ప్రిన్స్ అన్నన్ గారి వర్తమానం ద్వారా తన జీవితాన్ని దైవ పరిచర్యకు సమర్పించుకున్నారు. విజయ్ ప్రసన్న గారి తల్లి గారు ప్రార్థనా యోధురాలిగా, ప్రార్థన బృంద నాయకురాలిగా ఎఫ్ఎంపిబి మిషనరీ పరిచర్యకు ప్రార్థన ఇతోధికగా సహాయ సహకారాలు చేసే మంచి సహాయక సభ్యురాలు. ఆమె తన కుమారుడ్ని ప్రార్థన, దైవభీతి, లేఖన విలువలు, మిషను నిబద్ధతా విలువలతో పెంచి పెద్ద చేశారు. మంచి ఆత్మీయ కుమారునిగా ఎదుగుతున్న విజయ్ ప్రసన్న గారికి ,మన మొట్టమొదటి మిషనరీ రెవ హారిస్ హిల్టన్ గారు దిశానిర్దేశం చేస్తూ, మన మాతృభూమియైన భారతదేశంలో దేవుని గొప్ప ఆజ్ఞా నెరవేర్పు, అమలుల నేపథ్యంలో ఎఫ్ఎంపిబి దర్శన, దృక్పథ నియమావళిని నిరంతరం బోధిస్తూ ఉండేవారు. దానితో ప్రసన్న గారు, శ్రీ జ్యోతినాథన్ మరియు ఇతర పిజి నాయకులతో కలిసి స్థానిక మొబిలైజేషన్ పరిచర్యలో ఎంతో చురుకుగా పాల్గొంటూ ఉండేవారు. వీరు ఉత్తర భారతదేశంలో జరుగుతున్న ఆపరేషన్ మొబిలైజేషన్ వారి వివిధ కార్యక్రమాలలో పాల్గొంటూ దేవుడు తనకిచ్చిన పిలుపుని లోతుగా అర్థం చేసుకుంటూ, మిషన్స్ పట్ల మరింత విశాల అవగాహన పొందారు. ఆయన సేరంపూర్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా పనిచేసే సౌత్ ఇండియా బిబ్లికల్ సెమినరీ నందు బ్యాచిల ర్ ఆఫ్ థియాలజీ విద్యను అభ్యసించి, 1991లో పట్టా పుచ్చుకున్నారు. బోధన, శిక్షణ, ప్రోత్సాహ విభాగాలలో అనేక వెలకువలను వనరులను వృద్ధి చేసుకున్న ఆయన, మిషన్ పట్ల ఎంతో లోతైన అవగాహనను కలిగి ఉండేవారు. నాటి మొబిలైజేషన్ కార్యదర్శి గారైన సుబ్బురాం రాబర్ట్ గారు ఎఫ్ఎంపిబిలో మిషనరీగా చేయవలసిందిగా ప్రసన్న గారిని ప్రోత్సహించగా, దేవుని పిలుపుకు విధేయత చూపుతూ ఆయన 1991 వ

సంవత్సరంలో మిషనరీగా ఎఫ్ఎంపిబిలో చేరారు. ఆయన గుజరాత్‌లో కొద్దికాలం పాటు పరిచర్య చేసి తన మిషనరీ పరిచర్యను ప్రారంభించారు. ఆ తర్వాత సంస్థాగత అవసరాల నిమిత్తం ఆయన్ను చర్చి- మిషను పబ్లికేషన్ పరిచర్యలో కర్ణాటక కు బదిలీ చేయడం జరిగింది. 2004 సంవత్సరంలో, చర్చ్ ఆఫ్ నార్త్ ఇండియా వారు, వీరిని ప్రభువు పరిచర్యకు ప్రతిష్టించడం జరిగింది.

వీరి భార్య గారైన అర్పుతం సెల్వి గారు ట్యుటికోరియన్ లో మన అనుభవజ్ఞ మిషనరీలైన (లేట్) శ్రీ ఎబిన్ అజరయ్యా (1975- 1987) - శ్రీమతి జ్ఞానం అజరయ్యా (1975-1999) లకు నాల్గవ కుమార్తెగా జన్మించారు. ఈ దంపతులు తమ ప్రభుత్వ ఉద్యోగాలైన పోస్టు మాస్టర్, టీచర్ ఉద్యోగాలను వదిలి ఉత్తరప్రదేశ్‌లోని బస్తీ, గోండ లలో మిషనరీలుగా పరిచర్య చేశారు. ఆ తర్వాత బేతెల్ బైబిల్ ఇన్స్టిట్యూట్ లో శిక్షణ తీసుకుని ఢిల్లీ, పంజాబ్ లలో ప్రభువు పరిచర్య చేశారు. ఆ తరువాత నార్త్ వెస్టన్ జోను కోఆర్డినేటర్ గా కీలక బాధ్యతలు స్వీకరించి, ఎన్నో కొత్త మిషన్ ఫీల్డ్‌లను సర్వే చేస్తూ జమ్మూ వంటి మిషన్ ఫీల్డ్‌లను ప్రభువు పరిచర్యకై తెరిచారు. మిషనరీ కుటుంబంలో పుట్టి పెరిగిన అర్పుతం గారు ఎఫ్ఎంపిబి దర్శన నియమావళులను మిషన్ ఫీల్డ్‌ల అనుభవాన్ని చిన్ననాటి నుండే గ్రహిస్తూ వచ్చారు. తమ తల్లిదండ్రులు దేవుని కోసం, దైవ పరిచర్య కోసం సాక్షులుగా ఉండటాన్ని దగ్గర నుండి చూసిన ఆమె, తన జీవితాన్ని సైతం దైవ పరిచర్యకు సమర్పించుకున్నారు. ఝాన్సీ, అలహాబాద్ లలో ప్రాథమిక , ఉన్నత విద్యలను పూర్తి చేసిన తర్వాత ఆమె ఉత్తర భారతదేశంలో ఆపరేషన్ మొబిలైజేషన్ పరిచర్యలో భాగస్వాములయ్యారు. ఆ తరువాత సీరంపూర్ విశ్వవిద్యాలయ అనుబంధ సంస్థయైన సౌత్ ఇండియా బిబ్లికల్ సెమినరీలో చేరి,1994లో వేదాంత విద్యలో బ్యాచిలర్ డిగ్రీ ని పుచ్చుకున్నారు.

ప్రభువు పరిచర్య కొరకు ఒకే విధమైన దర్శన, నిబద్ధతలను కలిగిన విజయ ప్రసన్న ఐజాక్ గారు, అర్పుతం గార్లు 1995 మే 22వ తారీఖున వివాహం చేసుకున్నారు. దేవుడు వీరికి లెమ్యూల సాచ్చి అనే ఒక కుమార్తెను అనుగ్రహించారు. ఆమె ఇప్పుడు వెల్లూరులోని క్రిస్టియన్ మెడికల్ కళాశాల యందు బ్యాచ్లర్ ఆఫ్ ఆక్యుపేషనల్ థెరపీ (బిఓటి) నాల్గవ సంవత్సర విద్యను అభ్యసిస్తున్నారు.

కర్ణాటక రాష్ట్రంలో చర్చి మిషన్ మొబైల్ చేసిన పరిచర్యలో వృద్ధి సాధించిన ఈ దంపతులు, ఎఫ్ఎంపిబి వారి ప్రోత్సాహంతో, విజయ్ ప్రసన్న గారు పూణేలోని యూనియన్ బిబ్లికల్ సెమినరీ నుండి బ్యాచిలర్ ఇన్ డివినిటీ పట్టా పుచ్చుకోగా, అర్పుతం గారు 2010 సంవత్సరంలో మాస్టర్ ఇన్ డివినిటీ పట్టాను పుచ్చుకున్నారు. ఈ దంపతులు తమ తమ విద్యాభ్యాసాలలో సఫలతను సాధించిన తర్వాత, కేంద్ర కార్యాలయంలో పరిచర్య చేయడానికి పిలవబడ్డారు. దేవుడు, ప్రసన్న గారిని ప్రధాన కార్యదర్శి గారికి వ్యక్తిగత కార్యదర్శిగా, అడ్మినిస్ట్రేటివ్ కార్యదర్శిగా, హెడ్ క్వార్టర్ కార్యదర్శిగా, చర్చి-మిషను సంబంధ బాంధవ్య భాగస్వామ్య బాధ్యతలను, ప్రొఫెషనల్ ఫోరం నేషనల్ నెట్వర్క్‌లోను, దక్షిణ భారతదేశ డివిజనల్ కార్యదర్శి గాను గత 33 సంవత్సరాలుగా వివిధ స్థాయిలలో పరిచర్య చేసే అవకాశం ఇచ్చారు. వీరు దేవుడు తమకు ఇచ్చిన అన్ని బాధ్యతలను ఎంతో విశ్వసనీయతతోను సమర్థత వినయ విధేయతలతో, సంస్థలోని సభ్యులందరితో సమగ్రత కలిగి ఉంటూ ఎంతో అద్భుతంగా దేవుని మహిమపరిచారు. దేవుడు, వీరికున్న ఘనమైన అనుభవాన్ని సంస్థ కు ఇతరులకు ఉపయోగపడే రీతిగా వీరిని ఎంచుకున్నారు, సిద్ధపరిచారు, సుశిక్షితుల్ని చేశారు, బలపరిచారు.

ఎఫ్ఎంపిబి ప్రధాన కార్యదర్శిగా నూతన బాధ్యతలలో అడుగుపెడుతున్న మీకు, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం. మన సంస్థని మీరు ప్రభువు మహిమార్థం నడిపిస్తూ ఆయన సేవ చేయబోతూ ఉండగా, మీకు దేవుడు తన బలం, బుద్ధి, జ్ఞాన నడిపింపు లను అనుగ్రహించగలరని ప్రార్థిస్తున్నాం

**ఫ్రెండ్స్ మిషనరీ ప్రేయర్ బాండ్ కుటుంబం**

# జాతీయ ప్రణాళికా సదస్సు 2025ను బట్టి దేవునికి కృతజ్ఞతలు




స్నేహితుల సౌవార్తిక ప్రార్థన దళం (ఎఫ్ఎంపిబి) వారి జాతీయ ప్రణాళిక సదస్సు- 2025, ఫిబ్రవరి 7-9వ తారీకుల మధ్య చెన్నైలోని గురుకుల్ థియోలాజికల్ సెమినరీ నందు నిర్వహించబడింది. ఈ సదస్సుకు - ప్రభువు కొరకు 1000 మంది మిషనరీలు, అధిక రెట్ల ప్రార్థన బృందాలు, మిషన్ ఫీల్డ్ల విస్తరణ" లను ప్రధాన అంశాలుగా కలిగి ఉన్నాం. ఈ ప్రణాళికా సదస్సుకు సంపూర్ణ కాల మిషనరీలు, గౌరవ సిబ్బంది, ప్రార్థన బృంద సభ్యులు, ఇతర నాయకులందరితో కలిపి 312 మంది ఆహుతులు దేశంలోని నలుమూలల నుండి విచ్చేశారు.




## సదస్సు ముందటి ఉపవాస ప్రార్థన

ప్రణాళిక సదస్సు ముందటి రోజైన 2025 ఫిబ్రవరి 7 తారీఖున ఉదయం 7 గం॥ల నుండి సాయంత్రం 6 గం॥ల వరకు, 11 గం॥ల ఉపవాస ప్రార్థన కూడికని కలిగి ఉన్నాం. ఇందులో పాల్గొన్న 150 మంది మన పరిచర్యకు సంబంధించిన వివిధ అంశాల గురించి, మన దేశం, సదస్సు ఆశీర్వాదకరమగుట వంటి అనేక అంశాల గురించి ఉపవాసముండి ప్రార్థించారు. ఐఇఎం విశ్రాంత మిషనరీ రెవరెండ్ జయపాల్ సిత్తర్ గారు ఉపవాస ప్రార్థనలో వాక్యాన్ని అందించారు.

ప్రణాళిక సదస్సులో, మన గౌరవ కార్యదర్శి గారు పరిచర్య నివేదికను అందరికీ నివేదించారు. ఇందులో ముఖ్యంగా గత 4 సంవత్సరాల పరిచర్యా ప్రయాణంలో దేవుడు తన విశ్వసనీయతను ప్రదర్శించడమే అతి ముఖ్య అంశంగా కనబడింది. కోశాధికారి గారు, 2025-26 సంవత్సర ఆర్థిక సంవత్సరానికి ఆమోదించబడిన ఆదాయ వ్యయ పట్టికను సమర్పించి, గతంతో పోలిస్తే వృద్ధి రేటు 5.8% నుండి 7.5% పెరిగిందని తెలియజేశారు. వీరికి అదనంగా, డివిజను, జోన్ కార్యదర్శులు ఆయా ప్రదేశాలకు సంబంధించిన ప్రార్థనాంశాలను అందరికీ వివరించి, ఆయా ప్రదేశాల్లో ఎదురవుతున్న అనేక వ్యతిరేకతల మధ్య సైతం దేవుడు చేసిన గొప్ప కార్యాలని సాక్ష్యంగా పంచుకున్నారు.

## మొదటిరోజు: 2025 ఫిబ్రవరి 8

సదస్సులోని మొదటి రోజు, యవ్వన మరియు మిషనరీల పిల్లల కార్యక్రమాలతో ప్రారంభమైంది. దీనికి చెన్నై గౌరవ



మొబిలైజేషన్ ప్రాంతీయ కార్యదర్శి గారైన శ్రీ ఇమ్మానుయేల్ గారు నాయకత్వం వహించారు. వీరు ఇంగ్లీషు, హిందీ, తమిళ ఆరాధన కీర్తనలతో దేవుని స్తుతిస్తూ సదస్సును,ఆహుతులను ఉప్పొంగ చేశారు. ఎఫ్ఎంపిబి అధ్యక్షులైన శ్రీ జాన్ సామ్యూల్ గారు ఈ సదస్సుంతటికీ గౌరవ అధ్యక్షత వహిస్తూ కీలక అంశాలను అందరికీ విశదీకరించారు. వరల్డ్ విజన్ ఇంటర్నేషనల్ మాజీ డైరెక్టర్, మిస్సాలజిస్ట్ ( మిషన్ కార్యక్రమా అధ్యాపకుడు) డాక్టర్ జయ కుమార్ క్రిస్టియన్ గారు, "దేవుని




ప్రణాళికను పంచుకోవడం, విసుగక దేవునితో సంబంధబాంధవ్యాలు" అనే మన శీర్షికల పైకి అందరి దృష్టిని కేంద్రీకరింపజేసి వర్తమానాన్ని అందించారు.

ఈ సమావేశ సమయంలో- మాల్టో, సంతాల్, దుంగ్ర బిల్ ప్రజా సమూహాలతో పాటు, మిషన్ సంబంధించిన వివిధ అంశాలను వీడియో డాక్యుమెంటరీ రూపంలో ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా

- శ్రీ సిల్వెస్టర్ రాజశేఖరన్ గారు, ఎఫ్ఎంపిబి యుఎస్ అధ్యక్షులు
- శ్రీ ఫీజు థామస్, ఏడిఎఫ్ జాతీయ డైరెక్టర్
- శ్రీ విల్ఫ్రెడ్ డేవిడార్ గార్లు విచ్చేశారు.

వీరందరూ తమ తమ అనుభవాలను అందరితో పంచుకుంటూ ఆయా మిషనరీలకు ప్రోత్సాహాన్ని, ఉపదేశాన్ని అందించారు.

ఆ తరువాత, విభాగ అధిపతులు తమ నివేదికలను సమర్పిస్తూ, దేవుడు చేసిన అద్భుత కార్యాలను ఆహుతులందరికీ వివరించారు. ఆ తర్వాత విచ్చేసిన ఆహుతులందరినీ 10 బృందాలుగా విభజించి, వారికి మిషను పరిచర్యలో తీసుకో దగిన వ్యూహాలను, మిషనుకు సంబంధించిన సూచన సలహాలకు సంబంధించిన వివిధ ప్రశ్నలు ఇచ్చి, మేథోమదన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.



## రెండవ రోజు: 2025 ఫిబ్రవరి 9

ప్రభు బల్లారాధనతో ప్రారంభమవ్వగా దీనికి రెవ. ఇస్సాక్ రాజా గారు నాయకత్వం వహించారు.

ఆ రోజున, సువార్త పరిచర్యా నేరం పై 32 రోజులు పాటు జైలు శిక్ష అనుభవించిన శ్రీ కృష్ణ కుమార్ అనే మిషనరీ తన శక్తివంతమైన సాక్ష్యాన్ని పంచుకున్నారు.

నిర్వహించిన బృంద మేథోమధనంలో పాల్గొన్న బృంద సభ్యులు తమ దృష్టికి వచ్చిన, తమ ఆలోచన అంశాలను అందరితో పంచుకున్నారు. పరిచర్యలో పాల్గొంటున్న ప్రతీ సభ్యుడూ పరిచర్య పట్ల తనకున్న లోతైన నిబద్ధతను ఈ ప్రశ్నోత్తర సమయంలో బయలుపరచటం ఎంతో సంతోషకరమయ్యింది.

ఈ సదస్సు ప్రాథమిక అంశం పైన, మన సంస్థ దర్శనంపై దృష్టిని ప్రేరేపిస్తూ మన గౌరవ ప్రధాన కార్యదర్శి ఈ ఆర్థిక సంవత్సర ప్రారంభ ప్రోత్సాహకర వర్తమానాన్ని అందించారు.

నిబద్ధతా ప్రార్థనని ఎఫ్ఎంపిబి ఉపాధ్యక్షులైన శ్రీ సామ్ పొన్నయ్య గారు నడిపించారు. "ఎఫ్ఎంపిబి- దైవ ఉద్యమం" అనే శీర్షికన ముగింపు సందేశాన్ని శ్రీ జాన్ శామ్యూల్ గారు అందించి, మనందరం ఈ విలక్షణమైన పిలుపు ఉద్దేశాల ను కలిగి ఉండాలని జ్ఞాపకం చేశారు.

ప్రధాన కార్యదర్శి గారి వందన సమర్పణ, ప్రార్థన, ఆశీర్వాదాలతో ఈ 2025 - జాతీయ ప్రణాళికా సదస్సు ముగిసింది.



కృతజ్ఞతాభివందనాలు

2025 జాతీయ ప్రణాళిక సదస్సు నిర్వహణ కొరకు అవిశ్రాంతికరంగా పనిచేసిన ప్రార్థనా బృంద నాయకులందరికీ, ఆయా జిల్లా కేంద్ర నాయకులకు, సభ్యులకూ మా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నాం.

దేవునికే మహిమ కలుగును గాక !

**- రెవ డాక్టర్ జె జె హారిస్**
ఎఫ్ఎంపిబి కేంద్ర కార్యాలయ కార్యదర్శి



# విధేయతా సౌందర్యం

## స్త్రీల కొరకైన దేవుని ఉద్దేశాలను హత్తుకొనుట

ప్రతీ సంవత్సరం మార్చి 8వ తారీఖున, మహిళలు సాధించిన విజయాలను, ఘన కార్యాలను ప్రశంసిస్తూ ప్రపంచమంతా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటుంది. ఆ రోజున నిర్వహించే కార్యక్రమాలన్నీ, నేటి సమాజంలో స్త్రీలు సాధించిన విజయాలను అభినందిస్తూ, భవిష్యత్ తరాలకి ప్రేరణగా నిలుస్తాయి. ఎంతో మంది స్త్రీలు తమ ముందున్న అడ్డుగోడల్ని, బంధకాలని ఎదుర్కొని విజేతలుగా నిలస్తూ ఉండగా, ఇంకా ఎంతోమంది స్త్రీలు అవమానాల్ని, అణచివేతల్ని ఎదుర్కొంటూనే ఉన్నారు.

బైబిలైతే, నేటి ఆధునిక ప్రపంచంలో సైతం, సాధారణ మహిళల్ని గుర్తించదగిన రీతిలో మనకు మాదిరిగా ఉంచేందుకు దోహదపడుతుంది. అపోస్తులుడైన పేతురు స్త్రీల అక్షయాలంకారముల గురించి మాట్లాడుతూ- దేవునిపై నిరీక్షణ ఉంచుతూ- తమని తాము అక్షయాలంకారములతో అలంకరించుకున్న- గత పరిశుద్ధ స్త్రీల యొక్క అక్షయ విధేయతా సౌందర్యం గురించి తెలియజేశాడు. వీరు,1 పేతురు 3:4,5 లలో వివరించబడినట్లు తమ స్వపురుషులకు లోబడి జీవించారు.

ఉన్నత హోదా, పేరు ప్రఖ్యాతల కోసం బాహ్య అలంకరణ పై దృష్టి నిలిపే మహిళలకు బైబిల్, కాల పరీక్షకు నిలబడగలిగే ఒక సౌందర్య అలంకార రహస్యాన్ని తెలియజేస్తుంది: అదే విధేయత. దేవుని దృష్టిలో ఎంతో విలువైనదిగా కనపడే ఈ అలంకారాన్ని డబ్బుతోనో, ప్రాపంచిక వస్తువులతోనో లేక మానవ ప్రయత్నాలతో సాధించలేం. దేవునితో సమయం గడిపే కొలదీ ఆయన ఈ అంతః అలంకరణను అనుగ్రహిస్తారు. బైబిల్‌లోని అనేక పత్రికలలో- విధేయత, లోబడటం అనే పదాలను ఒకదానికి బదులు ఒకటిగా వినియోగిస్తూ, మానవ సంబంధాలకు భాష్యం చెప్పబడింది. మనుష్యుల ముందు మనం కనపరిచే వ్యవహారిక ప్రక్రియను విధేయత అని, దేవునితో సంబంధ, భావోద్వేగాలను పంచుకునేటప్పుడు బయలుపరిచే వ్యక్తీకరణను లోబడుట అని అంటాం. దేవునితో మనం కలిగి ఉండే సంబంధం, తద్వారా ఆయన మనకు తెలియజేసే వాక్యానికి మనం చూపే విధేయత, లోబడుటయే మనం పొందే రూపాంతరతకు నిదర్శనాలు. ఏదేను తోటలో మానవుడు దేవునితో కోల్పోయిన సంబంధాన్ని తిరిగి నెలకొల్పడానికి తండ్రియైన దేవుడు తన ఏకైక కుమారుడైన యేసుక్రీస్తుని ఈ ప్రపంచంలోనికి పంపించారు. “మరణము పొందునంతగా అనగా సిలువ మరణం పొందునంతగా విధేయత చూపిస్తూ తనను తాను తగ్గించుకొనెను” అని ఫిలిప్పీ 2:7,8లలో పౌలు యేసుక్రీస్తు గురించి మనకు తెలియజేస్తాడు. కుమారుడైన యేసే, తండ్రి కి ఎంతో విధేయత చూపించాడు. మరి, విశ్వాసులమైన మనం దేవునికి విధేయత చూపుతూ లోబడి జీవించడానికి ఇంకెంత ప్రయత్నం చేయాలో కదా! సువార్తలన్నిటిలో యేసు, తండ్రియైన దేవుడు చెప్పిన దానినే చేశారు. క్రీస్తు తన రోజువారీ జీవితంలో తండ్రితో కలిగి ఉన్న సంబంధం, విధేయత, లోబడుట ఆయన మరణం వరకూ కొనసాగాయి. కాబట్టి విధేయత లోబడుటకు

క్రీస్తే మనకు సరియైన, చక్కని మాదిరి. కుటుంబ వ్యవస్థ దేవుని వలననే స్థాపించబడిందని తెలియజేస్తూ, పౌలు ఎఫెసీ 5:22 లో స్త్రీలు తమ సొంత పురుషులకు లోబడి ఉండాలని తెలియజేశాడు. ఈ విధానంలో భర్త కుటుంబానికి శిరస్సై ఉన్నాడని బైబిల్ మనకు గుర్తు చేస్తుంది. భార్యాభర్తల మధ్య సమానత్వం గురించిన అనేక అంశాలు ఉన్నప్పటికీ, మనం క్రీస్తు దైవత్వానికి విధేయత చూపుతూ ఏవిధంగా లోబడి జీవిస్తామో, మహిళలు కూడా ప్రభువు ఆదేశించి స్థాపించిన కుటుంబ వ్యవస్థ ప్రకారం కుటుంబాలు నిర్మించుకుంటూ తమ స్వంత పురుషులకు లోబడి, అన్యోన్య జీవితాన్ని కలిగి ఉండాలని బైబిల్ ఉపదేశిస్తోంది.

క్రీస్తు రక్తం ద్వారా భార్యాభర్తలు ఇద్దరూ నీతిమంతులుగా తీర్చబడి ,పరిశుద్ధ జీవితం జీవిస్తూ, క్రైస్తవ గృహాలుగా నిర్మించబడి ఉన్నారు. ఇటువంటి వాతావరణంలో పెరిగిన పిల్లలు, ప్రేమ ఆప్యాయతలు కలిగి దేవునితో మంచి సంబంధాన్ని కలిగి ఉంటారు, దేవునికి లోబడి జీవిస్తారు. ఇందు కోసం మనం కృషి చేసినప్పుడు, మన వ్యక్తిగత కుటుంబ జీవితంలో శాంతి సమాధానాలు, సంతోషానందాలు వెల్లివిరుస్తాయి తద్వారా సభ్య సమాజంలో క్రీస్తు బోధలు ప్రతిబింబిస్తాయి. దేవునికి విధేయత చూపి జీవించినప్పుడు, మనం మన చుట్టుపక్కల వారినీ ప్రేమించగలుగుతాం, వారిని నాశనకూపం నుండి బయటకు తీసుకురావడంలో సహాయకులమవుతాం. అలాగే దేవుడు వివిధ సంస్కృతి సాంప్రదాయాల మధ్య జీవిస్తున్న మనం భారతదేశ వాసులందరి అవసరాలను తీర్చడం కొరకు మనల్ని వినియోగించుకుంటారు.

భార్యగా, తల్లిగా, చెల్లిగా, నాయకురాలిగా, సహాయకురాలిగా, పంపేవారుగా విభిన్న పాత్రలు పోషించే ప్రియమైన సహోదరిలారా, విధేయత లోబడుట అనే అక్షయ ఆభరణాలను ధరించుకుని జీవింద్దాం, తద్వారా మనం చేసే పనులన్నింటిలో దేవుని ప్రేమను ప్రతిబింబింప చేద్దాం.

మీ అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

**శ్రీమతి మణి సెల్వి సారథి**

(మహిళా విభాగ కార్యదర్శి).

# FINANCE DEPARTMENT




## FMPB Bank Account details for sending the offering through online transaction

A/c Name: **FRIENDS MISSIONARY PRAYER BAND**

**ICICI** - A/c No. 602701216912 - IFS Code ICIC0006027 - Branch: Anna Nagar

**ICICI Bank UPI ID: fmpb01@icici**

**SBI** - A/c No. 10402752621 - IFS Code SBIN0000987 - Branch: Ambattur

**Indian Bank** - A/c No. 406157474 - IFS Code IDIB000A599 - Branch: Vijayalakshmipuram, Ambattur

Kindly contact us: **finance@fmpb.org, WhatsApp: 7904648270**

## QR Code

**facilities to send your offertory**

**Kindly avail the BARCODE facility also to send your offertory to the ministries of FMPB.**


friends missionary prayer band
THE HEART CRY OF GOD IS
WHOM SHALL I SEND
THE VERY HEART BEAT OF THE
LORD JESUS IS MISSION...!
DO YOU WISH TO FULFILL THE
GREAT COMMISSION
OF OUR LORD JESUS CHRIST?
MISSIONARY WANTED MISSIONARY
COME & JOIN
THE FMPB
FAMILY!
MISSIONARIES
WANTED
WHAT HAVE YOU DONE FOR THE BILLIONS OF LOST SOULS?
WE ARE
IF YOU WISH TO BE A
PIONEER MISSIONARY
CHURCH PLANTER IN AN UNREACHED AREA
BIBLE TRANSLATOR
MEDICAL MISSIONARY
MISSIONARY TEACHER
CHILD EVANGELIST
YOUTH MINISTER
MEDIA MISSIONARY
HUMAN RESOURCES DEPARTMENT
29, HIGH SCHOOL ROAD, AMBATTUR, CHENNAI - 53.
email: hrd@fmpb.org / www.fmpb.co.in
044 2657 0404 / 26573353

# పిప్లైదేవి సంఘ చరిత్ర



## ఆహ్వా ఫీల్డు, సహ్యాద్రి ప్రాంతం

**రచయిత: రెవ ఎల్ మాసిలమణి**

### సాధారణ విషయాలు

పిప్లైదేవి అనే ఈ మధ్యస్థ గ్రామం గుజరాత్ రాష్ట్ర ధంగ్స్ జిల్లా సుబిర్ తాలూకాలో ఉంటుంది. ఈ గ్రామంలో 98.79% మంది జనాభా షెడ్యూల్డ్ తెగలకు చెందినవారే. ఈ గ్రామంలో షెడ్యూల్డ్ కులాలకు చెందిన వారు ఎవ్వరూ నివసించడం లేదు. ఈ గ్రామ జనాభాలోని ప్రజలు సన్న, చిన్న కారు వ్యవసాయదారులు లేక వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తూ ఉన్నారు.

### ప్రారంభ పరిచర్య.

1981 మే 8వ తారీఖున ఎల్. మాసిలామణి గారు, ఆయన భార్య శ్రీమతి వనమతి గారు, వారి 2 సం॥ల 8 నెలల మొదటి కుమారుడు ఎం. జాన్ కింగ్స్లీ తో అహ్వాకి వచ్చి, ఇక్కడి పీపల్దహద్ గ్రామంలో ఒక ఇంటిని అద్దెకు తీసుకుని ఈ ఫీల్డు ని ప్రారంభించారు. 1981 సెప్టెంబర్ 27వ తారీఖున వీరికి సహో. జి శామ్యూల్ గారు, యస్. అరుళ్ రాజ్ గార్లు తోడయ్యారు. ఇక్కడ సువార్త పరిచర్య చేస్తున్న సమయంలో దగ్గర్లోని జున్నేర్ గ్రామంలో సువార్తకు ఎక్కువ మంది ఆకర్షించబడుతున్నారని గ్రహించి, వారు 1981 నవంబర్ 30న జున్నేర్ గ్రామాన్ని చేరుకున్నారు. అయితే జున్నేర్ గ్రామంలో అనేక వ్యతిరేకతలు ఎదురవ్వటంతో వీరు 1982 ఆగస్టు 30వ తారీఖున జున్నేర్‌ని విడిచి ఆహ్వాకు వెళ్లడం జరిగింది. ఆ వ్యతిరేకత సమయంలో ఆహ్వాలోని సీఎన్ఐ చర్చి పాస్టర్ గారైన రెవ టివి గైక్వాడ్ గారు మనవారికి ఎంతో సహాయ సహకారాలు అందించారు. డోల్యంబర్ గ్రామ పెద్దయైన ధుబాయ్ గారు మన మిషనరీలని తమ గ్రామానికి ఆహ్వానించడంతో 1983 మార్చి 12వ తారీఖున మన మిషనరీలందరూ డోల్యంబర్ గ్రామానికి వెళ్లడం జరిగింది. ఎఫ్ఎంపిబి మిషనరీలను చుట్టుపక్కల గ్రామాలకు చెందిన అనేకమంది సంప్రదిస్తూ ఉండటంతో, డోల్యంబర్ గ్రామాన్ని వ్యూహాత్మక కేంద్రంగా చేసుకుని మన మిషనరీలు పరిచర్య చేస్తూ వచ్చారు.

1984 లో మన మిషనరీలు ఏదైనా కొనుక్కోవాలనుకొంటే తమ కవల పిల్లల్ని చంకన వేసుకొని డోల్యంబర్ నుండి ఆహ్వాకు సుమారు 8 కిలోమీటర్లు నడచి వెళ్లవలసి వచ్చేది. 1983 నుండి 1987 వరకూ ఆ గ్రామంలో మన వారికి ఎటువంటి కొత్త పరిచయాలు ఏర్పడలేదు. అయితే 1987లో కొన్ని ప్రత్యేక విధానాల ద్వారా స్వస్థతలు చేసిన దేవుడు, ఈ గ్రామంలోని కొన్ని కుటుంబాలను తన సన్నిధిలోకి చేర్చుకున్నారు. 1987 తర్వాత, దేవుని సమయానుకూల చిత్తం ప్రకారం పిప్లైదేవి సంఘం స్థాపించబడింది.

### వ్యతిరేకతలు

1988 జూలై నెలలో పిప్లైదేవి పరిచర్యలో ఎన్నో వ్యతిరేకతలు ఎదురయ్యాయి. 1990లో ఈ గ్రామ పెద్ద శ్రీ రాము భాయ్ గారు కడుపు నొప్పి నుండి స్వస్థత పొంది, మద్యపానం నుండి విడుదల పొంది క్రీస్తును అంగీకరించి, వెంబడించడం ప్రారంభించారు. ఎంతో వ్యతిరేకతలను ఎదుర్కొంటున్న ఆ పరిస్థితుల్లో రాము

భాయ్ గారి స్వస్థతా క్రియ పరిచర్యకు కొత్త ఊపిరినిచ్చింది. ఆ విధంగా 1990లో క్రైస్తవ విశ్వాసానికి ఒక సరికొత్త గుర్తింపు వచ్చి, అనేకమంది క్రీస్తును అంగీకరించడం మొదలుపెట్టారు. 1930 సం॥లోనే 30 మందికి పైగా బాప్తిస్మాలు తీసుకున్నారు. ఆరాధన కోసం రాము భాయ్ గారి ఇంటి ముందు ఒక తాత్కాలిక పూరిగుడిసె నిర్మించబడే వరకూ, వార కార్యక్రమాలన్నీ గ్రామపెద్దయైన రాము భాయ్ గారి ఇంటిలోనే నిర్వహించబడేవి.

## పిప్లైదేవి సంఘంలో జరిగిన అద్భుత కార్యాలు

### దౌలత్ భాయ్ జూన్జర్ భాయ్ మరియు షుక్రి బెన్ దౌలత్ భాయ్

నేను విపరీతంగా మద్యపానం సేవిస్తూ, కొట్లాటల్లో పాల్గొంటూ ఉండేవాడిని. అనుకోకుండా మా జీవితంలోకి గొప్ప విపత్తు వచ్చింది. నా భార్యకు ఛాతీలో తీవ్రమైన నొప్పి వస్తూ ఉండేది, దానితో ఆమె ఎంతో బలహీనురాలై ఏ పనులు చేసుకోలేని పరిస్థితికి చేరుకుంది. నేను మాంత్రికులు, పూజారుల ద్వారా అనేక పూజలు చేయించి ఎంతో డబ్బు ఖర్చు పెట్టినా, నా భార్య ఆరోగ్యంలో ఎటువంటి మార్పు రాలేదు. దానితో నేను కామత్ చర్చికి వెళ్లి అక్కడ మిషనరీల ద్వారా నా భార్య కొరకు ప్రార్థన చేయించాను, వెంటనే నా భార్యకు స్వస్థత కలిగింది. దానితో మేం క్రీస్తుని అనుసరించడం ప్రారంభించాం. మా గ్రామంలో చర్చి లేకపోవడంతో మేం డోల్యంబర్ చర్చి ఆరాధనకు హాజరవుతూ వచ్చాము.

### షెంతు బాయ్ రేష్మా భాయ్ మరియు నైజీ బెన్ షెంతు

నా భార్య దురాత్మల బారిన పడి పీడించబడుతూ ఉండేది. ఆమెకు అనేక అనారోగ్యాలు కూడా సోకాయి. నేనేమో మద్యపాన బానిసత్వంలో జోగుతూ ఉండేవాడిని. భగత్ ల వద్దకు వెళ్లి పూజలు, అర్పణలు చేస్తూ నాటు మందులు వాడుతూ నా భార్య స్వస్థత కోసం ఎంతో ప్రయత్నించాను. నా భార్యకు ఎటువంటి స్వస్థతా కలగలేదు, పైగా ఆమె అరోగ్యం రోజు రోజుకూ దిగజారి పోతూ వచ్చింది. ఇంకా ఖర్చుపెట్టడానికి నా దగ్గర డబ్బు లేకపోవడంతో మేము స్వస్థత కొరకు డోల్యంబర్ చర్చికి వెళ్లాలని నిర్ణయించుకున్నాం. నా భార్య కొరకు ప్రార్థింప చేసిన తర్వాత 8 రోజుల్లోనే ఆమెకు సంపూర్ణ ఆరోగ్యం చేకూరింది. అప్పటి నుండి మేము డోల్యంబర్ చర్చికి క్రమం తప్పకుండా హాజరౌతూ ఉన్నాం.

### షుక్రియా భాయ్ గారి భార్య శ్రీమతి కెంగు బెన్ గారి సాక్ష్యం



1989లో నేను మొదటిసారి బిడ్డను ప్రసవించినప్పుడు ఎంతో బలహీనురాలనైపోయాను. ఏమాత్రం నడవలేక, నేలపై పాకుతూ వెళ్ళేదాన్ని. మా కుటుంబ సభ్యులు, షమన్ల వద్దకు వెళ్లి అనేక పూజలు చేయించినా నాకు ఎటువంటి ఉపశమనం లభించలేదు. మా గ్రామంలోని కొంతమంది గర్కాదీ చర్చికి వెళ్తే స్వస్థత లభిస్తుందని చెప్పడంతో, నా భర్త నన్ను ఎద్దుల బండి పై గర్కాది చర్చికి తీసుకువెళ్లాడు. అక్కడ గోపీచంద్ భాయ్ గారు నా కోసం ప్రార్థించారు. ఆ తర్వాత నేను నా భర్త సహోదరి ఇంటి వద్ద ఉంటూ, ప్రతిరోజూ గర్కాది చర్చి లో ప్రార్థనకై ఒక నెలపాటు వెళ్లాను. సంపూర్ణ స్వస్థత పొందిన తర్వాత నేను తక్లీ పాదా చర్చికి హాజరవుతున్నాను.

### గోమా భాయ్ గొండ్యా భాయ్ జాదవ్



నాకు, అంతు తెలియని చర్మ వ్యాధి సోకింది. నేను అనేకమంది మంత్ర వైద్యుల వద్దకు వెళ్లి ఎన్నో నాటు మందులు తీసుకున్నాను కానీ, నాకు స్వస్థత లభించలేదు. క్రైస్తవుడైన మా గ్రామ పెద్ద చర్చికి వెళ్ళమని నన్ను ప్రోత్సహించడంతో అక్కడికి వెళ్ళిన నాకై సువార్తికుడు ధన్సుకు భాయ్ గారు ప్రభుత్వ ఆసుపత్రి మందులను ఇచ్చి, వాటి ద్వారా స్వస్థత పొందగలరని ప్రార్థించారు. క్రమంగా నాకు స్వస్థత కలిగింది. నా ఒంటిపై ఉన్న తెల్లని

కుష్టుమచ్చలు కూడా మాయమైపోయాయి. నాకు సంపూర్ణ స్వస్థత చేకూరడంతో, 1990 లో నేను బాప్తిస్మం తీసుకున్నాను.

**అమిర్య భాయ్ రాజు భాయ్ వధ్య**



మద్యపాన బానిసత్వం, మానసిక వేదలతో బాధపడ్డ నేను, అనేకసార్లు ఆత్మహత్య చేసుకోవాలనుకున్నాను. నేను ఎంతో అస్తవ్యస్తమైన జీవితాన్ని జీవించేవాడిని. ఒకసారి మా ఇంటికి మంట పెట్టాను, మరొకసారి చీర కట్టుకొని వీధులన్నీ తిరిగాను. మా తమ్ముడైన సోను స్వస్థతకై చర్చికి రావాలని నన్ను ఆహ్వానించాడు. నేను తక్షీపదా చర్చికి వెళ్ళగా, అక్కడ సువార్తకుడు జీవల్యా భాయ్ గారు నా కోసం ప్రార్థించారు. నేను దైవ వాక్యాన్ని వినడం మొదలుపెట్టాను, సమయం గడిచిన కొద్దీ నాకు మద్యపానంపై ఆసక్తి తగ్గిపోయింది, నా మానసిక శారీరక రుగ్మతలకు కూడా స్వస్థత కలిగింది, నా కంటి చూపు కూడా బాగయ్యింది. ఇదంతా జరగడానికి ఒక సంవత్సరం పట్టింది. గత 22 సంవత్సరాలుగా నేను క్రైస్తవ విశ్వాసంలోనే జీవిస్తున్నాను.

1988-89 ప్రాంతంలో పిప్లైదేవి గ్రామంలోని అనేక మందిని దేవుడు కదిలించగా, వారందరూ స్వస్థత నిమిత్తం చుట్టుపక్కల ఉన్న చర్చిలకు వెళ్లి వెళ్లడం జరిగింది. ఆ గ్రామాల్లోని ఎఫ్ఎంపిబి సువార్తికులు, మిషనరీలు తమ వద్దకు వచ్చిన వారందరి స్వస్థతల కోసం ప్రార్థించి, వారందరూ క్రీస్తును కనుగొనడానికి సహాయం చేశారు. పైన తెలుపబడిన కొన్ని సాక్ష్యాలు పిప్లైదేవి గ్రామంలో సంఘ ప్రారంభం నాటివి.

## సంఘ ఎదుగుదల

పిప్లైదేవి సంఘ ఎదుగుదలకు మొదటిగా ఈ గ్రామ పెద్ద విశ్వాసంలోనికి రావటం, ఆ తర్వాత విశ్వాసులు తమ జీవితాల్లో జరిగిన అద్భుత స్వస్థతలను తమ బంధుమిత్రులు తెలియజేయడమే ముఖ్యమైన కారణం. 1990లో నవజీవన్ సేవ మండలి వారు, తమ వైద్య శిబిరాన్ని డోల్యంబర్ నుండి పిప్లైదేవికి మార్చడం జరిగింది. సిఎన్ఐ డీన్ గారైన రెవ జీవల్యా భాయ్ గారి కుటుంబం ఈ క్లినిక్ ను నడిపిస్తుంది. అనారోగ్యంతో తమ క్లినిక్ వద్దకు వచ్చే వారందరికీ ఈ కుటుంబం వైద్యమూ, సువార్త అందిస్తుంది. 1996 నాటికి పిప్లైదేవి గ్రామంలో 90 కుటుంబాల వారు క్రీస్తు విశ్వాసంలో జీవిస్తున్నారు.

## చర్చి నిర్మాణం, ప్రతిష్టాపన

1990లో గ్రామ పెద్దయైన రాము భాయ్ గారు, తన ఇంటి ముందు ఒక పూరిగుడిసెను నిర్మించి ఆరాధన నిర్వహించేందుకు ముందుకు వచ్చారు. సోనో భాయ్ రాజు భాయ్ గారు ఈ కచ్చా చర్చి నిర్మాణం గురించి ఇలా వివరించారు:

మా గ్రామంలో, విశ్వాసులు సంఖ్య పెరుగుతూ ఉండటంతో అందరం కలిసి ఒక పూరి గుడిసె మందిరం నిర్మించాలని నిర్ణయించుకున్నాం. ప్రతీ విశ్వాసి ఈ మందిర నిర్మాణానికి అవసరమైన కలపను ఉదారంగా ఇచ్చారు. మేమందరం ఈ మందిర చుట్టూ గోడలు నిర్మించడానికి ఉపయోగించే కర్వీ అనే ఒక రకమైన మందపాటి గడ్డిని సేకరించి గోడలు, తాటాకు తో పైకప్పు నిర్మించాం. 1990 ఆగస్టు 26వ తారీఖున ఆహ్వా సిఎన్ఐ పాస్టర్ గారైన రెవ టివి గైక్వాడ్ గారు పిప్లైదేవి గ్రామానికి వచ్చి, ఈ మందిరాన్ని దైవ మహిమార్థం ప్రతిష్టించారు. డిసెంబర్ 2000 సంవత్సరంలో, రెండవ చర్చిగా సిమెంటు రేకుల చర్చి నిర్మించబడింది. దానిని మధురై కి చెందిన పాస్టర్ డడ్లీ తంగయ్య గారు దైవ మహిమార్థం ప్రతిష్టించారు. అప్పుడు రెవ. డి. అబ్రహం గారు ఫీల్డు మిషనరీగా పరిచర్య చేస్తూ ఉన్నారు. ఈ మందిరాన్ని శ్రీ సీతారాం భాయ్ చమర్ భాయ్ అనే ఉపాధ్యాయుడు విరాళంగా ఇచ్చిన స్థలంలో నిర్మించడం జరిగింది. 2008 జనవరి 5వ తారీఖున ప్రస్తుతం ఉన్న మూడవ చర్చి నిర్మాణం ప్రారంభించబడింది. 2010 అక్టోబర్ 12 వ తారీఖున ఈ కొత్త చర్చిని ఆర్ఎఫ్ఎస్ రెవ అరుళ్ రాజుగారు దైవ మహిమార్థం ప్రతిష్టించారు. ఈ ప్రతిష్టాపనా కార్యక్రమానికి కొంతమంది ప్రార్థనా బృంద సభ్యులు కూడా హాజరయ్యారు. ఈ స్థలాన్ని సీతారాం భాయ్ గారు దేవుని కొరకు ఉదారంగా సమర్పించారు. ఈ చర్చి నిర్మాణ సమయంలో ఎటువంటి అవరోధాలూ

ఏర్పడలేదు. ఈ చర్చి నిర్మాణం కోసం విశ్వాసులందరూ శ్రమదానం చేశారు.

## సంఘ కార్యక్రమాలు, ఇతర ముఖ్య వివరాలు

పిప్లైదేవి సంఘానికి పోకుడు మాల్ గ్రామం నుండి నాలగు కుటుంబాలు వచ్చేవి. పిప్లైదేవి సంఘ సభ్యులందరూ బిల్, కుక్న ప్రజా సమూహాలకు చెందినవారు. ఈ సంఘానికి వచ్చే అత్యధిక శాతం మంది బిల్ ప్రజా సమూహానికి చెందిన వారు. ఈ సంఘ ఆరాధనకు సుమారు 250 మందికి పైగా హాజరవుతారు. వీళ్ళలో 60 శాతం మందికి పైగా వ్యక్తులు చెరుకు పంట క్షేత్రాల్లో పని చేసేవారు. సంఘ ఆరాధనను సీతారాం భాయ్ గారు నిర్వహిస్తారు. మోతిరాం భాయ్ గారు ప్రార్థనలు నిర్వహించేందుకు సహాయం చేస్తారు. సీతారాం భాయ్ గారు లేక అతని కుమారుడైన మనోజ్ భాయ్ గారు ఇతర వార కార్యక్రమాలు నిర్వహించేందుకు సహాయం చేస్తారు. ఆరాధన, గృహ సందర్శన ప్రార్థన, ఇతర ప్రార్థనా కూడికలు శుక్రవారం ప్రార్థనా కూడిక, బుధవార రాత్రి ప్రార్థనా కూడికలు తప్పకుండా నిర్వహించబడతాయి. యవ్వనస్తుల కోసం సంవత్సరంలో ఒకటి రెండు సార్లు ప్రార్థనా శిబిరాలు నిర్వహించబడతాయి. సంవత్సరంలో ఒక్కసారి స్త్రీల కూడిక నిర్వహించబడుతుంది. ప్రతీ సంవత్సరం నాలుగు సార్లు ప్రత్యేక మరియు ఉజ్జీవ ప్రార్థనా కూడికలు నిర్వహించబడతాయి. ఈ గ్రామంల క్రైస్తవేతరులు, క్రైస్తవేతర పూజా కార్యక్రమాల కోసం చందాలు ఇవ్వాల్సిందిగా విశ్వాసుల్ని బలవంత పెడతారు, అయితే క్రైస్తవులు వాటిని ఇవ్వరు. ప్రతి రెండు నెలలకు ఒకసారి ఉపవాస ప్రార్థన నిర్వహించబడుతుంది. అందులో వ్యాధిగ్రస్తుల కోసం ప్రత్యేకంగా ప్రార్థనలు చేస్తారు.

## ప్రార్థనాంశాలు

1. ఈ గ్రామంలోని జనాభా అంతా దేవుని కొరకు గెలవబడుటకు
2. విశ్వాసులలోని ఎవ్వరూ విశ్వాసంలో నుండి జారిపోక, స్థిరులుగా నిలబడుటకు
3. సండే స్కూల్ పరిచర్య కొనసాగించబడుటకు
4. ప్రతీ సంవత్సరం, సెప్టెంబర్ నుండి ఏప్రిల్ నెల వరకు జీవనోపాధి కోసం వెళ్లే ఈ గ్రామ వలస కూలీల కొరకు
5. అలా వెళ్ళిన వాళ్ళు, అనారోగ్యం ఇతర పరిస్థితుల వలన విశ్వాసంలో నుండి జారిపోకుండా ఉండుటకు.

# సిఎన్ఐ ప్రధాన కార్యదర్శి గారితో భేటీ




**ఎఫ్ఎంపిబి అధ్యక్షులైన శ్రీ జాన్ శామ్యూల్ గారు, న్యూ ఢిల్లీలోని సీఎన్ఐ భవన్ నందు చర్చ్ ఆఫ్ నార్త్ ఇండియా ప్రధాన కార్యదర్శి గారైన రెవ డాక్టర్ అజిత్ కుమార్ గారిని అధికారికంగా కలవడం జరిగింది. ఈ భేటీలో ఎఫ్ఎంపిబి వారు సిఎన్ఐ లోని అన్ని ఉత్తర భారత డయాసెస్లకు చెందిన సంఘాలతో మంచి సామరస్యపూర్వక భాగస్వామ్యం కలిగి ఉండి, పరిచర్యాభివృద్ధికై తీసుకోవాల్సిన అనేక విషయాలు గురించి చర్చించడం జరిగింది. సిఎన్ఐ వారితో ఈ విధమైన భాగస్వామ్యం కలిగి ఉండడం ద్వారా, ఉత్తర భారత దేశంలో సువార్త అందని అనేక మారుమూల ప్రాంతాలను ఎఫ్ఎంపిబి వారు చేరుకోగలగుతారు. అలాగే సిఎన్ఐ చర్చి వారు, తమ మిషనరీ దర్శనాన్ని మరింతగా విస్తరించుకోగలరు. సిఎన్ఐ చర్చి వారు దక్షిణ భారతదేశంలోని ఐదు రాష్ట్రాలకు మినహా భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలోనూ అధికార పరిధిని, పట్టును కలిగి ఉన్నారు.**

## మార్చి 1 శనివారం

### పుట్టిన రోజు

టింగ్గై జెమి, డల్జాకం సౌంతక్, శ్రీమతి సురభి బీరో అశోక్ నాయక్, శ్రీమతి ఎల్లా పమై జెమి, బినోద్ సాంప్రమరి, లున్కిం టాంగ్కం ఖోంగ్సై, కె. టిటుంగ్బౌ, జయబీర్ సింగ్, లెత్ఖోలున్ బైటె, శ్రీమతి టింగ్ఐ నెంగ్ సింగ్సన్, ఎస్. దిహే, ఓంప్రకాష్ గుప్తా, జి. తంగ్వసాంగ్, శ్రీమతి మార్గరెట్ సింగ్ దాస్, శ్రీమతి హోయ్తిన్ మతె లాల్, నింగ్తౌజం అలోన్ సింగ్, ఎల్. జంఖోంగం హోయ్కిప్

# జమ్మూ

## నౌషేరా

### సియాన్లుంతాంగ్ జౌ &లింగ్నీహెూయ్

వ్యతిరేకతత మధ్య కూడా ప్రజలు సువార్త పట్ల ఆసక్తిని చూపిస్తున్నారు. రూబి మరియు మమత వరుసగా 10 సంవత్సరాలు మరి యు 6 సంవత్సరాల నుండి పిల్లల కొరకు ప్రార్థించుచుండగా ప్రభువు వారికి సమాధానమిచ్చారు. సౌరవ్ దురాత్మబారి నుండి విముక్తి పొందాడు. గత 15 సం॥లుగా నాడీ రుగ్మతతో బాధపడుతున్న పోలి దేవి అద్భుతమైన స్వస్థతను పొందింది.

పైసాగిరాం కిడ్నీ వ్యాధితో మరియు సామ్రాజ్ 10 సం॥లుగా అజీర్ణ సమస్యతో బాధపడుతున్నారు. ప్రియ భర్త తన మద్యపానం కారణంగా ఆమెను నిరంతరం వేధిస్తున్నందున పశ్చాత్తాపపడి తన చెడు అలవాటును విడిచిపెట్టాలని. సంజయ్ తన కుటుంబంతో తిరిగి రాజీవడాలని. చర్చి కార్యకలాపాలతో బాధ్యతాయుతమైన ఆర్తి, తన సమాజం నుండి వ్యతిరేకత కారణంగా ఇప్పుడు చర్చికి రావడానికి సంకోచిస్తున్నందున వ్యతిరేకతలు తొలగిపోవునట్లు మరియు ప్రభువు ఆమెను బలపరచాలని ప్రార్థించండి.

# హిమాచల్

## రాంపూర్

### డౌ జపావో గైట్ & ఫ్లోరెన్స్ లాంవుంగ్

చర్చి సేవకు వెళ్తున్న మన మిషనరీల వాహనం ప్రమాదానికి గురై పెద్ద గుంతలో పడిపోయినప్పుడు ప్రభువు వారిని అద్భుతంగా రక్షించారు. కొండపైకి వెళ్తున్నప్పుడు మన స్థానిక సువార్తికుడి బైక్ బండరాయిని ఢీకొట్టిన సందర్భంలో రక్షించబడ్డాడు. చిత్రా దేవి తన మనవడు ఊపిరి ఆడక ఇబ్బంది పడుతున్నప్పుడు నమ్మకంగా ప్రభువును ప్రార్థించగా ప్రభువు ఆమె ప్రార్థనలకు సమాధానంగా బాలుడిని రక్షించాడు.

తన తల్లి చర్చికి వెళ్లడాన్ని తీవ్రంగా వ్యతిరేకించే సతీష్ మనసు మార్చుకోవాలని. వెనుకబడిన విశ్వాసులు మీనారామ్ మరియు సూరజ్ పశ్చాత్తాపపడి ప్రభువు వైపు తిరిగి రావడానికి. వారు ఇతర విశ్వాసులను కూడా అడ్డగిస్తున్నారు. మన విశ్వాసి పిల్లలు బోర్డు పరీక్షలలో మంచి మార్కులు సాధించాలని. తియోతి గ్రామంలో సువార్తకు ద్వారాలు తెరువబడునట్లు.

మార్చి
2
ఆదివారం

## అన్నీ

### జిన్ సామ్ చింగ్ & హోయ్‌కిం

కొత్త పరిచయాలు కోబిన్, జస్వంత్, ప్రేమ, తరం ధాస్ సువార్త ద్వారా తాకబడుతున్నారు. తన కుటుంబం యొక్క ప్రార్థనలకు ప్రతిస్పందనగా మనీష్ మద్యపాన అలవాటు నుండి విడుదల పొందాడు. అనారోగ్యంతో చాలా కాలంగా బాధపడిన పంగుదేవి అనే విశ్వాసి ప్రార్థనల ద్వారా స్వస్థతను పొందుకుంది.

శారీరక దురదతో బాధపడుతున్న కోబిన్ కోసం మరియు సాతాను బానిసత్వం నుండి జెశ్వంత్ విముక్తిని పొందడానికి. ప్రేమ మరియు మన విశ్వాసి పిల్లలు సుష్మ, లక్ష్మీ చంద్ర మరియు రజనిశ్రీ తగిన జీవిత భాగస్వామిని కనుగొనడానికి. కొత్త గ్రామాలలో ఆరాధన సేవలు ప్రారంభించబడాలని.

## రోప్రు

### జాన్సన్ శంకర్ & జెబరాణి

దైయుని మరియు సావురా ప్రాంతాల నుండి ఒక్కో కుటుంబం విశ్వాసంలోకి వచ్చింది. నైగురాం ఇంట్లో లేనప్పుడు దొంగలు అతని ఇంటికి వెళ్లినా, ఇంట్లో ఏమీ దొంగిలించబడలేదు. తన కార్యాలయంలో విద్యుత్ షాక్‌కు గురైన సంఘటనలో కుశాల అద్భుతం రక్షించబడ్డాడు.

దురాత్మదాడి నుండి ఆకాన్షా, ముస్కాన్ మరియు కల్పన విడుదల కొరకు, తమను తాము కడుపులో అధిక పెరుగుదల వలన తీవ్రమైన నొప్పితో బాధపడుతున్న నైరుబాయికి స్వస్థత కొరకు. శస్త్రచికిత్స సమయంలో కాలు కత్తిరించబడిన షియామ్ లాల్ కోసం. అతను త్వరలో కృత్రిమ అవయవంతో నడవడం ప్రాక్టీస్ చేయగల ిగునట్లు.

## రెకాంగ్పియో

### ఎ. శంకర్ & రూత్ మేరి

అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన పంజ్‌చంద్ విశ్వాసుల ప్రార్థన ద్వారా స్వస్థత పొందాడు మరియు ఆసుపత్రి నుండి సురక్షితంగా డిశ్చార్జ్ అయ్యాడు. నీలం మరియు పుజ్లు వివాహం క్రైస్తవ పద్ధతిలో దేవునికి మహిమకరంగా జరిగి ంది. ప్రమాదం తర్వాత ధికారాం క్రమంగా కోలుకుంటున్నాడు. దాదాపు 200 మందికి సువార్త ప్రకటించబడింది మరియు వారికి అనేక ఆధ్యాత్మిక కరపత్రాలు అందించబడ్డాయి.

పూనం, రూప, సీమ, ఆశా, అశ్విన్, అవంతిక, కక్మాంగ్, మారేస్మాన్, రాజి మరియు అజయ్ చర్చి ఆరాధన సేవకు క్రమం తప్పకుండా హాజరవుతారు,, కానీ వారి విశ్వాసం యొక్క బహిరంగ ఒప్పుకోలుకు ఇష్టపడుట లేదు, త్వరలో యేసును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించునట్లు. సునీత ఇంట్లో కొత్తగా జన్మించిన దూడ గుడ్డిదిగా జన్మించినందున, గ్రామస్తులు ఆమె ఇల్లు శాపానికి గురైందని ప్రకటించగా, సునీత నిర్దోషిగా నిరూపించబడటానికి ప్రభువు సహాయం చేయునట్లు మరియు ఆమె తన గ్రామంలో ఒక ఆశీర్వాదంగా ఉండాలి.

## మార్చి 3

సోమవారం

### పుట్టిన రోజు

ఎ. జాన శామ్యుల్, జీవన్ రంజన్ మొహపత్ర, శ్రీమతి ప్రస్తుత బతిపాణి, తాంగ్ చిన్‌లియాన్ ఎల్., శ్రీమతి మెర్సీ ఎలిజబెత్ శివశంకరన్

### నెర్వా

#### ఇమ్మాన్యుయేల్ జెబ & సంగీత జెసింత

ఉపవాస ప్రార్థనలు 5 ప్రదేశాలలో జరిగాయి. చాలా మంది విశ్వాసులు దేవుని కృప ద్వారా ప్రార్థనల కోసం వస్తున్నారు.

విశ్వాసులు చర్చి సేవకు తప్పకుండా హాజరు కావడానికి మరియు దేవుని వాక్యానికి విధేయత చూపడానికి. ఇటీవల ఏర్పడిన అనేక కొత్త ఆరాధన సమూహాలు ఈ పరిచర్య ద్వారా స్థాపించబడిన ఆరాధన సమూహాలకు ఆటంకం కలిగించకుండా ఉండటానికి. బంగాల్ మరియు అట్టల్ గ్రామాలలో ప్రభువు ఆధ్యాత్మిక పునరుజ్జీవనాన్ని తీసుకువచ్చునట్లు. ప్రభువు మన మిషనరీ కుటుంబాన్ని బిడ్డతో ఆశీర్వదించడానికి.

# పంజాబ్

### జైతో

#### చిత్తరంజన్ తాండీ & తేజస్విత తాండీ

కైదిక్ ప్రజల సమూహంలో సువార్తకు తెరువబడిన ద్వారాలను బట్టి మరియు సువార్తకు వారు మంచిగా ప్రతిస్పందిస్తున్నారు. మాదకద్రవ్య వ్యసనానికి బానిసలైన యువత విముక్తి కోసం దృష్టి సారించిన ప్రార్థనలతో యువత కొరకు ప్రార్థన సహవాసం ప్రారంభించబడింది. మాదకద్రవ్య వ్యాపారి నుండి జస్పాల్ సింగ్ విడుదల పొందాడు. కొత్తగా స్థానిక సువార్తికుడిగా చేరిన సురేందర్ సింగ్‌ను బట్టి స్తుతించండి.

గత 7 సంవత్సరాలుగా మానసిక నిరాశతో బాధపడుతున్న అజయ్ సింగ్ ఇప్పుడు ప్రార్థనలు మరియు విశ్వాసం ద్వారా స్వస్థత పొందడానికి చర్చికి రావడం ప్రారంభించాడు. క్యాన్సర్‌తో పోరాడి చనిపోయిన మన్దీప్ సింగ్ కుటుంబానికి దైవిక ఓదార్పు కోసం. పరంజిత్ సింగ్ మరియు రాజా సింగ్ మాదకద్రవ్యాల వ్యసనం నుండి విముక్తి పొందాలని. విశ్వాసం యొక్క బహిరంగ ఒప్పుకోలుకు సిద్ధమవుతున్న సింధర్ కౌర్ కుటుంబం కోసం. అమ్రిసర్ ప్రాంతంలో ప్రారంభమైన ఔట్రీచ్ పరిచర్య ఫలవంతంగా ఉండటానికి.

### మాన్సా

#### దేబ్రత్త బిస్వాస్ & మన్నా సింగ్

కురుక్ని మరియు నాబా గ్రామాలలో మొదటిసారిగా సత్సంగ్‌లు జరిగినప్పుడు చాలా మంది హాజరై సువార్తను విన్నారు. మహిళా నాయకులకు మరియు చర్చి పెద్దలకు శిక్షణ సమావేశాలు నిర్వహించబడ్డాయి.

సర్కా నంగల్ మరియు రత్నగర్ గ్రామాలలో సత్సంగ్‌లు బాగా జరగాలని. ఈషా నగర్, పజ్వాలా మరియు పుర్జీ ప్రాంతాలలో ఫిల్మ్ పరిచర్య కోసం. అనేక కొత్త పరిచయాలు కొరకు. సోల్ విన్నర్స్ శిక్షణ శిబిరం విజయవంతంగా నిర్వహించబడాలని మరియు అనేక మంది చర్చి పెద్దలు ఉత్సాహంగా పాల్గొనాలని. గత పదేళ్లుగా సంతానం కోసం చూస్తున్న అమర్‌జిత్ సింగ్ ఇప్పుడు సంతానం కోసం ప్రార్థించడానికి చర్చికి వచ్చాడు. ప్రభువు తన ప్రార్థనలకు సమాధానం ఇచ్చునట్లు. గణేష్ రాం మరియు సాన్సింగ్ ప్రభువు వద్దకు తిరిగి రావాలని.

మార్చి
4
మంగళవారం

**పుట్టిన రోజు**

ఎస్. జాన్ బెర్లిన్, ఎం.పి. తిమ్మేష్, కిషంత లిమ్మా, దినేష్ మరయ, శ్రీమతి పాన్సురి మోష్లిన్ బిధన్

## అహ్మాద్‌ఘర్ మండి

### కృపా రక్షణ & షకీనా

ఒక వ్యక్తి క్రీస్తుపై తన విశ్వాసాన్ని ఒప్పుకుని ప్రభువును తన వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించాడు. ధుల్మా, రోహిత్ మరియు మౌడి గ్రామాలలో కొత్త ఆరాధన సమూహాలు ప్రారంబించబడ్డాయి. టిబితో బాధపడుతున్న ఆశా తన హృదయపూర్వక ప్రార్థనల కారణంగా ఇప్పుడు కోలుకుంటోంది. ఆటో రిక్షాలో ప్రమాదంలో రీనా అద్భుతంగా రక్షించబడింది.

జండల్ మరియు దోస్తర్ గ్రామాలలో కొత్త ఆరాధన సేవలు ప్రారంభం కావాలని. రాబోయే బహిరంగ విశ్వాస ఒప్పుకోలు కార్యక్రమం కోసం, చర్చి ఎల్డర్స్ శిక్షణ విజయవంతంగా నిర్వహించబడాలని. చర్చి ఎల్డర్ సంతాలి అత్తగారు అనారోగ్యంతో బాధపడుతుంది మరియు ఆమె కుమారుడు అలోక్ ప్రతిరోజూ ఉదయం మూర్ఛ వ్యాధితో బాధపడుతున్నందున కుటుంబం స్వస్థత కోసం ప్రార్థించండి.

## బటిండా

### సంజీబ్ ఆనంద్ ప్రస్తుతబతి

4 గ్రామాలలో సత్సంగ్ నిర్వహించబడింది. యువత కోసం నిర్వహించిన కౌన్సెలింగ్ మరియు ఆధ్యాత్మిక శిబిరం పాల్గొన్న వారికి ఆశీర్వాదకరంగా ఉంది. మూత్రపిండాల వ్యాధి నుండి స్వస్థత పొందిన రాజా సింగ్ ఇప్పుడు చర్చి సేవకు హాజరవుతున్నాడు. పాపపు అల వాట్లు మరియు మాదకద్రవ్యాలకు బానిసైన మోని సింగ్ విముక్తి పొందాడు. చర్చి పెద్దలైన రాణి కౌర్ మరియు సత్వీర్ కౌర్ వివిధ చర్చి పరిచర్యలలో ఆసక్తిగా పాల్గొంటున్నారు.

మిషన్స్ రంగంలో పరిచర్య కోసం నిబద్ధత కలిగిన స్థానిక సువార్తికులు మరియు స్వచ్ఛంద కార్యకర్తల కొరకు. మద్యపానానికి బానిసైన కరణ్, ఇంద్రేష్ మరియు కుల్దీప్ విముక్తి కొంరకు. బైరుబా మరియు పుచో మండి గ్రామాలలో జరుగుతున్న చర్చి నిర్మాణ పనులు విజయవంతంగా పూర్తి కావాలి. మధుమేహ వ్యాధితో బాధపడుతున్న లవ్‌ప్రీత్ మరియు దురాత్మచేత పీడింపబడుతున్న రాజసింగం విముక్తి పొందాలని. అనారోగ్యంతో బాధపడుతున్న మన మిషనరీ తల్లిదండ్రులు పూర్తిగా స్వస్థత పొందాలని.

మార్చి

5

బుధవారం

ఉపవాస ప్రార్థన దినం

పుట్టిన రోజు

శ్రీమతి తంగమ్మల్ జెబరాజ్, కె. సునీల్ మాథ్యూ, ఎస్. రవికుమార్, శ్రీమతి స్టెల్లా డేవిడ్ పెరుమాల్, శంభునాథ్ నాయక్, లుబిన్ ముర్ము

# ఉత్తరాఖండ్

## బాజ్‌పూర్

### క్రిస్టియన్ ప్రకాష్ & సుమిత్ర బెన్

ఒక సీనియర్ పూజారి వినోద్ క్రీస్తును తన వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించాడు. పీడకలల కారణంగా నిద్రపోలేని సోహానీ చర్చికి వచ్చి ప్రార్థన చేసినప్పుడు ఆమెకు పూర్తి స్వస్థత లభించింది. విశ్వాసి శివరాం ప్రభుత్వంలో తహసిల్దార్ ఉద్యోగం పొందాడు. తరచుగా మూర్ఛపోయి కుప్పకూలిపోయే సుందరి, నిరంతర ప్రార్థనల కారణంగా పూర్తి స్వస్థత పొందింది.

కడుపు క్యాన్సర్‌తో బాధపడుతున్న సయున మరియు రక్త క్యాన్సర్‌తో బాధపడుతున్న సవిత స్వస్థత కోసం. గుండె చుట్టూ నీరు చేరి పనిచేయలేకపోతున్న లక్ష్మణ్ స్వస్థత పొందడానికి. మానసిక అనారోగ్యంతో బాధపడుతూ అనేక మంది గ్రామస్తులతో పోరాడుతున్న వృద్ధుడు ప్రేమ్ జోషికి స్వస్థత పొందడానికి. బహిరంగ విశ్వాసం యొక్క ఒప్పుకోలుకు సిద్ధమవుతున్న వారి ఆత్మీయ ఎదుగుదల కొరకు.

## కిచ్చా

### బిభూబా పానీ & బితిక

ఆండ్రూ మరియు అమన్ కుటుంబాలు పరిచర్యలో ఆసక్తిగా పాల్గొంటున్నారు. ప్రార్థనల ద్వారా పక్షవాతం నుండి స్వస్థత పొందిన నిషా.

సంధిపుర, పంద్ నగర్, శక్తిపర్స్ మరియు లాల్పూర్ గ్రామాలలో సువార్త కోసం ప్రభువు తెరిచిన ద్వారాలను బట్టి. మన విశ్వాసులు తమ గ్రామంలో ప్రబలంగా ఉన్న వ్యతిరేకత మధ్య కూడా, వారి క్రైస్తవ విశ్వాసంలో స్థిరంగా ఉండటానికి. కిచ్చా ఫీల్డ్‌లో మన ఆరాధన సేవను నిర్వహించడానికి ప్రభువు ఒక స్థలాన్ని ఏర్పాటు చేయడానికి. సుక్వీందర్ కుటుంబం పిల్లలతో ఆశీర్వదించబడటానికి. మన విశ్వాసులు తమ పిల్లలకు విద్యను అందించడానికి మార్గాలు మరియు వనరులను కలిగి ఉండటానికి.

## మల్ధన్‌చూర్

### శిశు పాల్ & అనిత

శేఖర్ సింగ్ మరియు ధరంపాల్ మద్య వ్యసనం నుండి విడిపించబడ్డారు. బిట్టు, దీప, అజంల్ దురాత్మ ప్రభావం నుండి విడిపించబడ్డారు. ప్రశాంత్ కుటుంబం బిడ్డతో ఆశీర్వదించబడినందుకు.

మన విశ్వాసులను అడ్డగిస్తున్న నారాయణపూర్ మరియు జ్యోతిపుర గ్రామస్తులు హృదయాలలో మార్పు కోసం. దుష్టశక్తుల బానిసత్వం నుండి సునీల మరియు సర్వేసాయి విముక్తి కోసం. బైందర్‌సింగ్ మరియు బల్దేవ్‌లు వారి మద్యపాన వ్యసనం నుండి విముక్తి కోసం. కాళిదాస్, కాండో, ప్రశాంత్, పూజ, ఇంద్రపాల్, మీనాషి, ధర్మేందర్, అనురాధ ధైర్యంగా తమ విశ్వాసాన్ని బహిరంగంగా ప్రకటించడానికి. అనురాధ మరియు మీనాక్షి సురక్షితమైన ప్రసవం కొరకు. మన మిషనరీ అనిత కిడ్నీ వ్యాధి నుండి స్వస్థత కొరకు.

మార్చి
6
గురువారం

పుట్టిన రోజు
ఎం. జేమ్స్ అరుల్ రాజ్

## దినేష్‌పూర్

### శివ కుమార్ & సుశీల మార్గ్

సువార్త ప్రకటన కోసం నాలుగు గ్రామాలలో తలుపులు తెరువబడ్డాయి. చాలా రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న సీమా ప్రార్థనలకు ప్రతిస్పందనగా స్వస్థత పొందింది. పవన్ గీత నిరంతర ప్రార్థనల కారణంగా, కాళ్ళు వంగి ఉన్న ఆమె బిడ్డ క్రమంగా స్వస్థత పొందుతోంది మరియు సరిగ్గా నడవడం ప్రారంభించింది. మా విశ్వాసి సూరజ్ తన సొంత ఇంటిని నిర్మించుకోగలిగాడు.

దాస్పురా గ్రామానికి చెందిన పరంజీత్ మూర్ఛ వ్యాధి నుండి, కేడా గ్రామానికి చెందిన విశాల్ ఫ్యాటీ లివర్ నుండి, క్యాంప్ 1 కి చెందిన ఆశిష్ కిడ్నీ వ్యాధి నుండి పూర్తి స్వస్థత కోసం. కాంపూర్‌కు చెందిన నీరజ్ కౌర్ మరియు కేడా గ్రామానికి చెందిన సువేధ దురాత్మబారి నుండి విముక్తి కోసం.

# హర్యానా

## బర్వాలా

### మింటు కుటుం & సుభ్రా బాగ్

మూడు ప్రదేశాల్లో సత్సంగ్‌లు మరియు చర్చి పెద్దలు సమావేశాలు నిర్వహించునట్లు ప్రభువు సహాం చేశారు. 17 ఏళ్ల సంజయ్ ప్రమాదంలో స్వల్ప గాయాలతో కాపాడబడ్డాడు. చాలా మంది యువకులు కయిపూర్ గ్రామంలో మరియు వార్షిక యువజన శిబిరంలో బైబిల్ స్టడీలో పాల్గొని ప్రయోజనం పొందారు. సానియన్ గ్రామానికి చెందిన పూనం ఆసుపత్రిలో చేరి చికిత్స పొందిన తర్వాత కూడా టిబితో బాధపడుతుండగా ప్రార్థనల ద్వారా స్వస్థత పొందింది.

అవయవాలు మరియు మెడలో నాడీ రుగ్మతతో బాధపడుతున్న నరేష్ స్వస్థత కోసం. మన చర్చికి కొత్తగా వచ్చిన పారి కళ్ళలో చూపు రావాలని. రక్తస్రావం మరియు మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న రాజిధాని కాలనీకి చెందిన నీలం స్వస్థత కొరకు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చేరిన జింద్ గ్రామానికి చెందిన అనిల్ స్వస్థత పొందాడు.

## రతియా

### కార్తికేయన్ & జయంతి

తన నిరంతర ప్రార్థనల ద్వారా టిబి నుండి స్వస్థత పొందిన పాప్లి. మిరానా గ్రామ చర్చి విశ్వాసులు వారి చర్చి వార్షికోత్సవాన్ని ఆనందంగా జరుపుకోగలిగారు. ప్రార్థనల ద్వారా దురాత్మ ప్రభావం నుండి విముక్తి పొందిన రేఖ. తన ఇంటి నిర్మాణం కోసం సత్పాల్ అవసరాలను తీర్చిన ప్రభువు. మహిళల ప్రార్థన సమావేశం చాలా బాగా పనిచేస్తున్నందుకు.

టిబి నుండి వరుణ్ స్వస్థత పొందాలని. రేఖ, జ్యోతి, పాప్లికి సంతానం కొరకు. 13 ఏళ్ల రాజ్‌వీర్ సింగ్ ఇంకా తన వయస్సు ప్రకారం మాట్లాడలేని స్థితిలో ఉన్నందున ప్రభువు కార్యము కొరకు. అజయ్, సత్నం మరియు పూజ వివాహాల కొరకు. శరీరం మొత్తం వాపుతో బాధపడుతున్న పషిబా స్వస్థత పొందాలని.

మార్చి
7
శుక్రవారం

పుట్టిన రోజు

ఎస్. గిల్బర్ట్ విలియం, జె. సాలోమోన్ జ్ఞానశేఖరన్, టొంగ్ ఖో లున్ కిప్‌జెన్, జాన్ అరుల్‌రాజ్, శ్రీమతి లియాన్‌బియాక్‌నెమి సింగ్

## తోషం

### అజయ్ బర్డే

సత్సంగ్ కార్యక్రమాల ద్వారా 2 గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. దేవుని కృప వలన బాల్యాస్ గ్రామంలో ఆరాధన సేవ ప్రారంభమైంది. తోషం గ్రామానికి చెందిన 7 గురు యువకులు ప్రాంతీయ బైబిల్ పరీక్షలో ఆసక్తిగా పాల్గొన్నారు. బాల్యాస్ గ్రామానికి చెందిన కృష్ణన్ ప్రమాదం నుండి రక్షించబడ్డాడు.

లక్ష్మి సోదరుడు, మద్యానికి బానిసై, తన కుటుంబ సభ్యులను నిరంతరం వేధిస్తున్నందున పశ్చాత్తాపపడి రక్షణ పొందాలని. జగదీష్, ప్రతాప్, పాప్లి కుటుంబాలు చర్చికి రావడం కొనసాగించాలని. నేహా సురక్షిత ప్రసవం కొరకు. జీసస్ ఫిల్మ్ ప్రదర్శన కొరకు. సోల్ విన్నర్స్ శిబిరం విజయవంతంగా నిర్వహించబడాలని.

# రాజస్థాన్

## ఖజువాలా (కొత్త)

### వి. కుమార్ & పట్రిసియా

8 కెడి కాలనీలో సువార్తను ప్రకటించడానికి తమ గృహాన్ని ఇచ్చిన క్రైస్తవ కుటుంబాన్ని బట్టి. మాయాదేవి కాలనీ చెందిన కుటుంబం ఈ కూడికకు హాజరై మిషనరీలను తమ కాలనీలో సువార్త ప్రకటించడానికి ఆహ్వానించారు. ప్రార్థనల ద్వారా గుర్విన్దీర్ సింగ్ గుండెలో సమస్య నుండి స్వస్థత పొందాడు. ఆరాధన కొరకు తమ గృహాన్ని తెరిచి అనేకులకు ప్రభువు సువార్తను అందించడానికి సహాయపడుతున్న కుటుంబాన్ని బట్టి స్తుతించండి.

27 కెడి కాలనీకి చెందిన గురుదేవ్ సింగ్ కాలేయ సమస్య నుండి స్వస్థత పొందాలని. మానసికరుగ్మతతో బాధపడుతూ బయట తిరుగుతున్న సుక్‌ప్రీత్ కోసం. పూజ తన తల్లిదండ్రుల నుండి ఎటువంటి ఆంక్షలు లేకుండా తన విద్యను కొనసాగించాలని. ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమయ్యే మన విశ్వాసి పిల్లలు ప్రభుత్వ రంగాలలో నియమించబడాలని. మన యువత మద్యపానం మరియు మాదకద్రవ్య వ్యసనాలలో చిక్కుకోకుండునట్లు.

## టప్పుకార

### డేనియల్ మార్వెల్ రాజ్ & జెబసిలి, రాజమ్మల్ జాన్సన్

గృహ కొరతతో ఇబ్బంది పడుతున్న సునీతకు సొంత ఇల్లు కొనుక్కోవడానికి అవకాశం కల్పించినందుకు. ప్రార్థనల ద్వారా మద్యం మరియు మాదకద్రవ్యాల వ్యసనం నుండి విముక్తి పొందిన తేజ్‌బాయి మరియు అతని కుటుంబ సభ్యులు ఇప్పుడు చర్చికి హాజరవుతూ మా పరిచర్యకు మద్దతుదారులుగా మారుతున్నారు. తన దుకాణం నుండి తన మొదటి ఆదాయాన్ని ప్రభువుకు ఇస్తానని వాగ్దానం చేసిన జగిందర్ దేవుని సహాయంతో తన వాగ్దానాన్ని నెరవేర్చాడు.

మద్యానికి బానిసై తన కుటుంబాన్నినిరంతరం బాధిస్తున్న అజిత్ మారుమనస్సు కొరకు. హర్జిత్ కు విశ్వాసియైన జీవిత భాగస్వామి కొరకు. విజయ్ కేంద్ర ప్రభుత్వ పరీక్షలకు సిద్ధమవుతుండగా మంచి స్కోరు సాధించాలని. ఈ ప్రాంతంలో చర్చి నిర్మాణం కోసం తగిన భూమిని సేకరించునట్లు.

మార్చి
8
శనివారం

పుట్టిన రోజు
హామియేల్ లిమ్మా, రాణి ఉరన్స్

# ఉత్తర ప్రదేశ్

## సికంద్రా

### పాచియా భాయ్ & సవితా బెన్

4 ప్రదేశాలలో విశ్వాసుల కోసం నిర్వహించిన ఆరోగ్య మరియు పరిశుభ్రత సమావేశాలను బట్టి. హింసల మధ్య విశ్వాసులు తమ విశ్వాసంలో తారు. ఈ చలికాలంలో విశ్వాసులందరిపై ప్రభువు రక్షణను బట్టి. విషపూరితమైన కీటకాల కాటు నుండి స్వస్థత పొందిన కమలేష్‌ను బట్టి.

సాలెంపూర్, ఇంగ్వారా మరియు నందు గ్రామాలలో కొత్త ఆరాధన సమూహాల ఏర్పాటు కొరకు. పుర్బె, రాజ్‌పూర్ మరియు నినోక్రా గ్రామాలలో రాత్రి సమావేశాలు తిరిగి ప్రారంభించబడాలని. మన విశ్వాసులు ధైర్యంగా ఉండటానికి మరియు హింసల మధ్య తమ విశ్వాసాన్ని కాపాడుకోవడానికి. హిమాన్షు, భరత్ మరియు వారి లాంటి మరికొందరు అన్ని గందరగోళాల నుండి విముక్తి పొందాలని. రాబోయే సోల్ విన్నర్స్ శిక్షణ మరియు ఔట్రీచ్ పరిచర్య ఫలవంతంగా జరగడానికి.

## మన మహిళల కోసం ఒక ప్రార్థన చేద్దాం!

స్త్రీలు దేవుని అద్భుతమైన సృష్టి, వేడుకలకు అర్హులు, అయినప్పటికీ మన దేశంలో అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారు. వీటిలో అసమాన వేతనం (పురుషులు సంపాదించే ప్రతి 100 రూపాయలకు 40 రూపాయలు సంపాదించడం), జాతి అన్యాయం, లింగ ఆధారిత హింస, సరి పోని ఆరోగ్య సంరక్షణ మరియు పరిమిత విద్య (మహిళలకు 65.46% – పురుషులకు 80.88%) ఉన్నాయి. ఇతర సమస్యలలో మానవ అక్రమ రవాణా (రోజుకు కనీసం 3 గురు మహిళలు), ఆన్‌లైన్ వేధింపులు, గృహ హింస (38%), గర్భస్రావాలు, స్త్రీ శిశుహత్య, వరకట్నం, బాల్య వివాహాలు మరియు తక్కువ కుటుంబ స్థితి ఉన్నాయి. డిసెంబర్ 2024 నాటికి భారతదేశంలో 707 మిలియన్ల మంది మహిళలు ఉన్నారు.

## ప్రార్థించండి.

1. మరింతమంది మహిళా నాయకులు పెరగాలని మనం ప్రార్థిద్దాం.
2. పని-జీవితం సమతుల్యత కోసం సౌకర్యవంతమైన పని ఏర్పాట్లు.
3. కుటుంబాలు మరియు సమాజంలో మహిళలు విలువైనవారుగా గౌరవించబడాలి.
4. కెరీర్ విజయం కోసం ఆరోగ్యకరమైన పని-జీవిత సమతుల్యతకు మద్దతు ఇచ్చే విధానాలు.
5. ఇంట్లో మరియు సమాజంలో మహిళల రక్షణ మరియు అన్ని రంగాలలో విజయం సాధించాలి.
6. ఎఫ్ఎంపిబిలో 436 మంది వివాహిత మహిళా మిషనరీలు, 36 మంది అవివాహిత మహిళలు మరియు 15 మంది ఒంటరి మహిళల రక్షణ, ఆరోగ్యం మరియు దైవిక కాపుదల కొరకు.

**మార్చి**

**9**

ఆదివారం

## పుట్టిన రోజు

శ్రీమతి వసంతి స్టెల్లా ఇమ్మానుయేల్, పి. డేవిడ్, శ్రీమతి ప్రవతి మణి వినోద్ కుమార్, శ్రీమతి పొన్నుథై జ్ఞానసుందరి ఆర్థర్

## హసేరన్

### సురేష్ మాల్టో & ప్రేమలత

కామెర్లు మరియు తక్కువ శరీరంలో రక్తం తక్కువగా ఉన్న పరిస్థితి నుండి సంధ్యకు లభించిన స్వస్థతను బట్టి. టెర్రస్ నుండి జారిపడి పడిపోయిన ఆయుష్ మనవడు రాకేష్‌ను ప్రభువు అద్భుతంగా రక్షించాడు. చేప ఎముక గొంతులో ఇరుక్కుపోయి గాయపడిన రాగిప్నాథ్ ప్రార్థనలకు ప్రతిస్పందనగా స్వస్థత పొందాడు. అనురాగ్ మురుగునీటిలో చిక్కుకున్నట్లు ప్రజలు గమనించి స్పందించి త్వరగా అతని ప్రాణాలను కాపాడారు.

జోగి ప్రజా సమూహాన్ని నిరంతరం వ్యతిరేకిస్తున్న సర్దార్ రామకృష్ణన్ చర్చికి వెళ్లకుండా మన విశ్వాసులను అడ్డగిస్తున్నందుకు ప్రభువు అతని హృదయాన్ని మార్చునట్లు. రాత్రిళ్ళు నిద్రపోలేకపోతున్న సర్వేష్ కొరకు. మన విశ్వాసి రాంపెట్టి యాదవ్ కుమార్తె ఆర్తికి క్రైస్తవ జీవిత భాగస్వామి కొరకు. విడిచివెళ్ళిన రాంకుమార్ భార్య పశ్చాత్తాపం చెంది తిరిగి వచ్చునట్లు. స్థానిక పరిపాలన నుండి పత్రాలు పొందినప్పటికీ, రాంకిషోర్ మరియు సుతేందర్ ఇళ్ళు నిర్మించకుండా నిరోధించే అటవీ అధికారుల హృదయాలలో మార్పు కొరకు మరియు అవసరమైన అనుమతుల కొరకు.

## బస్తీ

### జె శ్రీనివాసన్ & షీబా జి చంద్ర

35 మంది యువకులు 2 రోజుల యువజన శిబిరంలో పాల్గొని ప్రయోజనం పొందారు. ఈ తీవ్రమైన చలికాలంలో విశ్వాసులు మరియు మిషనరీలపై ప్రభువు రక్షణను బట్టి. బెంగళూరులో జరిగిన మహిళా సమావేశంలో ఉత్తరప్రదేశ్‌లోని పరిచర్య గురించి మా మిషనరీ పంచుకున్నప్పుడు, చాలామంది పరిచర్య కోసం తీవ్రంగా ప్రార్థించారు.

మానసికంగా ప్రభావితమైన 18 ఏళ్ల సుధ మరియు కరుణామ ప్రభువు దయతో స్వస్థత పొందాలని. మన విశ్వాసి దీప తండ్రి పబ్లు మద్యపాన వ్యసనం నుండి విముక్తి పొందాలని. అమరావతి కంటి వ్యాధి నుండి స్వస్థత పొందాలని. పోలీసులు అరెస్టు చేసిన మన మాజీ స్థానిక సువార్తికుడు హరిహర్ యాదవ్ మరియు మరో 5 మందిని ప్రభువు అద్భుతంగా విడిపించాలని. క్రమం తప్పకుండా చర్చికి హాజరవుతున్న యువతకు మంచి ఉద్యోగ అవకాశాలను ప్రభువు అందించాలని.

## మార్చి 10
సోమవారం

### పుట్టిన రోజు

సెల్వర్ కుమార్ ఆర్. (జోసఫ్ విల్సన్),
శ్రీమతి ప్రామిల సొరెన్, శ్రీమతి షర్మిల సతీష్

## భర్తాన

### రాజన్ & జెబమలర్

రోహిత్, మీరా మరియు అనిల్ సాతాను బంధనాల నుండి విముక్తి పొందారు. మాట్లాడలేని 7 ఏళ్ల ధనరాజ్ ప్రార్థన తర్వాత మాట్లాడగులగుతున్నాడు. అధిక రక్తస్రావంతో బాధపడుతున్న సోను భార్య ఆశా విశ్వాసంతో ప్రార్థించినప్పుడు స్వస్థత పొందింది.

సుమ్రుతి మమత మరియు ప్రదీప్ తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకోవాలని. వేమ్ఘనా చర్చిపై కొనసాగుతున్న కేసులో విశ్వాసులకు అనుకూలమైన తీర్పు కోసం. స్థానిక సువార్తికుడు శ్యాంసుందర్‌పై పెట్టిన తప్పుడు కేసుకు ఆధారాలు లేకపోవడంతో విడుదలగునట్లు. సాతాను బానిసత్వంతో బాధపడుతున్న రవీందర్ మరియు నడవలేని విజయగర్ స్వస్థత పొందాలని కోరుతూ.

## ఘటంపూర్

### జంఖోలున్ తౌతాంగ్ & నైథియాంచింగ్ తౌతాంగ్

రెండు సంవత్సరాలుగా మూసివేయబడిన ఘటంపూర్ చర్చిని శుభ్రం చేసి, తిరిగి తెరిచారు మరియు స్థానిక పోలీసుల సహాయంతో ఆరాధన సేవ ప్రారంభించబడింది. అన్ని చర్చిలలో ఆరాధన సేవలు స్థానిక పోలీసుల అనుమతితో నిర్వహించబడుతున్నాయి. గతంలో చర్చిని ద్వేషించే సునీత అల్లుడు ఇప్పుడు తన జీవితంలో క్రీస్తును అంగీకరించి ఆరాధన సేవకు వస్తున్నాడు.

ఘటంపూర్ చర్చిలో ఆరాధన సురక్షితంగా మరియు జాగ్రత్తగా నిర్వహించడం కోసం. పోలీసు శాఖ ప్రోటోకాల్‌ను కఠినతరం చేయడం వల్ల చర్చి సేవకు రావడానికి భయపడే కొంతమంది విశ్వాసుల కొరకు. స్థానిక వ్యతిరేక పరిస్థితులలో కూడా చర్చికి క్రమంగా వస్తూ ప్రభువును ఆరాధిస్తున్న కుటుంబాలను దేవుడు ఆశీర్వదించునట్లు.

## జలౌన్ (సిర్సకలార్)

### రాకేష్ రతిలాల్ గవిత్ & ఇర్గార్ రేష్మా మారుతి

ఒక కొత్త ప్రార్థనా బృందం ప్రారంభించబడింది మరియు ఒక ఇంట్లో మరొక కొత్త ప్రార్థనా బృందం పనిచేస్తోంది. ఉమ్రి గ్రామంలో ఒక కుటుంబం విశ్వాసంలోకి వచ్చింది. రాంపూర్ ఉప ఫీల్డ్‌లో పరిచర్య ఫలవంతంగా జరుగుతోంది.

ధిక్కర్ గ్రామానికి చెందిన రాంగంధ్ పక్షవాతం నుండి స్వస్థత పొందాలని. సంతానంలేని దినేష్-హేమలత కుటుంబం కొరకు. టిబితో బాధపడుతున్న గాంధీబెన్ స్వస్థత కొరకు. కునియాపుర, ధుషిపుర మరియు జగంపూర్ గ్రామాలలో పరిచర్య కోసం ద్వారాలు తెరువబడునట్లు. జ్వరంతో బాధపడుతున్న జాన్వి స్వస్థత కొరకు.

మార్చి
11
మంగళవారం

పుట్టిన రోజు

సి. అసిర్ సెల్వరాజ్, ప్రవీణ్ దాస్, సతీకాంత పరిచ్ఛా

# మధ్యప్రదేశ్

## ఖర్గోన్

### బినిత్ ప్రసాద్ బర్ధన్ & అమోజిత బినిత్

వ్యతిరేకతల మధ్య కూడా జలాల్బని, సిప్తాన్, సైక్కడ, రాంపుర, నైగోట్ మరియు శారదాపూర్ గ్రామాలలో సువార్త కరపత్రాలు అందించబడ్డాయి. సువార్త పట్ల ప్రజలు అనుకూలంగా ఉన్నారు. సోల్ విన్నర్స్ శిక్షణలో 35 మంది మహిళలు పాల్గొన్నారు.

సిలోడియా గ్రామానికి చెందిన అనిత దురాత్మ నుండి విడుదల కొరకు. చిన్నప్పటి నుండే మాట్లాడే సామర్థ్యాన్ని పూర్తిగా పొందుకొనని అమృత అనే అమ్మాయి కొరకు. బార్గా నాయక్ చేతులు మరియు కాళ్ళపై తరచుగా వస్తున్న పుండ్ల నుండి స్వస్థత కొరకు. కరాడియా గ్రామంలో సువార్తను తీవ్రంగా వ్యతిరేకించే వారి పశ్చాత్తాపం కోసం. నాగ్వా గ్రామంలో నిలిపివేయబడిన ప్రార్థన సమావేశం కోసం పునప్రారంభించబడాలి.

## చిరియా

### మహేంద్రన్ & పుష్పం

తన భూమిని తాకట్టు పెట్టిన కరియాబుత బకాయిలు చెల్లించిన తర్వాత కూడా తన భూమిని తిరిగి పొందలేకపోయినందున విశ్వాసులందరు కలిసి ప్రార్థించగా ప్రభువు దానిని తిరిగి అతనికి అందించారు. వ్యవసాయం కోసం భూమిని సాగు చేయడానికి తగినంత నీటి వనరు లేనప్పుడు, సల్పాల్ కుటుంబం ప్రభువును ప్రార్థించగా కేవలం 15 అడుగుల లోతులో అద్భుతమైన నీటి వనరును కనుగొనడానికి ఒక కొత్త బావిని తవ్వారు. నివసించడానికి ఇల్లు కనుగొనడానికి కష్టపడిన రేఖ ప్రభువు ప్రార్థించగా, ప్రభువు ఆమెకు ప్రభుత్వ పథకం ద్వారా ఒక ఇంటిని అందించాడు.

సువార్త ప్రకటించబడిన దౌలత్‌పూర్ ప్రాంతంలో ప్రభువు శక్తివంతంగా పనిచేయాలని. తమ గ్రామంలో సువార్త ప్రకటనను వ్యతిరేకించే రావ్‌రామ్స్ గ్రామ ప్రజల కొరకు. దురాత్మ బానిసత్వం నుండి సాధన విముక్తి పొందాలని. చంకలలో పుండ్లు పడి, పని చేయలేని స్థితిలో ఉన్న సోనిబాయి స్వస్థత కొరకు.

మార్చి
12
బుధవారం
ఉపవాస ప్రార్థన దినం

పుట్టిన రోజు
శ్రీమతి షైనీ కిన్‌స్లే, లెత్‌ఖోజిన్ మతె

# అస్సాం

## గోహ్పూర్

### నాథన్ కుమార్ బేబర్టా & నిరుపమ నాథన్

విశ్వాసుల సమావేశాలు 2 గ్రామాలలో నిర్వహించబడ్డాయి మరియు ఒక కొత్త గ్రామంలో రాత్రి సమావేశం నిర్వహించబడింది. అనితకు సురక్షితమైన ప్రసవాన్ని ప్రభువు దయచేశాడు. ఫాలోఅప్ పరిచర్యలు 7 గ్రామాలలో నిర్వహించబడ్డాయి మరియు దేవుని వాక్యంతో కొత్త పరిచయాలు ప్రోత్సహించబడ్డాయి.

3 కొత్త గ్రామాలలో త్వరలో చర్చిలు నిర్మించబడాలని. సువార్తపై ఆసక్తి చూపే నోబీన్ తన విశ్వాసంలో పెరగాలని. థైరాయిడ్ సమస్యతో బాధపడుతున్న మా మిషనరీ భార్య నిరుపమా శస్త్రచికిత్స అవసరం లేకుండా కోలుకోవాలని. ప్రభువు మా స్వచ్ఛంద మిషన్ కార్మికులను శక్తివంతంగా ఉపయోగించుకోవాలని. రోమన్ పెహు , మహేష్ బద్రి, మోనురామ్. పెహు, సీల కాంత వారి పొలాల్లో పచ్చిమిర్చి పంట మంచి దిగుబడి కొరకు

# బీహార్ / తూర్పు గంగా ప్రాంతం

## రాణిగంజ్

### ఎం. అనంతన్ & నిషా

రైక్కా , సిమ్మా, సిక్కి గ్రామాలలో నిర్వహించిన ఫాలోఅప్ పరిచర్యను బట్టి. రక్కా గ్రామానికి చెందిన సత్యదేవ్ ఋషి అనారోగ్యంతో బాధపడుతుండగా ప్రార్థన చేసినప్పుడు స్వస్థత పొందాడు.

మున్నీదేవి మరియు మందర ఋషి స్వస్థత కోసం మరియు వారి ద్వారా సిమ్మ గ్రామంలో కొత్త ఆరాధన బృందం ఏర్పాటు కావాలని. కొత్త గ్రామాలలో ఏర్పడిన కొత్త పరిచయాల కోసం, విశ్వాసంలో పెరగాలని మరియు వారు తమ నివాస స్థలాలలో పరిచర్య చేయాలని.

## తూర్పు గంగా ప్రాంతం

### బాబు పుష్పరాజ్ & రాచెల్ జాయిస్

రక్కా , సిమ్మా, సిక్కి , పక్కాషి గ్రామాలలో ఫాలో అప్ మినిస్ట్రీని సమర్థవంతంగా నిర్వహించడం కోసం. కేర గ్రామంలో కొత్త ఆరాధన బృందం ప్రారంభమైంది. ఫతేపూర్, రాంతుంగ, బెంగాల్‌పరి మరియు మహత్‌పూర్ ప్రాంతాల్లో స్కిట్స్ ద్వారా సువార్త ప్రకటించబడింది. సుగర్సాలో సువార్త ప్రకటించబడింది.

కొత్తగా ప్రభువును అంగీకరించిన మున్నీదేవి కొరకు. సువార్తకు తలుపు తెరిచిన రాజ్‌వంశీ ప్రజా సమూహానికి పరిచర్య చేయడానికి నిబద్ధత కలిగిన స్థానిక సువార్తికుల కోసం. త్రివేణి గ్రామంలో పరిచర్య చేయడానికి నిబద్ధత కలిగిన నీరజ్‌ను ప్రభువు ఉపయోగించుకోవాలని. మిర్సా, రతన్సా, ధంకాల మరియు భిల్లువా గ్రామాలలో ఫాలోఅప్ పరిచర్య కొరకు. సకర్సా గ్రామంలో వైద్య శిబిరం ద్వారా సువార్తను పంచుకోవడానికి సరైన అవకాశం కోసం.

మార్చి
**13**
గురువారం

పుట్టిన రోజు

కె. హుతోయ్ అఛుమి, జె. యేసుప్రకాష్

# జార్ఖండ్

## జామా మహరో హాస్టల్

### మున్నా మొహిందీయార్ & సుమితాదాస్

తుంబర్నంత్, తుథలి మరియు దొమ్నాడి గ్రామాలలో కొత్త ఆరాధన కేంద్రాలు స్థాపించబడ్డాయి. రెండు ప్రదేశాలలో సంఘాలకు సోల్ విన్నర్స్ శిక్షణ నిర్వహించబడింది. 4 ప్రదేశాలలో ఔట్రీచ్ పరిచర్య ఫలవంతంగా నిర్వహించబడింది.

సోల్ విన్నర్స్ శిక్షణ శిబిరానికి హాజరైన చర్చి పెద్దలు మరియు విశ్వాసులు సువార్తను పంచుకోవడం ద్వారా తమ తోటి గ్రామస్తుల ను క్రీస్తు వైపు నడిపించడంలో విశ్వాసులుగా ఉండటానికి తీసుకున్న నిబద్ధత కోసం. పని కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళే విశ్వాసులు ప్రభువుకు విశ్వాసపాత్రంగా ఉండటానికి. పక్షవాతంతో బాధపడుతున్న సోరన్ రంజాన్ వైద్యం కోసం. అనిద్ ముర్ము, సోనోమి హెమ్రోమ్ మరియు గణేష్ మరాండి మూర్ఛ నుండి స్వస్థత పొందాలని. నిరాశతో బాధపడుతున్న పటేల్ హెమ్రోమ్ కొరకు.

## లాల్మాటియా

### అమరేంథిరన్ & గౌరమ్మ

కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. దురాత్మబారి నుండి విముక్తి పొందిన జెస్సికా. ఆసుపత్రులలోని రోగులను సందర్శించడానికి మరియు దేవుని వాక్యాన్ని పంచుకోవడానికి ప్రభువు మాకు అవకాశం ఇచ్చాడు. పొల్గి, దేవ్ నారాయణ్ మరియు నిర్మల చాలా కాలం అనారోగ్యంతో ఉన్న తర్వాత వారి ప్రార్థనల ద్వారా పొందిన పూర్తి స్వస్థతను బట్టి.

క్రీస్తుపై తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకోవడానికి సిద్ధమవుతున్న విశ్వాసుల కొరకు, తలబాబు పొల్గోమి గ్రామానికి చెందిన బెస్తి, కదరా గ్రామానికి చెందిన ప్రియా హన్స్డక్ మరియు థల్గలి గ్రామానికి చెందిన తలబాబు మరణించగా గ్రామస్తులు విశ్వాసులను వారి క్రైస్తవ విశ్వాసాన్ని విడిచిపెట్టమని బలవంతం చేస్తున్న పరిస్థితుల్లో విశ్వాసులు స్థిరంగా తమ విశ్వాసంలో నిలబడునట్లు. క్యాన్సర్తో బాధపడుతున్న సలోమి కొరకు. కాలేయంలో ద్రవం పేరుకుపోవడంతో బాధపడుతున్న తలబతి ముర్ము కొరకు.

## అమలగాచి

### గజెన్ చంప్రమరీ & రోషిలా మోచహరి

దలైపురి గ్రామంలో రాత్రి సమావేశం ఘనంగా జరిగింది. దాదాపు 350 మంది ఈ సమావేశానికి హాజరై దేవుని వాక్యాన్ని విన్నారు. తప్పుడు మార్గంలో మా ప్రయాణం దేవుని కృపతో కొత్త గ్రామంలో సువార్తను పంచుకునేలా చేసింది.

బాగర్పూర్ మరియు దలైపూర్లలో ప్రకటించబడిన సువార్తకు గ్రామస్తులు స్పందించునటుల్లు. సంబహరిల్ గ్రామంలో ఏర్పాటు చేయబోయే కొత్త ఆరాధన సమూహం విజయవంతం కావడానికి. గ్రామ ప్రజల ఇళ్లను సందర్శించడం ద్వారా సువార్తను పంచుకునే స్థిరపడిన విధానాన్ని నిరోధించే కొన్ని మత సమూహాల కోసం. చర్చి పెద్దలు మరియు స్థానిక సువార్తికులు తమ సంఘాన్ని ఫలవంతమైన మరియు ఆధ్యాత్మిక మార్గాల్లో నడిపించగలగడానికి.

మార్చి
14
శుక్రవారం

### పుట్టిన రోజు

శ్రీమతి ఎలిజబెత్ డేవిడ్, ఎ. వ్యాసుబాబు, శ్రీమతి వుంగ్ తియాన్‌చింగ్ తాగ్, శ్రీమతి బిరారి రీటాబెన్

## హన్స్‌దిహా

### పి. సెంథిల్‌కుమార్ & ముత్తుసెల్వి

అనారోగ్యంతో మరణశయ్యపై ఉన్న లూసియా చర్చి పెద్ద హెప్నా విశ్వాసుల ప్రార్థనల ఫలితంగా అద్భుతంగా కోలుకున్నాడు. మన సుబ్బరం చర్చి పెద్దను చంపాలనుకున్న శత్రువుల ప్రణాళికలను ప్రభువు భగ్నం చేశాడు. మనోజ్ మూర్ఛ వ్యాధి నుండి అద్భుతంగా స్వస్థత పొందడంతో, అతని కుటుంబం ఇప్పుడు వారి జీవితాల్లో క్రీస్తును అంగీకరించింది.

రాబోయే మూడు రోజుల మేళా విజయవంతంగా జరగాలని. బోర్డింగ్ సౌకర్యాలు, ఆహారం మరియు టాయిలెట్ సౌకర్యాలు, పిల్లలు మరియు యువత సెషన్లు, పాటల బృందం మరియు దేవుని వాక్య బోధకుల కోసం ఏర్పాట్లు బాగా చేయబడునట్లు. గృహ సందర్శనలు క్రమం తప్పకుండా జరిగే అక్కవాన, దబాయి మరియు కమునియా గ్రామాలకు దేవుని దయ ద్వారా ఆరాధన సమూహాలను స్థాపించడానికి.

## బెతేల్ బాయ్స్ హాస్టల్ - క్రైరబాని

### మనోజ్ కుమార్ పాణి & సంథాని పాణి

హాస్టల్ విద్యార్థులు రిట్రీట్‌లో ఆసక్తిగా పాల్గొన్నారు మరియు వారికి ఆధ్యాత్మిక సలహాలు ఇవ్వబడ్డాయి. నిర్వహించిన ఒకరోజు పిల్లల రిట్రీట్ దీవెనకరంగా జరిగింది. గత 20 రోజులుగా టైఫాయిడ్‌తో బాధపడుతున్న రూబెన్ ముర్ము ప్రార్థనలకు ప్రతిస్పందనగా స్వస్థత పొందారు. అజయ్ సోరెన్ మరియు కిషోన్ సోరెన్‌లు చెవిలో ఇన్‌ఫెక్షన్ నుండి స్వస్థత పొందారు.

తమ కళాశాలలో చివరి పరీక్షలు రాస్తున్న బర్నబాస్ మరియు జరేషులపై దైవిక జ్ఞానం కోసం. పునరావృతమయ్యే నీటి కొరత సమస్య మరియు లోపభూయిష్ట జనరేటర్ సమస్యకు పరిష్కారం కనుగొనడానికి. కళాశాల హాస్టళ్లలో నివసిస్తున్న మా విద్యార్థులు ఇతరుల ముందు క్రీస్తుకు సాక్షులుగా ఉండటానికి. కాలు వాపు నుండి విలియం టుడు, మూర్ఛ నుండి డేనియల్ సోరెన్ మరియు బెస్రా, వారి అనారోగ్యం నుండి శైలేష్ మరియు జేమ్స్ మరాండి మరియు ఫంగల్ ఇన్ఫెక్షన్ నుండి సైమన్ బాస్కి స్వస్థత కోసం. మా హాస్టల్ సిబ్బందికి మంచి ఆరోగ్యం మరియు జ్ఞానం కొరకు. పిల్లలను జాగ్రత్తగా చూసుకోవడానికి నిబద్ధత కలిగిన వార్డెన్ అవసరత కోసం.

## మార్చి 15
శనివారం

### పుట్టిన రోజు

శ్రీమతి అరణ కింగ్లే, ఎన్. స్టాలిన్ జీవ, శ్రీమతి పరంజ్యోతి లుసినా సుబ్రమణ్యన్, శ్రీమతి ఏంజెలిన్ వసంతి ఎలంగోవన్, హిజం కెనెడి సింగ్, ఎస్. రాజన్, షైలా హన్స్డక్

## భగయ్యు

### పి. జెబకుమార్ & పొంలత జె

ప్రార్థనల ద్వారా సాతాను బానిసత్వం నుండి పూర్తి విముక్తి పొందిన సర్గుణ్. చల్లని శీతాకాలంలో మన విశ్వాసులు మరియు మిషనరీలపై ప్రభువు రక్షణను బట్టి. తన ద్విచక్ర వాహనం నుండి ప్రమాదవశాత్తు పడిపోయినప్పుడు మన మిషనరీ జెబకుమార్ పొందిన అద్భుతమైన రక్షణను బట్టి.

తలలో కణితితో బాధపడుతూ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్న రెండేళ్ల ఎస్తేర్ స్వస్థత పొందాలని మరియు వైద్య ఖర్చులు తీర్చబడాలని. డోలాత్పూర్ గ్రామానికి చెందిన బజరంగి సువార్తపై ఆసక్తి చూపుతూ, క్రీస్తుపై విశ్వాసముంచునట్లు. కాన్పూర్, శ్రీపూర్, పతర్గని, నాడి మరియు కుమార్డో గ్రామాలలో ఆరాధన సమూహాలు ప్రారంభించబడాలని. మసూరియా గ్రామంలో చర్చిని నిర్మించడానికి తీసుకున్న ప్రయత్నాలను ప్రభువు ఆశీర్వదించాలని. మన విశ్వాసి తల్లిదండ్రులు మరియు వారి చిన్న పిల్లలు పవిత్ర వివాహం యొక్క ప్రాముఖ్యతను గ్రహించి పవిత్ర జీవనానికి తమను తాము అంకితం చేసుకోవాలని. సువార్తను వ్యతిరేకించే మునిలాల్, దోమా, జెగదీష్, శంకర్, చోటేలాల్ మరియు మధు ఒరవన్ పశ్చాత్తాపం కోసం.

## లిట్టిపాడ

### ఎబెనెజర్ శామ్యూల్ & మేబెల్

5 కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. మన రోహంగట్ చర్చి పెద్ద సక్కల్బాయి భార్య ప్రసవ సమయంలో దేవుని కాపుదలను బట్టి. నిరాశతో బాధపడుతూ తన కుటుంబాన్ని వేదనకు గురిచేస్తున్న మున్ని మారండి ఇప్పుడు ప్రార్థనల ద్వారా స్వస్థత పొందాడు మరియు అతని కుటుంబంతో సామరస్యంగా జీవిస్తున్నాడు.

బిలీవర్స్ క్యాంప్, బైబిల్ స్టడీ గ్రూపులు మరియు చర్చి ఎల్డర్స్ ట్రైనింగ్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించడానికి. మా కడడోలా చర్చి పెద్ద భార్య సురక్షిత ప్రసవం కొరకు. ప్రణాళికాబద్ధమైన బిలీవర్స్ మేళా ఎటువంటి అడ్డంకులు లేకుండా నిర్వహించడానికి. జగేశ్వర్, సంపూర్, సహెల్ మరియు ఠాగరంగి కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడటానికి మరియు పరిచర్య ఫలితంగా జరుగుతూ చర్చిలు స్థాపించబడటానికి.

మార్చి
16
ఆదివారం

పుట్టిన రోజు

యాక్టో ఛోపి, శ్రీమతి అనిమోల్ జాన్ కుమార్, శ్రీమతి ఆగ్నేస్ ఎబినేజర్ ఎడ్వర్డ్, శ్రీమతి షెఫాలి హన్స్డా

## తీన్‌పహాడ్

### నెహెమ్యా & అనామిక

పురుషుల విశ్వాసంలో వృద్ధి చెందడానికి సహాయపడే లక్ష్యంతో పురుషుల సహవాసం ప్రారంభించబడింది. పని కోసం హైదరాబాద్‌కు వెళ్లిన చ్ఛతాలాల్ అనారోగ్యంతో బాధపడుతుండగా ప్రార్థనల ద్వారా స్వస్థత పొందాడు. యువజన సహవాస బృందం ప్రయత్నాల ద్వారా యువ బాల ంరు మరియు బాలికలు పొరుగు రాష్ట్రమైన పశ్చిమ బెంగాల్‌కు వెళ్లి సువార్తను పంచుకున్నారు.

తన తండ్రి మరణం తరువాత చర్చికి రావడానికి ఆసక్తి కోల్పోయిన రాందేవ్ ముండా తిరిగి చర్చికి రావాలని. ఇద్దరు నవజాత శిశువులను కోల్పోయిన తర్వాత కృంగిపోయిన టీను దైవిక ఓదార్పును పొంది కోలుకోవాలని. మిథిలేష్ దొప్ప, గుడువా ముండా, జూలై కుమారి, నిరంజన్ దొప్ప మరియు మండల్ ముండా వారి విశ్వాసంలో ఎదగాలని. ప్రభుత్వానికి తమ భూములను అప్పుగా ఇచ్చిన విశ్వాసులు వారికి న్యాయంగా రావాల్సిన ప్రయోజనాలను పొందాలని.

# పశ్చిమ బెంగాల్

## సామ్సి

### దీపరత్న & మిథిలేష్

ఫిల్డ్ పరిచర్య, ఔట్రీచ్ పరిచర్య మరియు రాత్రి సమావేశాలు అడ్డంకులు లేకుండా నిర్వహించగల్గినందుకు. గుషాహ్ గ్రామంలో కొత్త ఆదివారం ఆరాధన ప్రారంభించబడింది. దక్షిణ్ సాగర్ చర్చి నిర్మాణం పూర్తి చేయబడింది. ధలు హన్స్డా భార్య తన మద్యపాన అలవాటు నుండి విముక్తి పొందింది.

సువార్త ప్రకటన పరిచర్యలో చర్చి పెద్దల కుటుంబాలు మరియు స్థానిక సువార్తికుల కుటుంబాలు ఉత్సాహంగా పాల్గొనడం కోసం. జితల్‌పూర్ మరియు బాజిత్‌పూర్ గ్రామాలలో తాత్కాలిక చర్చి నిర్మించబడునట్లు. గుషాహ్ గ్రామానికి చెందిన నారాయణ్ ముర్ము, చోటే ముర్ము, దుర్గా ముర్ము, పెట్టా ముర్ము, ముఖేష్ ముర్ము, అనిల్ కిస్కు, బాబుజీ కిస్కు మరియు మానిక్ ముర్ము మరియు ఓడంపుగరి గ్రామానికి చెందిన మగలు హన్స్డా రక్షణ కోసం. సువార్తను వ్యతిరేకించే ఠాగూర్ కిస్కు , మిథున్ హన్స్డా, లాలు సోరెన్, సునీల్ కిస్కు మరియు మంజు కిస్కు మారుమనస్సు కొరకు.

మార్చి
17
సోమవారం

**పుట్టిన రోజు**

ఎ. సెల్వరాజ్, శ్రీమతి సవిత దేవి ఆశీష్ కుమార్

## పకువాహట్

### రామకృష్ణ & అంజలి దేవి బంటుమిల్లి

ప్రార్థనల ద్వారా కోమలి హంస్దా మూర్ఛ వ్యాధి నుండి స్వస్థత పొందినందుకు. ప్రిస్టి ముర్ము మరియు అస్తముని వారి విద్యను కొనసాగించగలగుతున్నారు. గర్భస్రావం కారణంగా అనారోగ్యానికి గురైన కల్పన కోలుకుంది మరియు ప్రార్థనల ద్వారా పూర్తిగా స్వస్థత పొందింది. యువత పరిచర్యలో పాల్గొన్న విశ్వనాథ్ టుడు, ప్రభువు సేవ కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. విశ్వాసంతో చేసిన ప్రార్థనల ద్వారా మన విశ్వాసి పిసుగ హన్స్డా తప్పిపోయిన కుమారుడు సురక్షితంగా తిరిగి వచ్చాడు.

మహాజోన్ హన్స్డా పశ్చాత్తాపం కోసం. ఇతర ప్రదేశాలకు వలస వెళ్ళే విశ్వాసుల ప్రాణాలను ప్రభువు కాపాడాలని. మన స్థానిక సువార్తికుడు సైమన్ కిస్కు మరియు జెట్టా హెంబ్రోమ్ కుటుంబాల పై ప్రభువు బలం మరియు రక్షణ కోసం. రామ్‌నాథ్ హన్స్డా కుటుంబం వారి అప్పుల భారం నుండి ఉపశమనం పొందాలని. కోమలి హన్స్డాకు ప్రభువు స్వస్థతను అనుగ్రహించునట్లు.

## తపన్

### హరమోహన్ ప్రభుదాస్ నాయక్ &
### కుమారి సుసమా పాణి

ఆండోల్ గ్రామానికి చెందిన 11 ఏళ్ల అమిత్ సోరెన్ తీవ్ర జ్వరం మరియు దగ్గుతో బాధపడుతూ ఒక రాత్రి స్పృహ కోల్పోగా విశ్వాసులు రాత్రంతా ప్రార్థించడంతో ప్రభువు వారి ప్రార్థనలకు సమాధానంగా అమిత్ మరుసటి రోజు ఉదయం క్షేమంగా స్పృహలోకి వచ్చి కోలుకున్నాడు. ముక్కు నుండి రక్తస్రావంతో బాధపడుతున్న జైదేవ్ ముర్ము స్వస్థత పొందాడు. గ్రామంలో ఎవరూ మన విశ్వాసి దేబు సోరెన్ ఖననం కోసం స్వచ్ఛందంగా ముందుకు రానప్పుడు, గ్రామస్తుల సహాయంతో సమాధి చేయడానికి ముందుకు వచ్చిన గ్రామ పెద్ద హృదయాన్ని ప్రభువు కదిలించాడు. దేవుని దయతో మన విశ్వాసులలో చాలా మందికి ప్రధానమంత్రి గృహనిర్మాణ పథకంలో భాగంగా ఇళ్ళు లభించాయి.

పూజా తుడు డిప్రెషన్ నుండి, దుర్గా ముర్ము టిబి నుండి, విల్మని శారీరక వ్యాధి నుండి, పుల్మోని మార్డి మెదడు వ్యాధి నుండి, బసంధి హెంబ్రోమ్ శ్వాస సమస్యల నుండి మరియు సోనోడి తుడు అధిక రక్తపోటు నుండి స్వస్థత కోసం. క్రీస్తుకు తమ జీవితాలను అంకితం చేసిన యువత, పరిశుద్ధాత్మ సహాయంతో సాక్ష్యమిచ్చే జీవితాలను జీవించడానికి.

మార్చి
18
మంగళవారం

పుట్టిన రోజు

శ్రీమతి ఇంద్రమ్మ డానియేల్ విజయరాజ్

## ఇతాహార్

### అస్తబన్ ఆదిత్య కుమార్ లిమ్మ & మణిని ఆదిత్య

ప్రధానమంత్రి గృహనిర్మాణ పథకం నుండి దాదాపు 10 మంది విశ్వాసులు ఇళ్లను పొందడం ద్వారా ప్రయోజనం పొందారు. స్థానిక సువార్తికుల శిక్షణ మంచిగా జరుగుతుంది బసహర్ గ్రామానికి చెందిన బాస్కి హెపటైటిస్ నుండి కోలుకుంది.

కొత్త విశ్వాసులు తమ ఆధ్యాత్మిక జీవితాల్లో ఎదగడానికి. టిబి నుండి పురాన్ టుడు స్వస్థత కోసం. చాలా రోజులుగా కొనసాగుతున్న వెన్నునొప్పి నుండి లూథర్ హెంబ్రోమ్ మరియు విమ్ సోరన్ స్వస్థత కోసం. సోనాలి ముర్ము మరి యు బిస్వా మునికు సురక్షిత ప్రసవం కోసం. రూబెన్ ముర్ము, నిమై ముర్ము, అర్జున్ ముర్ము కుటుంబాలు ప్రభువైన యేసును విశ్వసించడానికి. మూత్రపిండాల్లో రాళ్లతో బాధపడుతున్న పరువాస్ ముర్ము దైవిక స్వస్థత పొందటానికి.

## కరందిహి

### కైథైగిన్‌వైపై

కిషన్‌గంజ్ ప్రాంతంలో పరిచర్య విస్తరణ కోసం మరియు పంజిపారా ప్రాంతంలో సువార్త ప్రకటన కోసం. గుందర్‌గావ్ గ్రామంలోని విశ్వాసులు ప్రభువును ఆరాధించడానికి తాత్కాలిక చర్చి భవనాన్ని నిర్మించారు. చాలా రోజులుగా నడవలేని స్థితిలో ఉన్న గుందర్‌గావ్ గ్రామానికి చెందిన సృష్టి కిస్కు ఇప్పుడు విశ్వాసంతో చేసే ప్రార్థనల కారణంగా నడవగలుగుతున్నాడు.

విశ్వాసంలో వెనుకబడిన భాస్కీ కుటుంబాలు ప్రభువు వద్దకు తిరిగి రావడానికి. సువార్తను వ్యతిరేకించే విజయ్ మగతో, భూలై ముర్ము, లూతురు ముర్ము, పబ్లు ముర్ము, వారి జీవితాల్లో యేసు ప్రేమను రుచి చూడటానికి. ఉల్కట్టు మరియు నత్నికుట్టు గ్రామాలలో ఆరాధన సేవలు ఎటువంటి ఆటంకాలు లేకుండా తిరిగి ప్రారంభమవడానికి. విశ్వాసులు క్రీస్తులో సాక్ష్యమిచ్చే జీవితాలను గడపడానికి. మన స్థానిక సువార్తికుడు జెగాతా హెంబ్రోమ్ కుటుంబం ప్రభువును నమ్మకంగా సేవ చేయడానికి.

## బాల్‌ఘాట్

### కింగ్స్లీ లివింగ్‌స్టన్ & డెల్ఫిన్, రంజన్ కసాల

చర్చి పెద్దల శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. 9 గ్రామాలలో ఔట్రీచ్ పరిచర్య జరిగింది. అన్ని సంఘాలలో బైబిలు అధ్యయన సమూహాలు చాలా జాగ్రత్తగా నిర్వహించబడుతున్నాయి. ప్రభువు మార్గంలో చిన్న పిల్లలను పెంచడంలో ఆదివారం పాఠశాల తరగతులు ప్రభావవంతంగా ఉన్నాయి.

డెట్కెట్ల, సక్కారియా, అమృత్‌పూర్ మరియు బెల్లా గ్రామాలలో సువార్త విన్న వారి హృదయాలలో మరి యు జీవితాలలో పరిశుద్ధాత్మ పని కోసం మరి యు ప్రజలు నిజమైన జీవముగల దేవుని వైపు తమ మార్గాన్ని కనుగొనేలా. చర్చి పెద్దలు సుశీల్ హన్స్‌డక్, అమీన్ కిస్కు, రోహన్ ముర్ము మరి యు సామ్ కిస్కు వారి సంఘాలను ఆధ్యాత్మికంగా నడిపించడానికి మరియు ప్రభువైన యేసుక్రీస్తుపై విశ్వాసంలో పెరగడానికి దేవుని మార్గదర్శకత్వం కోసం. రాబోయే నెలలో ప్రణాళిక చేయబడిన పరిచర్య విజయవంతంగా నిర్వహించడానికి.

## మార్చి 19

బుధవారం

ఉపవాస ప్రార్థన దినం

### పుట్టిన రోజు

శ్రీమతి రేణుమా సదంగి దీప్తిలాల్ మల్లి,

శ్రీమతి డెల్ఫిన్ కింగ్లే లివింగ్స్టన్

# ఒడిస్సా

## జగన్నాథ్‌పూర్

### బసుదేవ్ మాల్టో & బసంతి మాల్టో, సురేష్ మాల్టో

కొత్త గ్రామాలలో సువార్త ప్రకటన విజయవంతంగా జరిగింది. బరంజాడ గ్రామంలో యువత కోసం ఒక శిక్షణా సంస్థను అద్భుతమైన రీతిలో నిర్మిస్తున్నారు. బిర్జోమ్ ప్రజా సమూహంలో ఒక ప్రార్థనా గదిని ఏర్పాటు చేశారు.

మరాగిసాయి, గుమిర్దా, కుమార్‌డుంగి గ్రామ ప్రజలకు సువార్త ప్రకటన కొరకు. మూర్ఛతో బాధపడుతున్న సుక్కిలాల్ లాహెూరి, బగవాన్ లాహెూరి మరియు కోతిరామ్ లాహెూరి స్వస్థత పొందడానికి. పక్షవాతంతో బాధపడుతున్న గురుబారి స్వస్థత పొందడానికి. రాబోయే సోల్ విన్నర్స్ శిక్షణా శిబిరం, స్థానిక సువార్తికుల కుటుంబ శిబిరం ఫలవంతమైనదిగా ఉండటానికి.

# గుజరాత్

## సెలంబ

### యువనేష్ & ఝాన్సీరాణి

తన వివాహ జీవితంలో చాలా సంవత్సరాలుగా బిడ్డలు లేని తగంస బెన్ కు మగబిడ్డ పుట్టాడు. మహిళల సమావేశం రెండు చోట్ల విజయవంతంగా నిర్వహించబడింది. పక్షవాతం కారణంగా నడవలేని నికితా విశ్వాసంతో ప్రార్థించడంతో నడవగలిగింది. కొనసాగుతున్న భూ వివాదం కారణంగా నిరుత్సాహపడిన సతీష్ చర్చికి వచ్చి ప్రార్థన చేసి, సమస్యకు శాంతియుత రాజీని పొందాడు.

తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకునే దిశగా తమ విశ్వాస ప్రయాణంలో ఉన్న 15 మంది వ్యక్తులు ఆత్మీయంగా ఎదగడానికి మరియు క్రీస్తు యేసుపై తమ విశ్వాసాన్ని ధైర్యంగా ఒప్పుకోవడానికి. మూత్రపిండాల్లో రాళ్లతో బాధపడుతున్న ఈశ్వర్ బాయి కోసం. వివాహ వయస్సు చేరుకున్న సువర్ధనకు విశ్వాసియైన జీవిత భాగస్వామిని కనుగొనడానికి. 10 వ మరియు 12 వ తరగతి బోర్డు పరీక్షలకు సిద్ధమవుతున్న మన మిషనరీల పిల్లలు తమ విద్యాభ్యాసంలో మంచి మార్కులు సాధించడానికి.

## మార్చి 20 గురువారం

### పుట్టిన రోజు

డేవిడ్ పెరుమాల్, సి.ఆర్. జార్జి, శ్రీమతి పుష్పిత రాణి బెహెరా, శ్రీమతి జ్ఞాన సెల్వరాణి జీవ, బిమల్ చంద్ర ముర్ము, శామ్యూల్ బెబర్త

### సూరత్

#### మాధవరాయ్ (రిటైర్డ్) & జెబతంగం

ఉమియా నగర్ మరియు గణేష్ నగర్‌లలో కొత్త ఆరాధన సేవలు ప్రారంభించబడ్డాయి. పేదరికంతో బాధపడుతున్న పప్పూ బాయి మరియు వసంతి బెన్‌లకు ఆటో రిక్షా కొనుక్కోవడానికి మరియు జీవనోపాధి పొందేందుకు ప్రభువు ఒక మార్గాన్ని అందించాడు. కాలేయంలో వాపుతో బాధపడుతున్న రాధా బెన్‌కు, ఆమె ప్రార్థనలకు ప్రతిస్పందనగా వైద్యం లభించింది.

దృష్టి లోపంతో బాధపడుతున్న నిషాబెన్ స్వస్థత పొందాలని. పోలీసు దళాలలో పోస్టింగ్ కోసం పరీక్షలు రాసిన షాహిల్, ఆరిఫ్ మరియు అరవ్ విజయం సాధించాలని. విశ్వాసంలో వెనుకబడిన శివాని కుటుంబం ప్రభువు వైపు తిరిగి రావాలని. పని కోసం హైదరాబాద్‌కు వలస వచ్చిన ఉమేశ్వరి క్రీస్తులో రక్షణ పొందాలని. క్రైస్తవ సమావేశాలకు రావడాన్ని వ్యతిరేకించే రేవాబాయి మామ పశ్చాత్తాపపడి మన ప్రభువైన యేసు ప్రేమను రుచి చూడాలని.

### ఆహ్వా

#### విఘ్నేశ్వరన్ & ఏంజెలిన్ ఎం

కోసామ్య గ్రామానికి చెందిన కమలేష్ ప్రార్థనలకు ప్రతిస్పందనగా పూర్తి స్వస్థత పొందాడు. 5 సంవత్సరాల వివాహ జీవితం తర్వాత సురేందర్-ఊర్మిళ ఆడపిల్లతో ఆశీర్వదించబడ్డారు. పుట్టినప్పటి నుండి నడవలేని స్థితిలో ఉన్న రవీనా బెన్ కు స్వస్థత లభించింది మరియు ఆమె ప్రార్థనల కారణంగా ఇప్పుడు కర్రతో నడవగలగుతోంది.

న్యుమోనియాతో బాధపడుతున్న మా మిషనరీ సోదరుడు స్వస్థత పొందాలని. చర్చికి కొత్తగా వచ్చిన మోహన్‌బాయి ఛాతీ నొప్పి నుండి స్వస్థత పొందాలని. తుమ్మల్ గ్రామానికి చెందిన చిన్న పిల్లవాడు శైలేష్ మూర్ఛ నుండి స్వస్థత పొందాలని. వాహన ప్రమాదంలో విరిగిన మోహపాడ గ్రామానికి చెందిన విలాస్ బాయి కాలు త్వరగా నయం కావాలని. బహిరంగ పరిచర్య నిర్వహిస్తున్న గ్రామాలలో తలుపులు తెరవబడునట్లు.

### ప్రభువు రక్షకుడు!

మధ్యప్రదేశ్‌లోని ఖర్గోన్ ఫీల్డ్‌లోని సెల్లోడియా గ్రామంలో నివసించే 60 ఏండ్ల సుశీల మాజీ, ప్రభువును తెలియని స్త్రీ. ఆమె భర్త ఆమెను విడిచిపెట్టిన తర్వాత, ఆమె తన కుమార్తెతో నివసిస్తుంది. ఒకరోజు ఆమె అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చేరింది, అక్కడ రక్త పరీక్షలో ఆమెకు ఎయిడ్స్ ఉందని తేలింది. సుశీలను ఆమె కుమార్తె ఇంటికి పంపారు, కానీ గ్రామస్తులు ఆమెను గురించి చెడుగా మాట్లాడారు. ఆమె అల్లుడు విశ్వాసి, ఆమెతో సువార్తను పంచుకున్నాడు మరియు ఆమె కోసం ప్రార్థించడం ప్రారంభించాడు. కొన్ని రోజుల తర్వాత, సుశీల మరొక రక్త పరీక్ష కోసం ఆసుపత్రికి తిరిగి వెళ్ళింది మరియు అద్భుతంగా ఎయిడ్స్ సంకేతాలు అదృశ్యమయ్యాయి. హల్లెలూయా! సుశీల తన స్వస్థత కోసం దేవుణ్ణి స్తుతిస్తూనే ఉంది మరియు ఆమె సాక్ష్యాన్ని అందరితో పంచుకుంటుంది.

మార్చి
21
శుక్రవారం
పుట్టిన రోజు

శ్రీమతి సెలీనా హన్స్‌డక్ కిస్కు, శ్రీమతి ప్రిపిల్లా బసుమతరి ప్రదీప్, ఇ. గోవందరాజన్, శ్రీమతి శశికళ వెంకటేశన్, జె. రాజంద్రదన్, ఆర్. గణష్

## విజయనగర్

### విజయ కుమార్ & సుశీల

దేవుని కృప వలన 3 ప్రదేశాలలో కొత్త ఆరాధన సేవలు ప్రారంభించబడ్డాయి. దేవుని మహిమ కోసం సిక్రి చర్చి ప్రతిష్ట చేయబడింది. పెద్ద సంఖ్యలో ప్రజలు గుమిగూడి ప్రభువును ఆరాధించారు. తన లారీలో ప్రమాదం జరిగి నడవలేని స్థితిలో ఉన్న కల్పేష్ బాయి దేవుని కృపతో పూర్తిగా కోలుకోగలిగాడు.

పొగరబోలా మరియు సామ్లయ్యన్వా గ్రామాలలో చర్చి నిర్మాణం విజయవంతంగా పూర్తి కావడానికి. మొత్తం 11 చర్చిలలోని విశ్వాసులు ఆధ్యాత్మిక పరిపక్వతలో ఎదగడానికి. దుంగారాలో ఆధ్యాత్మిక పునరుజ్జీవనం జరగడానికి. గొంతులో కణితి నుండి సునీత స్వస్థత కొరకు. నాడీ సమస్య కారణంగా నడవలేని కలు బాయికి, రక్తహీనతతో బాధపడుతున్న చందుబాయికి దైవిక స్వస్థత కొరకు.

## మెహసానా

### శంభునాథ్ నాయక్ & రాజేశ్వరి ప్రధాన్

పుదోడా గ్రామంలోని పర్మార్ ప్రజా సమూహంలోని చాలామంది నిర్వహించిన అన్వేషకుల శిబిరానికి హాజరయ్యారు మరియు దేవుని వాక్యాన్ని ఆసక్తిగా విన్నారు. కామర్స్వర్‌పార్క్ గ్రామంలో కొత్త ఆరాధన సమూహం ప్రారంభించబడింది. ఆనంది మరియు సోనాల్ బెన్ ఇతరుల కోసం క్రమంగా విజ్ఞాపన ప్రార్థనలు నమ్మకంగా చేస్తున్నారు. ఇల్లు లేకుండా జీవించడానికి ఇబ్బంది పడుతున్న సుందరిక నివసించడానికి ఒక ఇల్లు లభించింది.

సువార్త విన్న పర్మార్ ప్రజా సమూహంలో ప్రభువు ఆధ్యాత్మిక పునరుజ్జీవనాన్ని తీసుకువచ్చునట్లు. రాత్రి సమావేశాలకు హాజరైన వారు ప్రభువైన యేసుక్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించడానికి. ఆశిష్ మరియు ఆకాష్ క్రైస్తవ జీవిత భాగస్వామిని కనుగొనగలగడం కోసం. ఉంజా గ్రామంలో నిర్వహించిన అన్వేషకుల శిబిరంలో చాలామంది పాల్గొన్నారు.

## గాలి మారినప్పటికీ ప్రభువు వాక్యం విత్తబడింది!

జార్ఖండ్‌లోని అమలాగాచి ఫీల్డ్‌లో పనిచేస్తున్న మిషనరీ గజెన్ చంద్రమరి కుటుంబం విశ్వాసులను కలవడానికి ఒక గ్రామానికి వెళ్ళింది, కానీ అందరూ పనికి వెళ్ళారని తెలిసి నిరాశ చెంది తిరుగు ప్రయాణంలో దారి తప్పి ఎవరూ తెలియని మరొక గ్రామంలోకి చేరుకున్నారు. దేవుని మార్గదర్శకత్వంలో వారు ఒక ఇంటి వాకిలిపై కూర్చుని సువార్త ప్రకటించడం ప్రారంభించారు. నారాయణ్ అనే యువకుడి తల్లి వారికి తన కొడుకు ఫోటో ఇచ్చి, చాలా కాలంగా అతడి నుండి ఫోన్ రాలేదని, అతని కొరకు ప్రార్థించమని కోరింది. మిషనరీలు నారాయణ్ కోసం అతడు వెంటనే ఇంటికి ఫోన్ చేశాడు. మరుసటి రోజు, నారాయణ్ ముంబై నుండి సురక్షితంగా ఇంటికి తిరిగి వచ్చాడని వారికి వార్త అందింది. ఈ రోజు, ఆ గ్రామంలో ప్రార్థన సమావేశం జరుగుతోంది. దేవునికి మహిమ!

మార్చి 22 శనివారం

## ఝూవ్డా - సెయింట్ థామస్ ఇంగ్లీష్ స్కూల్

### హరిబాబు & పంకజం, పోన్ అగస్టిన్, & జాయ్స్ షోబానా, సతీష్ కుమార్ & క్రిస్టీ జయంతి, డేనియల్ రాజమణి & సోఫియా, రూత్ మాల్టో, తంబియాక్కువాన్

డాక్టర్ బ్యూలా నిర్వహించిన వైద్య శిబిరం ద్వారా విద్యార్థులకు కౌన్సెలింగ్ ఇచ్చి, అవసరమైన మందులు అందించారు. మా విద్యార్థులు జిల్లా మరియు తాలూకా స్థాయిలలో హ్యాండ్‌బాల్ మరి యు ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. మా 12వ తరగతి విద్యార్థులకు వారి ఉన్నత విద్య కోసం ఇచ్చిన కెరీర్ మార్గదర్శకత్వంను బట్టి.

10వ తరగతికి సిద్ధమవుతున్న 48 మంది విద్యార్థులు మరియు 12వ తరగతికి సిద్ధమవుతున్న 9 మంది విద్యార్థులు తమ బోర్డు పరీక్షలలో మంచి స్కోరు సాధించగలగడం కోసం. NEET పరీక్షకు సిద్ధమవుతున్న పిల్లలు విజయం సాధించగలగడం కోసం. చికెన్ పాక్స్ కారణంగా ఇంటికి వెళ్లిన పిల్లలు త్వరగా కోలుకుని తిరిగి పాఠశాలలో చేరాలని. విద్యార్థుల కోసం ఆట స్థలం ఏ ర్పాటు చేయడానికి భూమిని సేకరణ కొరకు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉండే నిబద్ధత కలిగిన ఉపాధ్యాయులు మా పాఠశాలలో చేరాలని.

## దాద్రా నగర్ హావేలి

## ఖన్వేల్

### అరుల్ అసీర్ డి & సుగుణ ఎల్

బర్సాయి మరియు కిన్నోలి గ్రామాలలో ఏడు కుటుంబాలు విశ్వాసంలోకి వచ్చాయి. రాత్రిపూట విషపు పాముపై కాలు వేసినప్పుడు అది కాటు వేయకుండా తప్పించుకున్న మల్లిబాయిపై ప్రభువు రక్షణను బట్టి. ద్విచక్ర వాహన ప్రమాదంలో గాయపడకుండా తప్పించుకున్న కిరణ్ బాయి మరియు మల్లి బాయిని బట్టి. కాలేయ సమస్యతో బాధపడుతున్న వంశీ బాయి పొందిన వైద్యాన్ని బట్టి.

చర్మంపై తెల్లటి మచ్చలతో ఇబ్బందిపడుతున్న 2 ఏళ్ల సూరజ్ కు వైద్యం అందాలని. చెట్టు నుంచి పడి తుంటి, చేతులకు గాయమైన జయవంత్ బెన్ కు వైద్యం అందాలని. జీప్ ప్రమాదంలో గాయపడిన సోంజీ బాయి కు వైద్యం అందాలని. ప్రోస్టేట్ గ్రంథి విస్తరించి, తద్వారా శరీరంలో వాపు బాధపడుతున్న జాను బాయికు వైద్యం అందాలని.

మార్చి
23
ఆదివారం

పుట్టిన రోజు

సుకాంతో కుమార్ సింగ్, శ్రీమతి నెంజవ తాంగ్‌లాఆల్ జౌ

ఆపడానికి తీవ్రంగా ప్రయత్నించే పోరిగవుడా గ్రామానికి చెందిన 8 మంది పూజారుల కోసం, మన ప్రభువు యొక్క శక్తివంతమైన శక్తి ద్వారా వారి ప్రయత్నాలను విఫలం చేయాలని మరియు వారి మారుమనస్సు కొరకు. బాఫ్లున్ గ్రామంలో మన ఆరాధన సేవ ప్రారంభానికి ఆటంకం కలిగించే పాండు మరియు మనోహర్‌ల మార్పు కొరకు.

# మహారాష్ట్ర

## సుర్గాణ

### టి. మయిల్‌సామి & యేసుమణి టి

బెహోరా గ్రామానికి చెందిన ఉమేష్ మానసికంగా కుంగిపోయి అటవీ ప్రాంతాలలో తిరుగుతున్నప్పుడు, అతను వివిధ పూజా ఆచారాలకు గురయ్యాడు, ఎటువంటి వైద్యం సంకేతాలు లేవు. అతన్ని చర్చికి తీసుకువచ్చి, విశ్వాసులు ప్రార్థించినప్పుడు, ప్రభువు పూర్తి స్వస్థతను అందించాడు. శివ్‌పాడ మరియు హిరాన్‌పూర్ గ్రామాలలో కొత్త ఆరాధన సమూహాలు స్థాపించబడ్డాయి. ఆదివారం పాఠశాల ఉపాధ్యాయుల శిక్షణ వర్క్‌షాప్‌కు 32 మంది యువకులు హాజరయ్యారు. 27 మంది చర్చి పెద్దలు శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించబడ్డారు.

సోనిరవ్ మరియు కేతు బాయి దాఖలు చేసిన వ్యాజ్యం కారణంగా పుతార్డి గ్రామంలో ఆగిపోయిన చర్చి నిర్మాణం తిరిగి ప్రారంభించాలని. సువార్తను తీవ్రంగా వ్యతిరేకించే కుకత్మండా గ్రామానికి చెందిన యస్వంత్ బాయి కోసం. ఆరాధన సేవను

## పింపల్నేర్

### బాలాజీ నేతలం & జగదీశ్వరి

పల్సానా గ్రామాలలో ప్రతి వారం క్రమం తప్పకుండా మహిళల ప్రార్థన సహవాసం జరుగుతుంది . ఆస్తా మరియు మోవంగి గ్రామాలలో ఆరాధన బృందాలు స్థాపించబడ్డాయి. జ్యోతికి టిబి ఉన్నట్లు నిర్ధారణ అయినప్పుడు ఆమె భర్త ఆమెను విడిచిపెట్టగా, ఆమె హృదయపూర్వక ప్రార్థనలకు ప్రతిస్పందనగా తిరిగి రాజీ పడ్డాడు.

10వ మరియు 12 వ తరగతి బోర్డు పరీక్షలు రాయడానికి సిద్ధమవుతున్న విశ్వాసుల పిల్లల కోసం. జోరి, కనిమండల్ మరియు మోగపడ గ్రామాలలో కొత్త ఆరాధన సమూహాలను ప్రారంభించడం కోసం. రోగట్, కనత్‌పైర్ మరియు పంచోలి గ్రామ పంచాయితీలలో చర్చి నిర్మించడానికి తగిన అనుమతి కోసం. వాల్వ్ గ్రామంలో జరుగుతున్న ఆరాధన సేవను అడ్డుకున్న లావి బాయి పశ్చాత్తాపం కోసం.

మార్చి
24
సోమవారం

పుట్టిన రోజు
శ్రీమతి నిరోతి దిగల్, కెనోజ్ స్టాన్లీ ఇన్బరాజ్

## నెర్

### మూర్తి & భారతి

నాంపూర్ మరియు కుసుంబ గ్రామాల నుండి సువార్త విన్న వ్యక్తులను బట్టి. మహిళల సమావేశం మరియు పిల్లల సమావేశం రెండు ప్రాంతాలలో విజయవంతంగా నిర్వహించబడ్డాయి. గతంలో నిలిపివేయబడిన వాస్మార్ గ్రామంలో చర్చి సేవ తిరిగి ప్రారంభించబడింది.

సువార్త కొత్తగా ప్రకటించబడిన ప్రదేశాలలో కొత్త పరిచయాలు ఏర్పడటానికి మరియు ఆరాధన సమూహాలు స్థాపించబడటానికి. విశ్వాసులు మరియు యువత బైబిలు అధ్యయన సహవాసాలలో ఉత్సాహంగా పాల్గొనడానికి. రాబోయే సువార్త ప్రకటన పరిచర్య సజావుగా సాగడానికి.

## ధడ్‌గావ్

### ఎబినేజర్ శామ్యూల్ & జ్యోత్స్న జయరాణి

కడిక్క గ్రామానికి చెందిన జామ్లీబాయికి చాలా కాలంగా కన్నీటితో కూడిన కంటి సమస్యతో బాధపడుతుండగా, ఆమె ఏ చికిత్స తీసుకున్నా ఆమెకు ఉపశమనం లభించలేదు, కానీ చివరికి ఆమె ప్రార్థన చేసినప్పుడు ఆమెకు స్వస్థత లభించింది. సాతాను బానిసత్వం కారణంగా అకస్మాత్తుగా గొంతు కోల్పోయి ఆరోగ్యం క్షీణించిన మోక్రాబాయి విశ్వాసులు ప్రార్థన చేసినప్పుడు స్వస్థత లభించింది. వారం రోజుల్లోనే ఆయన స్వరం తిరిగి వచ్చింది. ప్రార్థనలకు ప్రతిస్పందనగా వాచిన కాళ్ళు మరియు చేతులు నయమైన మోగిబాయికి.

టిబితో బాధపడుతున్న మోనికా స్వస్థత కోసం. గత పదేళ్లుగా రక్తస్రావంతో బాధపడుతున్న రోహిదాస్ కోసం. మెడలో అధిక పెరుగుదలతో బాధపడుతున్న అరవింద్ కోసం. తన భార్య గర్భంలోనే బిడ్డను కోల్పోయిన బాధలో ఉన్న బాషా కుటుంబానికి దైవిక ఓదార్పు కోసం.

## చోప్డా సాంగ్వి నయా జీవన్ హాస్టల్

### వసావ భాంగ్‌సింగ్ మౌల్య & మహాలే యెమన్‌బెన్ పోస్లియాభాయ్

మా హాస్టల్ పిల్లలు అనారోగ్యం నుండి అద్భుతంగా కోలుకున్నందుకు, చేతిలో పగులు వచ్చి ఇంటికి వెళ్లి కోలుకుని సురక్షితంగా తిరిగి వచ్చిన రాకేష్. చొప్డా ఫీల్డ్‌కి చెందిన మా విశ్వాసి ప్రార్థనలు దేవుడు విని 3 సం॥లుగా మానసికంగా గందరగోళంలో ఉన్న తన కొడుకు స్వస్థత పొందాడు. విద్యార్థి విజయ్ కామెర్లు నుండి కోలుకున్నాడు. శీతాకాలంలో హాస్టల్ పిల్లలను చుట్టుముట్టే వివిధ కాలానుగుణ వ్యాధుల రక్షణను బట్టి.

12వ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు మంచి మార్కులు సాధించునట్లు. చేతిలో పగులుతో బాధపడుతున్న ప్రేమ్ మరియు ఈశ్వర్ కోలుకోవాలని. చర్మంపై దద్దుర్లుతో బాధపడుతున్న విశ్వాసి కుమారుడు అర్పిత్ స్వస్థత పొందాలని. విశ్వాసి సునీల్ కుటుంబానికి దేవుడు బిడ్డలను అనుగ్రహించునట్లు. మోగిబాయి రక్షణ కోసం.

మార్చి
25
మంగళవారం

పుట్టిన రోజు
శ్రీమతి లింగ్నైహోయ్ జౌ

## ఇగత్‌పురి

### నాగరాజన్ & తిలగవతి

జర్వత్‌కుర్తా గ్రామానికి చెందిన మన విశ్వాసి హరిబందు తన సొంత ఎద్దు చేత దాడి చేయబడినప్పుడు, ప్రభువు తన కృప ద్వారా అతనిని రక్షించాడు. సంజయ్ విశ్వాసపాత్రమైన ప్రార్థనల కారణంగా ఆత్మహత్య ఆలోచనలతో బాధపడుతున్న సోనాలి తన చెడు ఆలోచనల నుండి విముక్తి పొందింది. తలేగావ్ గ్రామంలో కొత్త ఆరాధన సమూహం ప్రారంభించబడింది. ఆరాధన సేవలకు హాజరు కావడం ప్రారంభించిన అన్ని కొత్త పరిచయస్తుల కోసం.

తన భర్త ఆత్మహత్య చేసుకోవడంతో భయం మరియు సాతాను దాడులతో సతమతమవుతున్న వనితా యోగేష్ పై దేవుని స్పర్శ మరియు విముక్తి కోసం. తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతున్న మన కొత్త విశ్వాసి నందిని కోడలు దైవిక స్వస్థత పొందాలని. లుకేమియాతో బాధపడుతున్న షాలిని స్వస్థత పొందాలని. విశ్వాసులు గందరగోళపరిచే ఇతర సంఘ విశ్వాసుల పశ్చాత్తాపం కోసం నిజమైన వెలుగులోకి రావాలని. క్రైస్తవ విశ్వాసాన్ని వ్యతిరేకిస్తూ పనిచేసే దమ్మి, జనవానివాడి, గుడుచివాడి మరియు అథర్వాడి గ్రామాలకు చెందిన గౌతం మరియు బందురాంగ్ గ్రామ నాయకుల కోసం. అనారోగ్యం కారణంగా గొంతు నొప్పితో బాధపడుతున్న కీర్తి సంజయ్ స్వస్థత పొందాలని. వితంతువు విశ్వాసులైన కమల్ మరియు వనిత రేషన్ కార్డు పొందగలగాలి.

## చాలిస్గావ్

### యేసు ప్రకాష్ & సునంద బెల్లి

బందుగవ్, వక్కుడ, బోనాడి మరియు బన్సి గ్రామాలలో తదుపరి పరిచర్య జరిగింది. అనారోగ్యం కారణంగా మంచం పట్టిన గౌతం బహాల్, ప్రార్థనల తర్వాత లేచి ఆహారం తీసుకోగలిగారు. చేతులు పనిచేయకపోవడంతో అక్లా బెన్, ఇప్పుడు తన చేతులను ఎత్తగలిగింది, ప్రార్థనలకు ప్రతిస్పందనగా, స్వస్థతను తెచ్చిపెట్టింది.

అధిక రక్తపోటుతో బాధపడుతున్న మన మిషనరీ స్వస్థత పొందాలని. మైగ్రేన్‌తో బాధపడుతున్న రేఖాబెన్ స్వస్థత కొరకు. మద్యానికి బానిసై ఇంట్లో కలహాలు సృష్టిస్తున్న జూలాల్ మరియు సింధు ఈ చెడు అలవాటును విడిచిపెట్టి ప్రభువు వైపు తిరగాలని. అకస్మాత్తుగా తన చేతుల కదలికను కోల్పోయిన ప్రకాష్ కోలుకునేటట్లు.

## అక్కల్కువా

### జగ్మోహన్ సింగ్ & స్వాతి శర్మ

8 గ్రామాలలో జరిగిన ఫాలోఅప్ పరిచర్యను బట్టి. 7 సంఘాలలో పూర్తి రోజు ఉపవాస ప్రార్థన జరిగింది. విశ్వాసులు పూర్తి ఉత్సాహంతో హాజరై తమ గ్రామ ప్రజల రక్షణ కోసం ప్రార్థించారు. మహిళల ప్రత్యేక సమావేశం రెండు ప్రదేశాలలో నిర్వహించబడింది.

టిచు బాయి తనను తాను నియంత్రించుకోగలగాలని ప్రార్థించండి. టిబితో బాధపడుతున్న సునంద మరియు నిరంతర విరేచనాలు మరియు వాంతులతో బాధపడుతున్న రాజి బాయి కోలుకోవాలని. తన ఇంటి నిర్మాణం ప్రారంభించిన ఉషకు అన్ని ప్రభుత్వ అనుమతుల కొరకు.

మార్చి
26
బుధవారం
ఉపవాస ప్రార్థన దినం

**పుట్టిన రోజు**

ఎం. జాకబ్ జ్ఞానపండితన్, శ్రీమతి మరియు సెల్వి ధర్మరాజ్, జె. ఆల్బర్ట్ సంతోష్ రాజ్, శ్రీమతి చింగ్ నై సియాన్

## బోయిసర్

### బసంత గురు

సువార్త కరపత్రికలు మంచిగా అందించబడ్డాయి. మూడు రోజుల ఉపవాస ప్రార్థన నిర్వహించబడింది మరియు చాలా మంది విశ్వాసులు పాల్గొని దేశం కోసం ప్రార్థించారు. తన వివాహ జీవితంలో 12 సం॥లు సంతానం లేకుండా ఉన్న పసులాబెన్ తన నిరంతర ప్రార్థనలకు ప్రతిస్పందనగా ప్రభువు బిడ్డను అనుగ్రహించాడు.

సరసి గ్రామంలో కొత్తగా ప్రారంభించిన ఆరాధన సేవను ఆపడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్న కొన్ని మతపరమైన మతోన్మాద సమూహాల కోసం, వారి మనసు మార్చుకోవడానికి. తలవాలి గ్రామంలోని విశ్వాసులను బెదిరించే వారి కోసం. కరే గ్రామ చర్చిని కూల్చివేసేందుకు ప్రయత్నించే గ్రామ నాయకుల కోసం. వ్యతిరేకతలకు భయపడుతున్న కొంతమంది విశ్వాసులు వారి భయాన్ని అధిగమించి క్రీస్తు కొరకు నిలబడటానికి.

## గడ్‌చందూర్ పంధర్‌కావ్డ

### పాల్ ఆల్బర్ట్ & రాణి జెస్సిలెట్

సాతాను శక్తుల బానిసత్వంలో ఉన్న సందీప్ మరియు దీప శరీరంలో చాలా బలహీనంగా ఉండి తరచుగా వాంతులు చేసుకుంటున్నారు, వారి కోసం చాలా మంది నమ్మకంగా ప్రార్థించినందున అద్భుతమైన విముక్తి పొందారు. చాలా రోజుల ుగా అనారోగ్యంతో పోరాడుతూ పని చేయలేని స్థితిలో ఉన్న జగన్ మరియు పవిత్ర స్వస్థతను పొందుకున్నారు.

నిర్ధారణ కాని అనారోగ్యంతో మంచం పట్టిన 3 ఏళ్ల ప్రియాంషిని ప్రభువు స్వస్థపరచాలని. దృష్టి లోపంతో బాధపడుతున్న రాధ, పుల్లాబాయి మరియు యమునలకు తిరిగి చూపు రావాలని. నిర్మల, విలాస్, సంజయ్ వివాహానికి సిద్ధమవుతున్నందున సరైన క్రైస్తవ జీవిత భాగస్వామిని కనుగొన గలుగునట్లు.

## బోరాడి

### ఓంప్రకాశ్ & సప్న

బోరాడి గ్రామానికి చెందిన గర్భిణియైన బబితకు గర్భస్రావం జరిగి, మూడు రోజులు గర్భంలో పిండం ఉన్న పరస్థితి నుండి ప్రభువు రక్షించారు. జెనాబాని, బహబల్లా మరియు అంబాలా గ్రామాలలో సువార్త ప్రకటనను బట్టి. నింబాబరి గ్రామంలో పిల్లల బైబిల్ తరగతులు నిర్వహించబడ్డాయి. ఉమ్రి గ్రామంలో నిర్వహించిన మహిళా సమావేశానికి 70 మంది మహిళలు హాజరై ఆశీర్వదించబడ్డారు.

శరీరమంతా పుండ్లతో బాధపడుతున్న అనిష్ మరియు వసంత స్వస్థత కోసం. టిబితో బాధపడుతున్న లక్ష్మి కోసం మరియు నిరాశతో బాధపడుతున్న సుమి, షర్మిల, అంజలి మరియు మోహన్ విముక్తి పొందాలని. సువార్త ప్రకటన కోసం ఏర్పడిన యువజన బృందం మరియు చర్చి పెద్దల బృందం కోసం, ప్రభువు వారిని శక్తివంతంగా ఉపయోగించుకోవాలని.

మార్చి
27
గురువారం

పుట్టిన రోజు

టి. మూర్తి

## ఖాందేష్ ప్రాంతం

### జుబరాజ్ బర్ధన్ & జాస్మిన్

నిర్వహించిన ప్రాంతీయ ప్రార్థన సమావేశంలో చాలామంది విశ్వాసులు గుమిగూడి ప్రార్థించారు. ఎగురుతున్న గాలిపటం తీగ మా విద్యార్థి అర్పిత మెడకు తగిలి కోసుకుపోయినప్పుడు సరైన చికిత్స పొంది స్వస్థత పొందేలా ప్రభువు సహాయం చేశాడు. రోకట్ గ్రామానికి చెందిన పూర్తిగా పక్షవాతంతో మంచం పట్టిన త్రైబెన్ అనే మహిళకు అద్భుతమైన స్వస్థత లభించింది. నేడు త్రైబెన్ కుటుంబం మా చర్చి ఆరాధన సేవకు హాజరవుతోంది. చాలా సంవత్సరాలు ప్రార్థన చేసిన తర్వాత రోకట్ గ్రామంలో చర్చిని నిర్మించడానికి ప్రభువు తగిన భూమిని అందించాడు.

మెడలో పెరుగుదల కారణంగా ఆహారం తినలేకపోతున్న అరవింద్ వైద్యం కొరకు. రితంబాయికి అతని డిప్రెషన్ నుంచి విముక్తి కలగాలని. ఆవు దాడికి గురైన యమున కొరకు. ప్రమాదంలో గాయపడి నిద్రపోలేని కమలి బెన్ కు శాంతి, స్వస్థత చేకూరాలని. తన మాంత్రిక వృత్తిని విడిచిపెట్టి ఇప్పుడు చర్చికి హాజరవుతున్న వినోద్ క్రీస్తు యేసు రక్షకునిగా అంగీకరించునట్లు. రోగట్, కాసర్వారి మరియు పంజ్‌పోలి గ్రామాలలో చర్చి నిర్మించడానికి పంచాయతీ నుండి అనుమతుల కొరకు.

## కర్ణాటక

## నిడగుండి

### మంజ్యా నాయక్ & ఎల్. రత్న

మన విశ్వాసి ఉష వివాహ వేడుక క్రైస్తవ పద్ధతిలో జరిగింది, ఇది గ్రామానికి సాక్ష్యంగా ఉంది. అంగన్‌వాడిలో ఉద్యోగం మానేసిన విజయలక్ష్మి తన ప్రార్థనలకు ప్రతిస్పందనగా తన పదవిని తిరిగి పొందింది. తన సిఎ చదువులకు ఆర్థిక అవసరతల కొరకు ఇబ్బంది పడిన అశోక్ క్రైస్తవ సంస్థ ద్వారా సబ్సిడీని పొందాడు, దీని వలన అతను సిఎ చదువును కొనసాగించగలిగాడు. తన గొర్రెల మందను మేత కోసం అటవీ ప్రాంతాలకు తీసుకెళ్లిన జయశ్రీ తోడేలు దాడి నుండి అద్భుతంగా తప్పించుకుంది.

పేదరికంలో ఉన్న నవీన మరియు రాజ కుటుంబా కొరకు మరియు వారికి తగిన ఉద్యోగం దొరకాలని. నీలమ్మ మరియు సుక్కుదేవి ప్రార్థన ద్వారా మంచి దైవభక్తిగల జీవిత భాగస్వాములను కనుగొనగలగాలి.

మార్చి
28
శుక్రవారం

పుట్టిన రోజు
శ్రీమతి జరీన షిమ్రాహ్

## ముండార్గి

### సామ్యూల్ & డెబోర్హా

విజయనగరం మరియు కొప్పల్ జిల్లాల్లో సువార్త ప్రకటించబడినందుకు. నిర్వహించిన సువార్త క్విజ్ సెషన్‌లో చాలామంది యువకులు సంతోషంగా పాల్గొన్నారు. కున్రిసేకరి గ్రామంలో పిల్లల బైబిల్ క్లాస్‌లు నిర్వహించబడ్డాయి. మార్తా మరియు ప్రభాకర్ జీవనోపాధిని కొరకు కుట్టు మిషన్ కొనుగోలు చేయగలిగారు.

జయప్ప, వడేకర్, చంద్రసార, మాగేష్, శివమ్మ మరియు నందిని రక్షణ కోసం. బహిరంగ విశ్వాస ప్రకటనకు సిద్ధమవుతున్న అంబేద్కర్ మరియు ముచిగర్ కోసం. ఈ కార్యక్రమం ఎటువంటి అవాంతరాలు లేకుండా జరగడానికి. మన విశ్వాసుల కౌమారదశలో ఉన్న పిల్లలు ఆరాధన సేవలో పాల్గొనడానికి. యవ్వనస్తులు వారి కొరకు ఏర్పాటు చేయబడిన యువత సమావేశాలలో పాల్గొనడానికి. అప్పుల్లో చిక్కుకున్న మన విశ్వాసులు కొరకు.

## షిగ్గావ్ ముండ్‌గోడ్

### నరేంద్ర కుమార్

9 ఏళ్ల శ్రుతికి రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉండటంతో ఆసుపత్రిలో చేరగా ప్రభువు కృప వలన సురక్షితంగా ఇంటికి తిరిగి వచ్చింది. శకుంతలకు మగబిడ్డను ప్రభువు అనుగ్రహించాడు. చిన్న గాయాలతో ప్రమాదం నుండి తప్పించుకున్న విజయను బట్టి. మంజులకు కారు కొనడానికి ప్రభువు సహాయం చేశాడు.

సంగనూరు మరియు తున్సి ఉప ఫీల్డ్‌లలో పరిచర్య ఫలవంతంగా ఉండాలని. రాబోయే అన్వేషకుల శిబిరం విజయవంతంగా నిర్వహించబడాలని. చాలామంది పాల్గొని తమ జీవితాల్లో క్రీస్తును ఒప్పుకోవాలని.

## ముండ్‌గోడ్

### గిరి బాబు & మేరీ

దేవుని కృప వలన, సదగరవల్లి గ్రామంలో ఒక కొత్త ఆరాధన సమూహం స్థాపించబడింది. శివ – రేష్మ, మంజునాథ – లలిత, సరోజ మరియు ఎర్రమ్మ కుటుంబాలు సువార్త ప్రకటించబడటానికి సానుకూల స్పందనను ఇచ్చాయి. నూతన సంవత్సర ఆరాధన సేవలు అద్భుతంగా జరిగాయి.

ఎల్లాపూర్, వరూర్, కల్కట్టాసి, సప్పి మరియు సిరిసి గ్రామాలలో కొత్త పరిచయాలు ఏర్పడటానికి, అక్కడ ఔట్రీచ్ పరిచర్య ద్వారా సువార్త ప్రకటించబడింది. ఈ గ్రామాలన్నింటిలో కొత్త ఆరాధన సమూహాలు ప్రారంభించబడటానికి. శివుడు – రేష్మ, మంజునాథ – గీత, గౌరవ్ మరియు సారా కుటుంబాలను ప్రభువు బిడ్డలతో ఆశీర్వదించునట్లు.

మార్చి
29
శనివారం
పుట్టిన రోజు

శ్రీమతి ఆలిస్ రంజిత్ జేమ్స్, జాన్ ఆండ్రూస్ సుగిర్తరాజ్

## హుబ్లి ప్రాంతం

### సునీల్ కుమార్ & సంగీత

ఇత్తిహి గ్రామంలో కొత్త ఆరాధన సమూహం ప్రారంభించబడింది. సువార్తను పంచుకోవడానికి అవకాశాల కొరకు కొడుగు జిల్లాలో ఒక సర్వే నిర్వహించబడింది. సిర్వాట్టి గ్రామ విశ్వాసులకు అందించిన స్మశానవాటిక కాంపౌండ్ వాల్ నిర్మాణానికి పంచాయతీ నిధులు సమకూర్చింది. నందకట్ మరియు ఎల్బర్గా ప్రాంతాలలో చర్చి నిర్మాణానికి తగిన భూమిని సర్వే చేయడానికి మరియు తగిన అనుమతి పొందటానికి. మా స్థానిక సువార్తికుడు సంతోష్‌పై తప్పుడు కేసు మోపబడింది, చివరికి అతనికి అనుకూలంగా తీర్పు వచ్చింది. మా విశ్వాసుల పిల్లలు మంచి ఉద్యోగం పొందగలగడం కోసం. లలిత, శోభ మరియు అశ్విని కుటుంబాలకు ప్రభువు బిడ్డలను అనుగ్రహించునట్లు.

# ఆంధ్రప్రదేశ్

## పలమనేరు

### పాల్ కుప్పుసామి & శైలా కె

పసవరాజకందరగ గ్రామంలో ప్రతివారం ఆరాధన సేవ సమయంలో చర్చికి కొత్త పరిచయాలు వస్తున్నందుకు. సుబ్రమణ్యం తన మూత్ర మార్గంలో శస్త్రచికిత్స చేయించుకుని స్వస్థత పొందాడు. చాలా రోజులు నుండి మంచం పట్టిన గంగారాజు విశ్వాసంతో చేసిన ప్రార్థనల ద్వారా విడుదల పొందాడు.

సరస్వతి, వెంకటరాముడు మరియు ఇతర కొత్త విశ్వాసులు వారి ఆధ్యాత్మిక జీవితాలలో మరియు విశ్వాసంలో ఎదగడానికి. చర్చి పెద్దల కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించబడటానికి. టైఫాయిడ్ జ్వరంతో మూడుసార్లు ప్రభావితమైన షాలిని పూర్తి స్వస్థత కొరకు. కడు పేదరికంలో ఉన్న కుమారి కుటుంబం తిరిగి పుంజుకోవడానికి మరియు జీవనోపాధి కోసం ఉద్యోగం పొందగలిగేలా. మద్యపానానికి బానిసైన గంగాధర్ పశ్చాత్తాపపడి ఆ అలవాటును వదులుకోవడానికి మరియు కుటుంబంలో శాంతి నెలకొనడానికి.

## ప్రభువు తన బిడ్డల కొరకు యుద్ధం చేశాడు

రాయ్ సిక్కుయైన కర్నైల్ సింగ్ రాజస్థాన్‌లోని అల్వార్‌లోని ముబారక్‌పూర్ గ్రామానికి చెందిన భోజా సింగ్ అనే విశ్వాసి కుటుంబాన్ని వ్యతిరేకిస్తున్నాడు. ఆ గ్రామంలో నివసిస్తున్న మన ఇతర విశ్వాసులను కూడా అతను వ్యతిరేకిస్తు వారి ఇళ్లకు నీరు మరియు విద్యుత్ సౌకర్యాలను అడ్డుకున్నాడు. అతను ఇంటింటికీ వెళ్లి ఎవరూ క్రీస్తును అంగీకరించకూడదని హెచ్చరించాడు. దీనికోసం, మన టపుకర ఫీల్డ్‌కి చెందిన భోజా సింగ్ కుమారుడు ఎంతో ఉత్సాహంగా ప్రార్థించాడు. ఈ పరిస్థితిలో రాయ్ సిక్కు ప్రజలకు మరియు జాట్ సమాజానికి మధ్య తీవ్ర పోరాటం జరిగింది మరియు పోరాటం తర్వాత, కర్నైల్ సింగ్ మరియు వారిలో 15 మంది తమ గ్రామం నుండి పారిపోయారు. దీనికి చర్చిలో టపుకర ఫీల్డ్‌కు చెందిన భోజా సింగ్ కుమారుడు సాక్ష్యమిచ్చాడు. ప్రభువు తన బిడ్డల కోసం యుద్ధం చేశాడు. హల్లెలూయా!

మార్చి
30
ఆదివారం

పుట్టిన రోజు

కొంకణి సంత్‌భాయ్, ఎస్. అబ్రహాం,
శ్రీమతి క్షేత్రిమయుం ప్రియాదేవి జీవర్

## రోడ్డం

### దేబదత్త లిమా & సోనియా రాణి జెనా

ప్రార్థనలకు వచ్చిన తర్వాత మానసిక నిరాశ నుండి స్వస్థత పొందిన రాజమ్మ. ప్రభువు లక్ష్మీ - రాజి కుటుంబానికి అందమైన బిడ్డను అనుగ్రహించాడు. ప్రార్థనల ద్వారా సాతాను బానిసత్వం నుండి విముక్తి పొందిన లక్ష్మీదేవి. తీవ్రమైన ఛాతీ నొప్పితో బాధపడుతున్న రేణుక మరియు మల్లిక చర్చికి వచ్చి ప్రార్థించడం ద్వారా స్వస్థత పొందారు.

డయాలసిస్ చేయించుకుంటున్న పద్మ శారీరకంగా బాగా బలహీనంగా ఉండటం వల్ల ఆమెకు స్వస్థత లభించాలని. రక్తహీనత కారణంగా గర్భంలో ఉన్న బిడ్డకు అవసరమైన పెరుగుదల లేని అక్ష కొరకు. ఉద్యోగం కోల్పోయి బాధపడుతున్న ప్రియుత మరియు అనితలకు కొత్త ఉద్యోగం దొరకాలని. ఎలిసబెత్ ఇల్లు కట్టుకోవడానికి ప్రభువు వనరులను అందించాలని. రోథం గ్రామంలో చర్చి నిర్మించడానికి తగిన భూమిని సేకరించాలి.

## కుప్పం

### వెంకటేషన్ & శశికళ

అటవీ ప్రాంతంలో పనిచేస్తున్నప్పుడు ఏనుగు దాడి నుండి రక్షించబడిన నంజరియా. పవిత్ర మరియు రోజాకు సుఖప్రసవం కొరకు. చర్చి పెద్దల శిక్షణకు హాజరైన వారిని బట్టి. పట్టుదలతో కూడిన ప్రార్థనల కారణంగా గతంలో విడిపోయిన నాగరాజ్-పునీత, చార్లెస్-భారతి కుటుంబాలు ఒకరితో ఒకరు రాజీపడ్డారు.

కాలు తొలగించబడిన జాన్ కొరకు. కావ్యను అవిశ్వాసిని వివాహం చేసుకోవాలని బలవంతం చేస్తున్న ఆమె తల్లిదండ్రులు, పశ్చాత్తాపపడి కావ్యను విశ్వాసితో వివాహం చేయునట్లు. సురేష్ మరియు దుర్గారాజ్ కుటుంబాలలో ఉన్న గందరగోళాలను పరిష్కరించబడి ఒకరితో ఒకరు రాజీపడటానికి. ప్రణాళిక చేయబడిన పెద్దల శిక్షణా శిబిరం కోసం, యువత సమావేశాలు అడ్డంకులు లేకుండా నిర్వహించబడునట్లు.

## వారి జీవితాలను మార్చిన మహిళల ప్రార్థనలు!

హర్యానాలోని రతియా ఫీల్డ్‌లోని ఎంపి చోటార్ గ్రామంలో నివసించే బల్వీర్ సింగ్ మాదకద్రవ్యాలకు బానిసయ్యాడు. అతను ప్రతిరోజూ పెద్ద మొత్తంలో మాదకద్రవ్యాలు తీసుకునేవాడు, పనికి దూరంగా ఉండేవాడు. అందరితో వాదించేవాడు మరియు తన భార్యను శారీరకంగా హింసించేవాడు. ఖేరా మరియు ఎంపి చోటార్ గ్రామానికి చెందిన విశ్వాసులు బల్వీర్ భార్య మంజిత్ కౌర్‌ను సందర్శించి, ఆమెకు సువార్తను పంచుకుని, అతని కోసం ప్రార్థించడం ప్రారంభించారు. వారి నిరంతర ప్రార్థనల ద్వారా దేవుడు బల్వీర్ జీవితాన్ని మార్చాడు. అతను తన వ్యసనాన్ని విడిచిపెట్టి క్రీస్తును రక్షకునిగా అంగీకరించాడు. ఇప్పుడు అతని కుటుంబం యేసుక్రీస్తుకు సాక్షులుగా జీవిస్తున్నది.

## మార్చి 31
సోమవారం

### పుట్టిన రోజు

శ్రీమతి అమిర్త గోల్డా అసిర్, జాన్ ఎజుంగ్, శ్రీమతి తోటి గుర్రంరవి హిమ బిందు రమేష్, బసంత గురు

# తమిళనాడు

## వెట్టవలం

### బ్రైట్ జయ కుమార్ & బ్యూలా

కేలయ, సోరాదూర్ మరియు బిగ్ ఓలైపాడి గ్రామాలలో విబిఎస్ ఎటువంటి అడ్డంకులు లేకుండా మంచిగా జరిగింది. రాబోయే నెలల్లో ఈ గ్రామాలలో ఆరాధన సమూహాలు స్థాపించబడటం కోసం. ఓలపాడి గ్రామంలో నిర్వహించబడుతున్న ప్రతి మంగళవారం ప్రార్థన ఫెలోషిప్‌లో చాలామంది పాల్గొంటున్నారు.

ధనికాచలం-సుప్పులక్ష్మి, గుబేంద్రన్-మహేశ్వరి, కన్నన్-శివరంజిని కుటుంబాలు బైబిల్ తరగతులకు హాజరైన వారి పిల్లల ద్వారా ప్రభువును తెలుసుకున్నారు, వారు క్రీస్తు యేసునందు రక్షణాత్మక విశ్వాసంలోకి రావాలని. విడిపోయిన నీలం-గోబర్ కుటుంబం రాజీపడి, శాంతియుతంగా కలిసి జీవించునట్లు. మణి ఆకస్మిక మరణం తర్వాత అతని కుటుంబానికి దైవిక ఓదార్పు కోసం.

## అంచెట్టి

### డేవిడ్ నికెల్సన్ & ఐవీ

దేవుని కృపతో 4 గ్రామాలలో జరుగుతున్న ఫాలోఅప్ పరిచర్య. మన మిషనరీలు మరియు స్థానిక సువార్తికులకు దైవిక రక్షణ మరియు మంచి ఆరోగ్యంను బట్టి.

మునిరాజ్, శేఖర్, శాంతి, పాండియరాజ్, నాగరాజ్, శకుంతల, నాగేంద్రన్ మరియు వనితల కుటుంబాలు క్రీస్తు యేసులో రక్షణ పొందాలని. మూత్రపిండ వ్యాధి నుండి హిల్డా మరియు విక్టోరియా, మూర్ఛ వ్యాధి నుండి తిరుకుమారన్, గుండె వ్యాధి నుండి శేఖర్ మరియు శ్వాసకోశ సమస్యల నుండి పీటర్, మాణిక్యం స్వస్థత కోసం. ప్రమాదంలో గాయపడిన 10 ఏళ్ల ఎస్తేర్ పూర్తిగా స్వస్థత పొందాలని.

## ప్రార్థన శక్తి!

మహారాష్ట్రలోని పింపిల్నేర్ ఫీల్డ్‌లోని రోహత్ గ్రామానికి చెందిన మధ్య వయస్కురాలైన థైబెన్ అనే మహిళ చేతులు మరియు కాళ్ళలో తీవ్రమైన నొప్పి కారణంగా మంచం పట్టింది, ఇది చివరికి పక్షవాతానికి దారితీసింది. అనేక మంది స్థానిక వైద్యులు మరియు పూజారులను సందర్శించి, అనేక పూజలు చేసినప్పటికీ, ఆమెకు ఉపశమనం లభించలేదు. ఒక బంధువు ఆమె కోసం ప్రార్థించడానికి ఒక మిషనరీని తన ఇంటికి తీసుకువచ్చాడు. మిషనరీ, ఇతర విశ్వాసులతో కలిసి సువార్తను పంచుకుంది, ఆమెకు నూనె రాసి ప్రార్థించింది. ప్రతిరోజూ, విశ్వాసుల బృందం ఆమె ఇంటికి వెళ్లి తీవ్రంగా ప్రార్థన చేస్తూనే ఉంది. ఒక వారంలోనే, ఆరు నెలలుగా మంచం పట్టిన థైబెన్ లేచి కూర్చోగలిగింది. వెంటనే, ఒక క్రచ్ సహాయంతో ఆమె నిలబడి నెమ్మదిగా నడవడం ప్రారంభించింది. ఆమె కుటుంబం ఇప్పుడు దేవుణ్ణి స్తుతించడానికి మరియు వారి బంధువులతో క్రీస్తు సందేశాన్ని పంచుకోవడానికి చర్చికి వెళుతుంది. హల్లెలూయా!

# 1000 Hours Chain of Prayer

## 2025 March 5 to April 17



Let us sit at the feet of God as His children during this Lenten season of 2025 and pray and intercede for the spiritual revival of the Churches, for Ministries, Missionaries and for the Blessing of the Nation!

## Prayer Methods

**24-hour chain of prayer (24 people praying for one hour each day) 12-hour fasting prayers**

Prayer groups in Churches, Mobilization areas and in Mission fields. In all Mobilization districts / Mission Fields.

**One-day/two-day/three-day special fasting prayers**

Regional Mobilization districts and in Mission Field at the Regional level.

**3/6-hour special intercessory prayers**

Prayer Groups/ Churches / In the homes of our Leaders and supporters.

*Let us participate in this prayer series as individuals, families, Prayer Groups, Churches! Let's see the glory of our God in our Nation!*

**Contact**

**Friends Missionary Prayer Band,** 29 High School Road, Ambattur, Chennai-600053.
Ph: 044-26574343/ 26574353 Email: Premfmpb@gmail.com / prayer@fmpb.org




***Published by:*** S. John Berlin on behalf of Friends Missionary Prayer Band from 29, High School Road, Ambattur, Chennai 600 053. Tel. 044-2657 0404 E-mail: info@fmpb.org ***Printed by:*** Rasi Graphics (P) Ltd. No. 40, Peters Road, Royapettah, Chennai - 600014. ***Editor: S. John Berlin***